శ్రీరస్తు.

శ్రీగోపాలకృష్ణదేవోజయతు.

రోసనూరి,

వేంకటపతికవి ప్రణీతంబయిన

శ్రీవిష్ణుమాయావిలాసము.

అను,

శృంగారప్రబంధము

తెనుఁగుపద్యకావ్యము.

ఇది

చెదలవాడ * సుందరరామశాస్త్రులవారి

శారదాంబావిలాసము ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడి ప్రకటింపఁబడియె.

1898

౧౮౯౮ సం ॥

చెన్నపురి.

శ్రీ

శ్రీవిష్ణుమాయావిలాసము, విషయసూచిక.

ప్రథమాశ్వాసము.

పుటసంఖ్య. విషయము.

౧ కృతిపతి నాశీర్వదించుట.

౨ ఇష్టదేవతానుతి.

౪ బంగారుయాచభూపాలవర్ణన.

౫ శ్రీవారిసభావర్ణన.

౮ గ్రంథకర్తసత్కారము.

౯ షష్ఠ్యంతములు.

౧౦ కథాప్రారంభము.

,, మోహిన్యవతారప్రస్తావన.

౧౧ కైలాసగిరివర్ణనము.

౧౨ కైలాసవాససాంబమూర్తివర్ణన.

౧౩ సాంబమూర్తిసభావర్ణన.

౧౪ తుంబురునారదులు సాంబమూర్తిసేవకు వచ్చుట.

౧౫ నారదుండు మోహినీదేవిచర్య శివునితో వచించుట.

౧౬ మోహినీవర్ణన.

౧౯ మోహిని మాయచే దేవాసురులచే నమృతకలశంబు గొనుట.

౨౦ దేవాసురులకు మోహిని యమృతంబు వడ్డింపఁ బూనుట.

౨౧ నారదుండు శివునితో మోహినింజూడ నీవును భ్రమయుదువని రోసమెక్కించుట.

వయా

పుటసంఖ్య. విషయము.

౨౩ పార్వతి శివునితో విష్ణుమాయ గెలుచుట నీకును నశక్యంబనుట.

౨౪ పార్వతిమాటవినక శివుండు మోహినీమాయం గెలువ సపరివారుండై వెడలుట.

౨౭ శివుండు భద్రవటంబున విడిసియుండుట.

,, సూర్యాస్తమానవర్ణన.

౨౯ చంద్రోదయవర్ణనము.

౩౦ చంద్రాస్తమానవర్ణనము.

,, ప్రభాతకాలవర్ణనము.

—(*) ద్వితీయాశ్వాసము. (*)—

౩౩ శివుం డమరావతిం గనుట.

,, నందనవనవర్ణనము.

౩౫ శివుండు పాలసముద్రముం గనుట.

,, శివుండు పార్వతితో క్షీరసముద్రాదిగతవిశేషములు చూపి చెప్పుట.

౩౭ శివుండు విరజానదిం గాంచుట.

౩౮ నారదుండు శివునికంటెమున్న వైకుంఠంబునకరిగి హరింగనుట.

,, శివుండు వైకుంఠనగరంబు సొచ్చుట.

౩౯ నారదుండు విష్ణువుతో శివుండాడిన మెచ్చుమాటల నుడువుట.

౪౦ హరిహరులకుఁ గలహంబుగల్గుమాటలు నారదుండాడుట.

౪౨ శివుండు వచ్చుచున్నాడని విష్ణుతో నారదుండు నుడువుట

,, విష్ణువు శివు నెదుర్కొనుట.

౪౩ శివు హరి సభాస్థానంబుఁ జేరుట.

౪౪ హరిహరసంభాషణ.

,, మోహినీరూపంబు శివుండు చూడగోరి విష్ణునడుగుట.

పుటసంఖ్య. విషయము.

౪౫ శివునితో విష్ణుండు మోహినీరూపంబు తమరు చూడవలెననుట.

౪౬ విష్ణుండు మోహినియై శివునకుఁ గన్పట్టుట.

౪౭ ప్రమథులు మోహినిం జూచి వలచుట.

౪౯ శివుండు మోహినిం జూచి వరుల్కొనుట.

—※ తృతీయాశ్వాసము. ※—

౫౨ సభవారు మోహినింజూచి మోహితులగుట.

౫౩ వసంతర్తువర్ణనము.

౫౪ భద్రాసనంబుడిగ్గి శివుండు మోహిని వెన్నడుట.

,, మాయమైపోయిన మోహినిని శివుండు వెదకుట.

౫౫ రతనంపుతిన్నెపై బంతియాడు మోహినిన్మఱల శివుండుగనుట.

౫౬ శివుండు పొంచి పట్టుకొనఁగా మోహినిచిక్కియదృశ్యయగుట.

౫౮ శివుండు మోహినిం దలఁచి తలఁచి విరహవ్యసనంబడుట.

౫౯ శివుండు లేమావిగుబురులందు తూఁగుటుయ్యెలనూఁగు మోహినిం గనుట.

౬౦ తూఁగుటుయ్యెలనుండి మోహిని తొలఁగి చనుట.

౬౨ శివుండు చరాచరంబుల మోహినిజాడ నడుగుట.

౬౩ మోహిని వన దేవతా స్త్రీలతో వనవిహారంబు సేయుట.

,, పువ్వులందికోయు మోహినిని శివుండుకనుట.

౬౪ శివుండు మోహినితోఁ దన మనోవ్యథఁ జెప్పుకొనుట.

౬౫ శివునికి మోహిని కనంబడి మాటలాడి మఱల మొఱఁగుట.

,, శివుండు జలక్రీడలాడు మోహిని నొక్కచో మఱలఁజూపుట.

౬౬ జలకంబాడుతఱి నీవు రావలదని మోహిని శ[illegible]ించి మఱల కన్మొఱఁగుట.

౬౭ విరహాగ్నిచే శివుండు పవనాదులదూషించుట.

పుటసంఖ్య. విషయము.

౨౦ మోహిని శుకరూపంబునవచ్చి శివునితో మాటలాడుట.

,, పూఁబోఁదలో సురతోద్యుక్తరూపిణియై మోహిని శివునికింగానవచ్చుట.

౨౨ శివుండు మోహినింబట్టి కౌఁగిలించి స్ఖలితరేతస్కుండుకాఁగా నమ్మోహిని విష్ణురూపంబుదాల్చుట.

౨౩ శివుండు విష్ణుంగాంచి బ్రహ్మజ్ఞానమొంది తన తెలియమికి సిగ్గువడుట.

,, లక్ష్మీప్రభృతులు విష్ణుమాయ స్తుతించుట.

౨౪ నారదుండు సంతోషంబున గంతులువైచుట.

,, శంకరుండు విష్ణుతో నీమాయనెఱుఁగని నన్ను మన్నింపుమని వేడుట.

,, విష్ణుండు శివునితో నీకునాకు భేదంబులేదని సంతసపఱచుట.

౨౫ శివుండు విష్ణునివీడ్కొని నిజనివాసంబున కరుగుట.

,, ఫలశ్రుతి.

విషయసూచిక,

సమాప్తము.

ఉపోద్ఘాతము.

౧. ఈవిష్ణుమాయావిలాసమను తెనుఁగుశృంగారప్రబంధము శ్రీ వేంకటగిరి బంగారుయాచ భూపాలాంకితంబుగా ఇంచుమించు x క్రీ ౧౭౫౦ సంవత్సరమంతట రోసనూరి వేంకటపతి కవిచే రచియింపఁబడిన పద్యకావ్యము.

౨. ఇందు శ్రీభాగవతముఅష్టమస్కంధమునందలి శ్రీహరి మోహినీ రూపంబున శ్రీశంకరుని మోహింపఁ జేయుటే ప్రధానాంశము గాఁ గైకొనంబడి యదియె పెంచి రచియింపంబడియున్నది.

3. దీనియందుఁ బ్రబంధగతధ్వని యేమన, శ్లో॥ దైవీహ్యేషా గుణ మయీ మమమాయా దురత్యయా, మామేవ యే ప్రపద్యంతె మాయామేతాంతరంతితే. అను శ్రీభగవద్గీతా వచనప్రకారము x నేవారికిని భగవన్మాయదాఁట నలవిగాదు. ఆ భగవంతుని నెవ్వరు దృఢంబుగనమ్ముదురో వారలా మాయం దాఁటుదురు గాని పెఱవారికి సాధ్యముగాదనుట.

౪. శ్రీవేంకటగిరిపుర త్రయోవింశతితమ ప్రభువులు కాళికాభక్తులు గవీశ్వరులు నయిన శ్రీ వెలుగోటి సర్వజ్ఞకుమార యాచమ నాయఁడుగారిచే నేతత్కవి తిక్కయజ్వయను బిరుదనామంబు వడసి పేరొందినవాఁడు. ఇతనికవిత్వ మ్మతికఠినము నతి మృదుల ముగానిది యథోచితలక్షణ సంపత్తిగలది. లేఖక ప్రమాదము లు పెక్కులున్నను సాధ్యమయినకొలందిం జక్కఁగావ్రాసి ము ద్రింపంబడియె.

౫. ఈకృతిపతియనఁగాఁగృతినందినవారు శ్రీవేంకటగిరి సంస్థాన ప్రభు పరంపరలో ౨౪ వవారగు శ్రీబంగారుయాచభూపాలురు- వీరు కాశీనగరంబునుండి ప్రశస్తలింగంబు నొకదానిం దెప్పించి

వేంకటగిరిపట్టణంబున శ్రీకాశీ విశ్వనాథ నామంబునఁ బ్రతిష్ఠింః ఆలయము మాత్రముకట్టించి వెంటనే గతించిరి. ఆ దేవాలయమ గోపురమండపములు మొదలగునవి యిప్పటికిఁ గట్టంబడినవి గ వు. వీరి భార్యలిద్దఱును వేంకటగిరి సమీపంబున సహగమనమ చేసి వీరమాతలై వెలసి భర్తతో శిలావిగ్రహ రూపములుగా బ్రతిష్ఠింపఁబడి నేటికిని శ్రీ వేంకటగిరి సంస్థానమువారిచే గృహ దేవతలుగా నిత్యంబు నారాధింపఁబడుచు నున్నవారు.

౬. వీరికుమారులయిన కుమారయాచమనాయఁడుగారు తమ తండ్రి గారు ప్రతిష్ఠించిన లింగమునకు గోపురము ధ్వజస్తంభము ప్రా కారముకట్టించి సకలవిధముల వృద్ధిపఱచిరి.

ఈ సమయమందు హైదరాలీకి నింగ్లీష్‌వారికిఁగలహ మ్మభివృద్ధి నొందుటయు నపుడు వీరు సేనాసమేతముగా నింగ్లీషువారికి స హాయముగాఁ జెన్నపురికిం జనుటయు నట్టియెడ హైదరాలీ కొం త సైన్యమును వేంకటగిరికిఁబంపి యాయూరు పరశురామ ప్రీతి గాఁ జేయుటయు నంతే నకుమారయాచమనాయఁడుగారు వెం కటగిరికివచ్చిచూచి యాయూరు రథోత్సవయోగ్యమగునట్లు వీ ధులేర్పఱచి మఱలఁగట్టించి యా విశ్వనాథస్వామియుత్సవంబు చక్కఁగా జరుగునట్లు వలనుపఱచిరి. ఈపనులకన్నిటికి లక్షల కొలంది పైకము వెచ్చింపఁబడినట్లు తెలియవచ్చుచున్నది.

వీరి తాతగారు తండ్రిగారునయిన ౨౩, ౨౪, వ పురుషుల తర ములలో వేంకటగిరి సంస్థానమువారు ఆర్కాడు నవాబువారి క్రిందనుండి ౨౫ వ పురుషులయిన యీకుమారయాచమ నా యఁడుగారి తరములో నార్కాడునవాబుద్వారకముగా నింగ్లీ షువారిక్రిందికివచ్చి క్రీ,శ, ౧౮౦౨ సం॥ అగస్టు తే ౨౪ ది యి స్తిమిరారి సన్నదు పొందియున్నవారు.

ఈ విష్ణుమాయావిలాసము శిథిలమగుచునున్నందున నీ కుమార యాచమనాయఁడువారి ప్రపౌత్రులే దీని నచ్చువేయించిప్రచుర పఱచిరి.

ఈ వేంకటగిరిసంస్థాన మూలపురుషులయిన పిల్లలమఱ్ఱి బేతాళ నాయఁడువారు మొదటఁ బ్రతాపరుద్ర మహారాజుగారికాలములో ధైర్యశౌర్యాదులందుఁ బ్రసిద్ధుఁడై సామంతరాజుగాను సేనాధిపతిగానునుండెను. అదిమొదలుగా నీసంతతివారు కాలక్రమమున నోరగల్లుమహారాజులు రాయలువారు ఢిల్లీ పాదుషావారు హైదరాబాదు నవాబువారు వీరలక్రింద సామంత రాజులుగాను సేనాధిపతులుగాను నుండుచు వచ్చిరి.

ఈ వంశస్థులు దక్షిణ దిక్కునఁ బాండ్యదేశము మొదలు కొని యుత్తరదిక్కునఁగటకము వఱకునసేకవిధంబులజయంబంది యాయాకాలపు సార్వభౌములవలనఁ బెక్కుబిరుదులు వడసి యున్నవారు. అందు అనపోతానాయఁడు యాచశూరుఁడులోనగువారు మిగులఁబ్రసిద్ధులు. ఈవిషయము విస్తరించుట యప్రస్తుతంబగుటచే సంక్షేపముగ వ్రాయఁబడియె.

౨౨ వ పురుషులయిన బంగారుయాచమనాయఁడుగారుదక్షిణదేశములో నెల్లయంశంబుల వాసికెక్కియున్నందునను అప్పటి యార్కాడునవాబు సమర్థుఁడుగానుండినందునను సదరునాయఁడువారిని ఆర్కాడు సుబాకునవాబుగాఁజేయవలెనని ఢిల్లీపాదుషావారు ప్రయత్నించుచుండఁగా నయ్యంశము నత్తఱినార్కాడునవాబుగానుండిన జుల్ఫగార్ ఖాన్ కర్ణాకర్ణికగావిని యాప్రభువును మోసముచే నించుమించుగా క్రీ ౧౬౯౦ లో జంపించెను. వారికుమారులే వేంకటగిరిచేరిరి. నాటినుండి యిప్పటికిం దద్వంశస్థులే వేంకటగిరి సంస్థానమువారను పేరితో నున్నవారు.

౧౧. ఈవంశమునందుఁ బిల్లలమఱ్ఱి బేతాళనాయఁడు మొదలు వర్తమాన ప్రభువులయిన ౨౮ పురుషులవఱకుఁ బ్రభువులె స్వంతముగా రచియించినవి కొన్ని గ్రంథంబులును భగవదంకితంబులుగాను స్వనామాంకితంబులుగాను రచియింపించినవి పెక్కు గ్రంథములును గలవు. అందు శిథిలములయి నామావశిష్టము లయినవి పోను దక్కినవి యీక్రింద వివరింపఁబడును.

౧. సింగభూపాలీయము, శ్రీసింగభూపాలకృతము సంస్కృతము.
౨. వైకుంఠారోహణము, కవిమల్లన్నకవి. తెనుఁగు
౩. భానుమతీపరిణయము, వేటూరి రంగరాజకవి.
౪. విష్ణుమాయావిలాసము, రోసనూరి వేంకటపతికవి.
౫. శ్రీమద్రామాయణము, గోపీనాథ వేంకటకవి.
౬. బ్రహ్మకైవర్తము శ్రీకృష్ణజన్మఖండము, గోపీనాథ వేంకటకవి.
౭. శిశుపాలవధము, గోపీనాథ వేంకటకవి.
౮. రాధాకృష్ణసంవాదము, మండపాక పార్వతీశ్వరకవి.
౯. దశకుమారచరిత్ర, ఎనమచింతల సంజీవశాస్త్రికవి.
౧౦. విష్ణుపురాణము, ముడుంబి అప్పయదీక్షితకవి.

శ్రీ రస్తు.

శ్రీ విష్ణుమాయావిలాసము.

(*) కృతిపతి నాశీర్వదించుట. (*)

శా॥ శ్రీ వక్షోజ తటీ పటీర మెదపైఁ, జెన్నొందఁగా నం
గావేంద్రాజునకూట కల్పిత శుభా, గారంబునం దుజ్జ్వల ।
ం డగు వేంకటేశ్వరుఁడు శం, భత్పుత్ర పౌత్త్రాదిక । శ్రీ
ను బంగరేచ విభునిన్, శ్రీ మత్కృపన్ బ్రోచుతన్॥ ౨ ॥ మ॥
న కళాలవాలము చిరై, శ్వర్యైక మూలంబు వి । స్ఫురదా
భిషిక్తము పరం, జ్యోతిర్లతా శ్లిష్ట మా । దరణీ యాశ్రిత
త్తసుమన, స్తత్త్వాభి రామంబు శం । కర మందారము బం
పు భా, గ్యశ్రీనిధిన్ జేయుతన్ ॥ ౩ ॥ మ ॥ లలితాంభోరు
గేరు మొగముల్, నాల్గున్ జతు శ్శాఖలై । విలసిల్లంగ సరస్వ
తి యా, విర్భూత కౌతూహలా । కలనన్ మీఱఁ దనర్చు పద్మ
ని, డన్ బ్రోచు వెల్గోటి స । త్కులరత్నం బగు బంగరేచ
స్తోకాయు రైశ్వర్యముల్ ॥ ౪ ॥ మ ॥ సుమహా కౌస్తుభ
ప కళికల్, శోభిల్ల హారావళుల్ । కమనీయా వరణ ప్రకార
ఁ, గాంతాయ తోరఃస్థలో । త్తమ ధామంబునఁ దేజరిల్లుసి
ద్యంబున్ గుమారేచ పు । త్త్రమణిన్ బంగరుయాచ భూవి
, ప్రాజ్యస్థితున్ జేయుతన్ ॥ ౫ ॥ సీ ॥ అమగు నేత్రమ్ములఁ,
న మినువాఁక కన్నియ సవతిగా,నున్న యిన్ను । కొండ విల్లుగ
మిండ జంగము సామి చెలిమి నేమఱ కుండు, చెలువు చె
పసిఁడి పుట్టము దాల్చు, పసిగాపు మన్నిని నెచ్చెలి యవ్వైన,

నెలఁత మిన్న । పాఁప బోనము మెక్కు, పక్కి నెక్కెడు రౌతుఁ బట్టి గాఁ గనినట్టి, గట్టుచూలి ॥ ౬ ॥ తలను నెలపువ్వు దాల్చిన, తలిరుబోణి । సర్వమంగళ వెలుఁగోటి, సత్కులాఢ్యు । బంగరేచేంద్రు సత్పుత్త్రి, పౌత్త్రవిభవ । చిరతరైశ్వర్య సంపన్నుఁ, జేయుఁ గాత ॥ ౭ ॥ చ ॥ విలసదురు భ్రమద్భ్రమర, విభ్రమవేణి విపంచికా శుకీ । జలజవరాక్షదామధర, సారసపాణి సుధారసార్ద్రని । స్తులమృదువాణి వాణి దయ, తోడను వెల్గోటి బంగరేచ భూ । తలవిభు సత్యవాగ్విభవ, తత్పరనిత్యుని బ్రోచు నెప్పుడున్ ॥ ౮ ॥ ఉ ॥ సంతత మంతరాయతమ, సంబుల కేఘనుఁ డంశుమంతుఁ డా । శాంతర భక్తలోక హృద, యాబ్జని శాంతుఁడు శాంతుఁ డున్నతా । త్యంత దయాంతరంగుఁడగు, దంతి ముఖుండు కుమారయాచ భూ । కాంతుని బంగరేచవిభు, కామితముల్ కృపఁ దీర్చుఁ గావుతన్ ॥ ౯ ॥

—(*) ఇష్టదేవతానుతి. (*)—

సీ ॥ సగుణ నిర్గుణ కళా, సంధానతను భువి నఖిలదిక్కులఁ బూజ, లందఁదలఁచి । తొలుదొల్త నెందు భూ, తలనాథునకుఁ బ్రసన్నుండయి సిద్ధగ, ణంబుగొల్వఁ । గల్పాదిసర్వమం, గళతోడఁగూడి లోకత్రయంబె ఱుఁగంగఁ, గమలగర్భ । పంచ యజ్ఞోద్భవ, భసిత పంచకఖనీ ముఖచారు దక్షిణ, ముంజివంత ॥ ౧౦ ॥ ధాత్రి ధరశృంగ సిలయుని, త్యప్రదీప । భూపతీశ్వరనామ వి, స్ఫూర్తి వెలసె । నసదృశోత్కంఠు శ్రీకంఠు, నభినుతింతు । సకల జగదంతరాత్ము మ, త్స్వాంతమందు ॥ ౧౧ ॥ మ ॥ ప్రమదంబొప్ప శుభప్రదాన విలస, త్పంచాక్షరీ మంత్ర రా । జము నాత్మేశ్వరుచేత వేగ నుపదే, శంబొందు నై యాత్మనెం । చి మహీన్ క్ష్మాధరమాని రాజ సుతనై శ్రీ, కాళహస్తింబురీ । శమ్రుడున్ గూడిన దేవిఁగొల్చెదను శ్రీ, జ్ఞానప్రసూనాంబికన్ ॥

౧౨ ॥ శా ॥ రాజున్ దైవమునైన రామునిచరి, త్రం బెల్ల లోకంబు
లన్ । బూజార్హంబగు కావ్య రూపమున నే, పుణ్యుండు గల్పించె
ని । ర్వ్యాజాచార కవిత్వ తత్త్వధనుఁడు, వాల్మీకి నెంతున్ దపో ।
భ్రాజిష్ణున్ సుసహిష్ణు నిత్యసుగుణ, ప్రాలంకరిష్ణున్ మదిన్ ॥ ౧౩ ॥
ఉ ॥ సంశయముల్ దొలంగ శ్రుతి, సంఘములన్ విభజింప భూమి వి।
ష్ణ్వంశముదాల్చి పుట్టి భర, తాన్వయవర్ధనమున్ ఘటించి వి। భ్రం
శ మొకింతగల్గని త,పః ప్రభు దేవమునీంద్రవంద్యుఁ డం । డాంశుకృ
పా నిరంతరు మ,హాత్ముఁ దలంతుఁ బరాశరాత్మజున్ ॥ ౧౪ ॥ చ ॥
అసదృశ కాళికావర మ,హాత్మ్య సమున్నతి యాత్మయందుఁ బెం । పె
సఁగ మహోపమానపద, పేశల కౌశల చిత్రగుంఫనల్ । పొసఁగ
ననేక కావ్యములు,పొందొనరన్ రచియించె ధాత్రి నే । రసికుఁడుకా
ళిదాస, కవి రాజతనిన్ నుతియింతు వేడుకన్ ॥ ౧౫ ॥ ఉ ॥ వాగను
శాసనప్రకట, వర్ణ వినిర్ణయ మేర్పడన్ సము । ద్యోగకవిప్రయో
గముల, కొప్పుగ నొప్పుచు నాంధ్రభాషకున్ । దాగురువై యొనర్చె
విను, తత్స్థితి లక్షణ లక్ష్యముల్ తదిం । ద్రాగసమాను లోక హితు,
నార్యుని నన్నకవి న్నుతించెదన్ ॥ ౧౬ ॥ ఉ ॥ వ్యాస వచస్తరంగ బ
హు, లార్థ జలగ్రహభారతాబ్ధి మే । ల్వాసిగఁ బారమున్ గనఁ గ,
లంచియు సద్గురు భక్తిగల్గిన । భ్వ్యాస కవిత్వమార్గ గమ, నాధికుఁడై
తగుతిక్కయజ్వభా । షా సముదాత్త శంభుపద, సారస షట్పదచిత్తుఁ
గొల్చెదన్ ॥ ౧౭ ॥ మ ॥ స్వవశంబైతగు కాళికా వరకృపా,సంపూ
ర్ణతన్ శబ్దశా । స్త్రవచిత్రార్థ సలక్షణక్రమ నిరూ, ఢప్రక్రియాన్వి
తమా। కవితా తత్త్వమహత్త్వమున్ సభల,వక్కాణించెనే మేటిభ ।
వ్యవచోమాధురి నా పెద్దారికవి పె, ద్దామాత్యుఁ గీర్తించెదన్॥౧౮॥
క ॥ మహీ నాథునికకవీశ్వర। మహనీయాత్ములదయా స,మర్థులనా
నా । బహుమాన రాజపూజా । వహులన్ వినయమున నెంచి,వా

గ్విభవమునన్ ॥ ౧౯ ॥ ఉ ॥ చాలఁగ దోషముల్ దెలియఁ, జాలక న
ల్లిక లల్లనేర్చుటన్ । రేలుఁబగళ్ళు సత్కవుల, రీతిని నిక్కిన కాకవుల్
ధరన్ । బోలరు సత్కవీశ్వరుల, బొందిక రాజమరాళ పుంజముల్ ।
పాలును నీరునేర్పఱచు, భావము కాకములందుఁగల్గునే ॥ ౨౦ ॥ మ ॥
అని మున్ మున్న యభీష్టదేవతల క,త్యానందమానందనం।బును గావిం
చి పురాణ సత్కవులనున్,భూషించి సద్వైతమా। ర్గనిరూఢక్రమకా
కవి ప్రతతులన్, ఘుషించి వేడ్కల్ ఘటిం। చిన చిత్తంబున వాగ్విచి
త్రికలనా,శృంగార మేపారఁగన్ ॥ ౨౧ ॥ క ॥ వింతగ నొక కృతి
సేయఁగఁ । జింతించుచు సకలరీతి,శృంగార కళా । క్రాంత మగున
ట్లు గాఁగను । సంతసమున నుండునట్టి, సమయము నందున్ ॥ ౨౨ ॥

—❋ బంగారుయాచ భూపాల వర్ణన. ❋—

చ ॥ పటుభట హేమ మందిర శు,భక్రమ రత్న కవాటకూట
వి । స్ఫుటతర సాలఖేయ నవ,సుందర పద్మవితాన సంభ్రమో। తరు
ట మదనాగ వేగ జిత, గౌరవ వాయు తురంగమైన వేం। కటగిరి రాజ
ధాని నతి, కౌతుకకేళిఁ గళాభి రాముఁడై॥ ౨౩ ॥ సీ ॥ తన పరాక్ర
మము యు,ద్ధవిరోధి రాజన్య కంఠహారక్రియా, క్రమము గాఁగఁ। దన
శాసనంబుది, క్తటవల్లభుల శిరః కోటీర మాణిక్య, కోటి గాఁగఁ । దన
యశ శ్చంద్రిక, దశదిశావలయసం స్థానాధిపులకు ఛ, త్రంబు గాఁగ ।
తనవచోత్పత్తిని, త్యతరాయ రాహుత్త సంతతి కమృతాన్న, సరణి
గాఁగ ॥ ౨౪॥ తన కటాక్షంబు శ్రితజనో, ద్భాసపనవ । సంతనైరం
తరివిలా, సంబు గాఁగ । వెలసినకుమార యాచభూ, విభుకుమారుఁ।
డెలమి వెలుగోటి బరిగారు, యాచ విభుఁడు॥ ౨౫ ॥ చ ॥ సలలితమైన
భూతలము,శాశ్వతవైఖరి నేలు విక్రమో। జ్జ్వలుఁడభయాతిభీకరుఁడు,స
ద్గుణశాలి నయాన్వితైక ని । శ్చల విభవామరేశ్వరుఁడు,సారదయారస

మూర్తియైన యా। వెలుగోటి బంగారేచ పృథివీపతియర్థి చకోరచంద్రుఁ
డై॥ ౨౬॥ సీ॥ తన మహోజ్జ్వలయశో, ఘనసార రాశికిఁ బ్రహ్మాండ భాం
డంబు పేటిగాఁగ। దన ప్రతాపారుణో, దయ విభ్రమంబున కమరాచ
లము కృత, కాద్రి గాఁగ।దనదాన ధారావి, తానాంబుపూరముల కం
బుధి చుళిక మాత్రంబుగాఁగ। దనవయోరూపసౌం,దర్య ప్రభా పాళి
కబ్జబాణుఁడు శతాంశంబుగాఁగ॥ ౨౭॥ గీ ॥ నలరు వెలుగోటి కులసు
ధా, జలధిపూర్ణ । పూర్ణిమా చంద్రుఁడౌ బళీ, బుధనుతైక । సరస
గుణహారి మత్తారి, జనవిదారి । యలదునేదారి బంగారు, యాచశౌ
రి ॥ ౨౮ ॥ సీ ॥ ఏ రాజు నిరతంబు, సారామృతాన్న ప్రదాతయై
భూదైవతములఁ బ్రోచె । నేరాజ హంసంబు, హిత సుహృత్పద్మిని
సరసులు పొదలంగ, సంచరించె । నే నరేంద్రుఁడు వైరి, సైనికాహీ
శ్వర కోటిఁ గారాగార, పేటినుంచె । నేవసు ధేశ్వరుం, డేవేళ వితత
రణ శ్రీకరాంభోరుహ, రేఖగాంచె ॥ ౨౯ ॥ గీ ॥ నెప్పుడాతండు ఘన
కుమా, రేచ విభుని । గభఁవారాశి సంపూర్ణ, కాంతిచంద్రుఁ । డ
వని పతి మాత్రుఁడేమది, నరసిచూడ। నిలను వెలుగోటి బంగారు, యా
చవిభుఁడు ॥ ౩౦ ॥ సీ ॥ తనకీర్తి చంద్రికల్, జనచకో రానంద కరము
లై రోదసిఁ, గలయఁ బర్వ। దనమహాకోప ప్రౌ, తాపానలము శత్రు
నీర సారణ్యంబు, నేపడంపఁ । దనసార సౌందర్య, తారుణ్యసంపద
యువతి విలోచనో, త్సవమొనర్పఁ। దనకటాక్ష స్ఫూర్తి, దశదిశా గ
తకవీ శ్వరఫలోదయ హేతు, సరణిఁబొదల॥ ౩౧ ॥ వెలయు ధనధాన్య
లక్ష్మి, నుజ్జ్వల విలాస । మహాతుఁడగు వెలుగోటి కు, మారయాచ।
ధరణి పతి నందనుండు వి,ద్వన్నుతుండు। బలయుతుఁడు బంగరేచభూ
పాలకుండు ॥ ౩౨ ॥

—(※) శ్రీవారిసభావర్ణన. (※)—

సీ ॥ ఖద్యోత మణిమయ, ప్రద్యోతకస్సభా గముల భోగ

ములఁ జ,క్రములు పెనఁగ। శక్రనీల స్తంభ, సంభృత ఘన మనః కలన
ను ద్వృత్తిఁ గే,కులు నటింపఁ । బగడంపుఁ గొణిగెలఁ, బట్టిశుకార్భక
కులము ఫలాపేక్ష, కోరు చుండఁ । జంద్రోపలక వాట, సాంద్రవం త
పుఁ గోరికలఁ జ కోరికలు విం,దులకుఁ దిరుగ ॥ ౩౩ ॥ కృత సరోవర
జలజను, స్థితమరాళ । కామినీ కాము కాంశుక, కరవితాన । శిల్ప
పరికల్ప కానల్ప, చిత్రములఁగ। రంబు పొగడొందు కొల్వు కూ,టంబు
నందు ॥ ౩౪ ॥ సీ ॥ బంధురనీతియు, గంధరుండక్రాంత కాంతవిశ్రాణ
న, కంధరుండు । గాంభీర్య వినయ వి,క్రమ దయారసవీర రాఘవుండ
సమాస్త్ర, లాఘవుండు। కమనీయ రూపరే,ఖాకార నవకళా సుందరుం
డతిభాగ్య, మందిరుండు । చతుర విద్వ త్కవీ,శ్వర బాంధవాశ్రిత శ్రీ
కరుండ నఘగు,ణాకరుండు ॥ ౩౫॥ గీ॥ తన రె నిజ సాయకాసన, ఘన
విముక్త । శారధారా ప్రశమితారి, జన్యదుష్ప్ర। తాపవనచిత్రభా
నుఁడు, దారకీర్తి। హితుఁడు వెల్గోటి కులబంగ, రేచవిభుఁడు॥ ౩౬॥సీ॥ ఒ
కవంక సామంత, నికురుంబ మకలంక రాజ్యాంగ లక్షణ,క్రమము దె
ల్ప । నొకదెస సరదాలుఁ, మకుటముల్ గలరాజ కుంజరుల్ ముదము
నఁ, గొలిచి యుండ। నొక క్రేవఁగవిగాయ, కోత్తమసాహిత్య సంగీత
సార ప్ర,సంగ మెసఁగ । నొకచాయ భూజన, ప్రకరముల్ సదుపా
య నకరాజ్ఞులై చేరి, నతులు సేయ ॥ ౩౭ ॥ వంది సందోహ రవము
లు, సందడింప । మహిత రత్నప్రభా సభా, మండపమున । వెల
య నొడ్డోల గంబుండి, వేడ్క-శౌర్య । శాలియగు బంగ రేచభూ, పా
లకుండు ॥ ౩౮ ॥ వ ॥ మఱియు నిందిరా సుందరీ రమణీయా నందకంద
ళిత పరిమళద్రవ్య సంభావ్య దివ్యతర ఘుమ ఘుమాయ మాన వాసనా
నూన వాసితంబును జండవన వేదండ మండలోద్దండ మస్తకస్థలనిఘాఁ
తకంఠీరవభైరవనఖాగ్రముక్తముక్తాఫలప్రయుక్తసముద్భాసితద్వారతో
రణాభి రామంబున్ను, భారత రామాయణ పురాణ మర్మకర్మ నిర్మాణ

ప్రవీణచిత్రపట విచిత్రితంబును సమున్నత విభ్రమాభ్రంకష పరిమాణ కనత్కనక కలశ సంభూత సంరంభ ఘన చ్ఛాయా భ్రమిత దిగ్వృంభ మాణంబును నై లోకపాలుర సభాప్రభాసమాన నిష్ఠా గరిష్ఠాతిశయ శ్రేష్ఠత్వంబు ననుకరించు నిజసభా మండపంబున నవరత్న ఖచిత కాంచన సింహాసనంబునం బేరోలగంబునం గుండలి మండలేశ్వర ముఖ ముఖరితవాక్పాటవగళద్ధారా ధోరణీప్రశస్తశబ్ద కర్తృమీమాంసానవద్యభాషావిశేష నైపుణీకరణ మండితులగుపండితులును భారత భాగవతాద్యష్టాదశ పురాణ గాథా నిధాన నవాభ్యుదయ సంజ్ఞా ప్రజ్ఞాధిక నిజప్రభావిభాస మాన మాననీయ విప్రసంగ కారణికులగు పౌరాణికులును వేద వేదాంగ విప్రతిపాదితాచార ధర్మాధర్మ నిగదిత కృత్యోపదిష్ట సమాహితులగు పురోహితులును సంస్కృతాంధ్ర భాషాష్టక విశిష్ట శబ్ద సౌష్ఠవ మాధురీ వచోరచనా లంకార సంకలిత పద్య గద్య సలక్షణ ప్రాబంధికబంధురులగు కవితా ధురంధరులును లయ నిలయ కాలస్థూల సూక్ష్మమిశ్రా మిశ్ర వృత్తిభేద స్వరకల్పనాభినయ చాతురీ క్రిమణ భేద్య తంత్ర వాద్య నృత్తగీత ప్రబంధాను బంధగాన విద్యా విధాయకులగు గాయకులును దారకాచార గుణగణన సమాయోగయోగకరణ నవగ్రహావగ్రహాదివి నిర్ణయ ప్రదృశ్యులగుజ్యోస్యులును దశ దిశాపరిత భూతలాధీశ్వర సంస్థానాగత వర్తమాన కర్తవ్య కార్య ఖడ్గపక్షా పక్ష ప్రతీకార నిరూపణ మేధా విధా త్రుపమాన క్రియా ధౌరంధర్యులగు ప్రధాన వర్యులును దృశ్యశ్రవ్యాది ప్రబోధ పాకవృత్తిరీతి పాంచాల శయ్యానుకరణ వాచామగోచర పద్య గద్య పఠనా భటాటులగు భటులును మహానటనటన సమాటీకన ప్రకటులగు నటులును నిజ పరాక్రమా వక్ర విక్రమార్క క్రమాకారులగు శూరులును నవయౌవన కళావిలాస బంధుర ధౌరంధరీప్రభావ నిర్జితానంత నిర్జరావాస మేనకాద్యప్సర సాంగశృంగారలగువారాంగనలును బరివేష్టింపం గొ

లుఫుండెన సకలవిద్యావిచక్షణా ధ్యక్షమనఃకంజరంజనంబున సూదిమరా
జన్య చరితంబులు కృతిముఖంబునం బ్రబలుటకుఁ బ్రబలులగు సుకవి నికి
రంబులు కారణంబులని తలంచి కవిగంధ సింధురంబులతో మృదు మధు
రాలాప ప్రవర్తితుండగుచు ముఖార విందమందస్మితంబున ॥ ౪౭ ॥

—(*) గ్రంథకర్తసత్కారము. (*)—

మ ॥ నను శ్రీ భూపతి లింగపాప భజనా, నందుక్ గుమా
రేచ భూ । జన పాలాగ్రణి తిక్కయజ్వఁ డనుచుక్, జాలంగఁ బేరిచ్చి
పెం। చిన పెం పొందిన రోస నూరికులు, నిక్ శ్రీ వేంక టాఖ్యుక్ గృ
పా । ఘన గంభీర శుభైక దృష్టి వెలయం, గాఁజూచి పల్కెక్ దగక్
రగా॥ క ॥ నీవాకర్కృతిఘటింపఁగ । భావంబునఁదలఁచియున్న; బహు
విధ శృంగా । రావి భవ మగు తత్కృతి । శ్రీ వెలమఁగ నంకితంబు
సేయుము మాకుక్॥౪౯॥మ॥ శ్రీ నారాయణ చర్యమై యిహపర, ప్ర
దు సర్కరం బైశివా । జాని స్వాంత మహాను రాగ యుతమై, సర్వ
దయా సంపదక్ । మానై సుందర బంధుర స్థితులఁ బ్రే,మక్ విష్ణు మా
యా విలా । సా నూనంబుగ సత్కృతిక్ విరచితం,బై యొప్పఁగాఁ
యుమీ ॥ ౫౦ ॥ చ ॥ అని బహుమాన పూర్వ విన,యాదర తోషణమ
జు భాషణా । ద్యనుపమ కర్ణ భూషణ న,వాంబర సంభృతుఁ గా
గ వేడ్క ని । చ్చిన కపురంపుఁ దమ్ములము, చేకొని మంచి దటం
నెమ్మనం। బున నను రాగవల్లికలు, పొంపు దలిర్పఁగ సమ్మతంబునక్
౫౧ ॥ సీ ॥ ఏవణఁ నీయుఁడీ, యిలను శ్రీ హరిపాద జలజజాతుఁడు
ద్మ, కులుఁ డనంగ, । నే బంగరేచ భూ,మీశ్వర సతివీర మాంత సుపు
త్రుఁడీ, మహి నుతింప । నే కుమారేచ భూ, మీంద్రునిపట్టంపుఁ గి
మలి కమ్మకర్, కునును పుత్త్రుఁ।డే బంగరేచ మ,హీమండ లాధ్యక్షు
డభి నవ విష్ణు మా,యావిలాస ॥ ౫౨॥ సత్కృతికి నాథుఁడాతని, సన

తింపఁ । దగిన నాకైన భాగ్య మెం,తని వచింతు । ననుచు మదిలో
న సంతోష, మగ్గలింప । నెఱసి మఱియును దృఢ బుద్ధి, నిష్పటిలఁగ॥
౫౩॥శా॥శ్రీవెల్గోటి కుమార యాచ నృపరా, జీవాతు సత్పుత్త్రుఁడన్ ।
భావాభిజ్ఞుఁడు బంగరేచ ధరణీ, పాలాబ్జ బాణుండు మ । ద్దీవాక్సుం
దర భవ్యకావ్యరతి క,ర్థిన్ భర్తనై యొప్పటన్ । సౌవర్ణాంబునది
వ్యరత్నమొగిఁ జే,ర్చంగల్గినట్లేతగన్ ॥ అనితలంచి ॥ ౫౪ ॥

—(*) షష్ఠ్యంతములు. (*)—

క ॥ ఏవంవిధ సద్గుణికిఁ బ్రౌ । ఢావిజితవిలాసనిత్య,భాసు
రఘృణికిన్ । శ్రీవాగ్విశేష ధీమ । ద్భావాదిమఫణికి నేచ, పార్థివమ
ణికిన్ ॥ ౫౫ ॥ క ॥ భూజన వినోద విద్యా । భోజునకున్ స్మితవి
లాస, పూర్ణైకముఖాం । భోజునకుఁ గీర్తికన్యా । పూజిత తేజున
కుఁగవి న,భోభూజునకున్ ॥ ౫౬ ॥ క ॥ పద్మకుల సంభవునకున్ । బ
ద్మా కరుణాకటాక్షు, భరితాత్మునకున్ । బద్మాప్తధామ తతికిన్ ।
బద్మాదినిధీశ సదృశ, బహుధనపతికిన్ ॥ ౫౭ ॥ క ॥ సిత కేతనునకుఁ
ద ద్విల। సితకాంతిఁగఠోర శత్రు, చేతోభీతి । స్థితిహేతునకును భూ
నుత । సతత పరాక్రమవిశాల, సంజాతునకున్ ॥౫౮ ॥ క ॥ ధైర్యామ
రాద్రికిని గాం । భీర్య సముద్రునకుసుజన, బృందస్తుత స। త్కార్యసు
చర్యునకు సుఖ । స్థైర్యునకున్ బంగరేచ, జనవర్యునకున్ ॥ ౫౯ ॥
క ॥ వెలుగోటి వంశ శుభకర । కలశాంబుధి పూర్ణచంద్రు, ఘనకీర్తి
కళా । లలితునకు సజ్జనావన । బలచింతామణికి యాచ, పార్థివ
మణికిన్ ॥ ౬౦ ॥ క ॥ శ్రీయుతముగ నంకితముగ । జేయంగాఁబూ
నినట్టి, శృంగార కళా । శ్రేయోదాయక హరిహర । మాయాలీలా
కథాక్ర, మం బెట్లనినన్ ॥ ౬౧ ॥

విష్ణుమాయావిలాస

౯౦

కథాప్రారంభము.

క || నారాయణుండు కృత్రిమ | నారీరూపమున నిత్య, నవ సుందరత్వం | గారకళా లావణ్య | ప్రారంభముదాల్చి దనుజ, ప తులు భ్రమింపన్ || ౬౨ || క || కులుకుల నటనిల్చి సుధా | కలశము నొటంచి వేగఁ, గైకొని యావే | ల్పులకు నొసంగె సువంచన | ప లుకుల నమృతంబుగులుకఁ, బ్రహసిత ముఖుఁడై || ౬౩ || క || జనమే జయ జనవల్లభుఁ | డను వైశంపాయనునకు, ననిమిషులుసుధా | వన ధి మథియింప జనియిం | చిన సుధ తాఁ బంచిపెట్టెఁ, జెలువాంగిఁగు ల్కన్ || ౬౪ || క || వనజాక్షుఁ డవ్విధంబున | నెనసినయవు డిట్లు మోహి, నీరూపమ్మున్ | గని కుమతు లగుట దనుజులు | మొనసిరి భ్రమ సద్వివేక, ముఖ్యజ్ఞానుల్ || ౬౫ || మఱి యెవ్వరైన బ్రమసిన | పురుషులుగలరొకొ యీ త్రిభువనజ్ఞులలో| నెఱిఁగింపుము విన వేడు క | పరిగొనెనా మదికిఁజెళ్ళల, పండువుగాఁగన్ || ౬౬ ||

—(※) మోహిన్యవతారప్రస్తావన. (※)—

క || అనవిని వైశంపాయన | మునియిట్లను సకలభువన, మో హనుఁడగు వి | ష్ణునిమాయ కెవ్వరైనన్ | విను బ్రమయని వారుగల రె, విశ్వేశ్వరతన్ || ౬౭ || క || ఫాలాక్షుఁడైనఁ గాని| వాలాయము విష్ణుమాయ, వలనను నానా | లీలల భ్రమఁజెందక పోఁ| జాలండన నిప్పుడితర, జనులకు వశమే || ౬౮ || గీ || విష్ణుమాయావిలాసము, వ్వి ధమునీవు | వేట తెల్లంబు గావింతుఁ, దెలియవినుము | బుద్ధిఁ దలకొ న సంకల్ప, సిద్ధిగాఁగ | నఖిలగుణసాంద్ర జనమేజ, యక్షితీంద్ర ||౬౯||

—(*) కైలాసగిరివర్ణనము. (*)—

సీ॥ మందారమల్లికా, కుందచందనపిచు మందకల్పద్రుమ, సుందరంబు । శారికా శుకపికీ, చంచరీకారవో త్సుకసురీకల గాన, శోభితంబు । సామజ భల్లూక, శరభశంబర సింహ ఖడ్గాదిమృగలస, త్కంధరంబు । గంధర్వగుహ్యక, గణయక్ష రాక్షస దేవచారణ సిద్ధ, సేవితంబు ॥ ౭౦ ॥ గంధ బంధుర సౌగంధి, కారవింద । సారసాసార సురుచిరో, ద్ధారచక్ర । వాక బకహంస కారండ, వారవంబు । భక్తఫలదంబు కైలాస, పర్వతంబు ॥ ౭౧ ॥ సీ ॥ అణిమాది విలసితా, ప్త్యైశ్వర్య ధుర్యంబు శోభన మందిర, సుందరంబు । గోపురప్రాకార, దీపితాటోపంబు వృషభతోరణ సమా, వృత ఘనంబు । రుచిరారవింద స, రోవరప్రకరని రంతర కలహంస, కలకలంబు । ఫలితపుష్పితబహు, పాదపోపవనంబు షడృతు ధర్మప్ర, సాధితంబు ॥ ౭౨ ॥ గరుడ గంధర్వ కిన్నర, గణవిచిత్ర । నైజ విద్యావిలాసవి, భ్రాజితంబు। పూర్ణిమాచంద్ర చంద్రికా, స్ఫురితధవళ । భాప్రదీప్తంబు కైలాస, పర్వతంబు ॥ ౭౩ ॥ సీ ॥ కమనీయ పద్మరా, గస్తంభ సంభృతా యత కూర్మ మకరికా, ద్భుతకరంబు । దీపిత చంద్రికాం, తోపల మయసార సోపాన పఙ్క్తికా, సుందరంబు । లాలిత స్ఫటికశి, లాసాలభంజికా కరకలశచ్యుత, కందళంబు । నవరత్నమయతోర, ణ ద్వార బంధవిస్ఫుట కవాటప్రభా, శోభితంబు ॥ ౭౪ ॥ రాజసేవార్థ సంచార, రమ్యవిభవ । బంధురానేక మందిర, ప్రాభవంబు । నఖిలదిక్తటి మణిఘృణి, నిరుపమాన । భర్మహర్మ్యంబు కైలాస, పర్వతంబు ॥ ౭౫ ॥ ఉ॥ ఇంపుఘటింప సాంద్రశర, దిందునిభంబగు తన్నగంబునన్ । దెంపలచుట్టుమీద నొగిఁ, దేజమెలర్పఁగఁ జూచి యొప్పనా । సంపెగపూలు హేమ రుచి, సంపద వెండి పసిండిగుండ్ల పెన్ । గుంపులునై మరిన్ శిఖర, గోపుర వేదికలై ప్రభన్ దగున్ ॥ ౭౬ ॥ ఉ॥ అందు నవేందు

కాంతముఁయు, మైన శుకపిక కేకిశారికా । సుందర చిత్రశిల్పములు, చో
ద్యకరంబు సమస్తలోక స । ద్వందిత నిస్తులాభ్యుదయ, వైభవలీల నె
సంగు కేళికా। మందిర బంధురంబు లస, మానవినోద విలాసవైఖరిꣳ॥
౭౭ ॥ సీ॥ ఏచాయఁ జూచిన, నెలమిఁ జక్కనిరుద్ర కన్యాసహస్రశ్శృం,
గారశ్రేష్ఠ । లేదారిఁగనుగొన్న, హేరాళ నవరత్న చిత్ర తోరణ క
ళా, శ్రీకరంబు । లేవంకఁజూచిన, లేమావిగుంపుల క్రీనీడఁగిన్నరీ, గీత
రీతు । లేజాడవీక్షింప, హేమార విందకా సారసౌగంధిక, సౌరభం
బు ॥ ౭౮ ॥ లెచటఁ బరికింప బహువజ్ర, నిచయశృంగ । కనకవైడూ
ర్య దండకే, తనసితాంత । వృషభచిహ్న సముజ్జ్వల, విధముల్మ ।
హాశివస్వామి నవవిధా, త్యంతభూమి ॥ ౭౯ ॥

—※ కైలాసవాస సాంబమూర్తివర్ణన. ※—

క ॥ ఆశైలాధీశుండు మ । హాశివుఁ డఖిలేశుఁ డాశ్రి, తావనుఁ
డు సమ । స్తాశా పరిపూర్ణుఁడు భవ । పాశ హరుఁడు భవుఁడు
భక్త, పాలుండెపుడుꣳ ॥ ౮౦ ॥ సీ ॥ తనదు ఎల్లయిసుర, ధరమునెత్తి
సిబూల వలెఁదాల్చె నక్షత్ర, కులము ననఁగఁ। దనశరంబయి మురాం,
తకుఁడు త్రిలోకైక వందనీయస్ఫూర్తి, వఱలె ననఁగఁ । దనకుభూష
ణముగాఁ, దగియనంతుఁడు సర్వ భూభారహీనుఁడై, పొల్చెననఁగఁ ।
దనవిలోచనములౌ, టనుసూర్య శశివహ్ను లార్యాభిహితవృత్తి, నతిశ
యిల్లి ॥ ౮౧ ॥ రనఁగ నగులోకగురుఁడుస, ర్వాత్మకుండు । విశ్వమ
యకాయుఁ డభినవ, వేదవేద్యుఁ । డాదిదేవుండు గంగాజ, టాంతరుఁ
డు । నలఘుతరమూర్తి గిరిజాస, హాయుఁడగుచు ॥ ౮౨ ॥ సీ ॥ ఒక
వేళ నణిమాది, యోగసిద్ధులసిద్ధ భాషణాశ్లేషణ, ఫణితికలరు । నొ
కవేళ రుద్రక, న్యల యాటపాటలు నాలించుచుండుఁ జి, త్తానురక్తి
నొకవేళ శుకపిక, నికరసుస్వరచణ వాటికల్ గనునిరా, ఘాటలీల। నొ

కవేళ నిండుకొ, ల్పుండి వారిజసంభ వాదుల మనువుల, నాదరించు ॥
౮౩ ॥ నాకృకేళను వ్యాఘ్రాజి, నోత్తరీయ । విపుల పరిధానుఁ డైత
పో, వృత్తినుండు । తత్త్వవిజ్ఞాన చింతన, ధ్యాననిష్ఠ । నతిగరిష్ఠా
త్మవర్తియు, య్యష్టమూర్తి ॥ ౮౪ ॥ సీ ॥ ఉదితేందుబింబంబు, నౌర
యునె మ్మోమునఁ జిఱునవ్వు వెన్నెలల్, చెంగలింప । నపరంజి బిందె
ల, యందంబుగల కుచ స్థలిఁ దారహారము, ల్తాండవింప । లలితేంద్రనీ
లశ, కలకాంతి వెదచల్లు వేణీరుచిశ్రేణి, వేడ్కఁబెనుపఁ । బద్మరాగ
ప్రభ, ల్పయిపయి నిగిడించు చరణాంబుజద్యుతు, ల్పరిఢవిల్లఁ ॥ ౮౫ ॥
గాంచికాధామ కింకిణీ, కంకణాను । రావమంజీరములు కలా, రవ
ములెసఁగ । నాళికై దండగొని రాజ, హంసయాన । మొనర పార్వ
తి సనుదేర, నౌరవుమీఱ ॥ ౮౬ ॥

—(*) సాంబమూర్తి సభావర్ణన. (*)—

శా ॥ ఆకైలాస నగాగ్రశృంగమణి సౌ; ధాభ్యంతర స్థానక ।
శ్రీకల్యాణ విచిత్రరత్న విలస, చ్ఛృంగార పీఠంబుపై । లోకాతీతుఁడు
నిండుకొల్వయి సుర, ల్లోకంబులున్ సర్వముం । సాకారంబుగవచ్చి త
న్నుఁగొలువన్, సర్వజ్ఞమూర్తిప్రభన్ ॥ ౮౭ ॥ వ ॥ ఇట్లనంతకోటిబ్ర
హ్మాండంబులు నణిమాద్యష్టైశ్వర్యంబులు నఖిల వేదంబులు నాదిత్యు ల
గ్ను లమరులు నాదిమధ్యాంతంబులు నహంకార మమకారంబులు గుణ
నిర్గుణంబులుఁ గామక్రోధంబులు నల్పానల్పంబులుఁ గల్పా కల్పంబులు
యోగవియోగంబులు యుగంబులు జగంబులు నగంబులు మృగంబులు ఖ
గంబులు నదీనదంబులు నస్త్రంబులు శస్త్రంబులు శాస్త్రంబులుఁ బురా
ణంబులు సంఖ్యాసంఖ్యంబులు సంధ్యాసంధ్యలు సత్యాసత్యంబులు మం
త్రతంత్రంబులుఁ దామసరాజస సాత్త్వికంబులు యజ్ఞంబులు దిక్కులు
దిక్పాలురు రాజర్షులు నిధులు జలనిధులు జలజాతంబులు సర్వవిద్యలుఁ

జంద్రసూర్యతారకాగణ సముదయంబులు రక్షో యక్ష రాక్షస దైత్య దానవ మునిపక్షి గరుడగంధర్వ కిన్నర నరవానర సరీసృప వృక్షగిరి లతావితానముఖ తిర్యగ్జంతు సంతాననానా సకలభూతసంభవ జంగమ స్థావర సముదయ ప్రపంచంబంతయు మూర్తీభవించి మూర్తిమంతంబులై కొలువ నిండు కొల్వయి మహాశివుం డుండుననంత నయ్యవసరమ్మున ॥ ౬౧ ॥

—※ తుంబురునారదులు సాంబమూర్తిసేవకు వచ్చుట. ※—

క ॥ కైలాసశివుని సేవాం । దోలన మతితోడఁ దాను, దుంబురుఁడుతప । శ్శీలోత్తముఁడు వచ్చుచు । హేలావన భూములందు, నెలమిఁ జెలంగన్ ॥ ౬౨ ॥ ఉ ॥ సారపటీరహీర సుర, సామజ శారద చంద్రచంద్రికా । నీరద కుందచందన వి,నిర్మల దేహ రుచు ల్వెలుంగఁగా । నారదుఁ డేగుదెంచుచు మ,నంబున సంతస ముప్పతిల్లఁగాఁ। జేరెను శంభుమూర్తిపద, సేవనభక్త్యనురక్తశీలుఁడై॥ ౬౩ ॥వ॥ ఇట్లమ్మునివరుండు కైలాసగిరిప్రాంత నానావనాంతర కుసుమిత ఫలితచూతకేతకీ మల్లికావల్లికా మతల్లికాపరిమళ కుతూహలాగతసమంచితచంచరీక నిరంకుశ ఝుంకారసంకుల సమంజస నికుంజ పుంజమ్ములునువంజుళకరంజ కుంజరాశన పలాశ కురంటక కోవిదార ఖర్జూర సింధువార మందార పిచుమంద మాకంద కందరాల చందన కుందంబులును విశాలసాల తమాల తక్కోల సరళ పనస శమ్యాక మధూక క్రముక పున్నాగ భల్లాతకీసమీరణ తింత్రిణీకప్రియాళు బిల్వామలక మరువక కుటజజటిప్లక్షకాంచన కదంబ లవంగ కరవీర జంబీర జంబూప్రముఖ మహీరుహ సమూహంబులును దదీయ మహనీయ శాఖాంతరాంతర కోకూయమాన శుకపిక శారికాద్యనేక శకుంతల నివహంబులును నితాంత విస్మయాక్రాంతస్వాంతుండై విలోకింపుచు॥ ౬౪ ॥సీ॥ కెంపుల జడగుంపు, కేలఁగుండి

కమెడ మీఁదమహతినాఁగ, మెఱయువీణె । చేయికొక్క జపమాల, చే
సింగినాదపు గొమ్మూర్ధ్వపుండ్రంబు, గొప్పనొసలు । కలలేడి కడవస,
కప్పడంబును ముంజి కట్టును మొలఁజంకఁ, గత్తిపాల । పొరొగిరముబు
వ్వ, బొట్టుమిట్టునకారి వేరంబుమదిగల, ఫెల్పుఁదపసి ॥ ౯౭॥ వడిగ వె
లిగొండవలెవచ్చె, నొడలుపెడలు । బుడుత వెన్నెల దుముకులు, కడలఁ
గలయ । నెగయఁ బెనుగొండ రాచూలి, మగనియడుగు । దమ్ములకు
మ్రొక్కు చిత్తయు, తన్నమ్ముతోడ॥ ౯౮॥ ఉ॥ వచ్చినగాత్మజాహృదయ,
వల్లభుఁడాత్మ సతీసమేతుఁడై । ముచ్చటలెచ్చనవ్వుమొగ, ముల్దళుకొ
త్త సుధామధూక్తులం । దిచ్చయొలర్ప నిండుకొలు, వెంతయు నొప్పగ
నుండువేళవై । యచ్చరమౌని భక్తి విన, యంబుల వందన మాచరింపు
చుక్ ॥ ౯౯ ॥ గీ॥ శరణు గౌరీముఖాబ్జభా, స్కరవికాస । శరణుకై
లాస నిరుపమా, చలనివాస । శరణు మురహర సురగిరి, శరశరాస ।
శరణు సంపూర్ణ పూర్ణిమా, చంద్రహాస ॥ ౧౦౦ ॥ మ॥ అని కీ
ర్తింపఁగ నంజలిపుటసము; ద్యత్ఫాలభాగుణ్ మునిన్ । దనచెంతన్ వ
సియింపఁ జన్వొసఁగి వింతల్లేక నీవిందురాఁ । బని చింతించెదఁ గాల
కూటవిష లో, కాదిష్టమేఁ బాపి వ । చ్చిన యాపిమ్మట నీవు గాంచినది
యే, చిత్రంబు లేదొగదా ॥ ౧౦౧ ॥

— * నారదుండు మోహినీదేవిచర్య శివునితో వచించుట. * —

సీ॥ అనవిని వేలుపు, మునియను ముమ్మొన వాలుదాల్పుని గని,
పాలసంద్ర । మునజనించినవి స, మును మీరుమెసపిట వచ్చిన వెనుక ధ,
న్వంతరియును । వలిగిడ్డి నెలకూన, వలిచెట్లు చోదంతి వేలుపు నెలఁత
లు, వెల్లమావు । కౌస్తుభ రత్నంబు, కలుముల జవరాలు చింతామ
ణియును జే, జేలబువ్వ ॥ ౧౦౨ ॥ దేలనే వెల్లమానులఁ, దెలవపిందు । వె
ల్లగుఱ్ఱము తెలినిగ్గు, వెల్లయేన్గు । నొడలిచూపుల రెడయండు, కడివి

మెఱయఁ । గైకొనఁగఁజూచి కడుసుర, కర్కసులులేచి ॥ ౧౦౩ ॥ క ॥
కడువడి దుడుకుల బలువిడి । పెడపెడఁ గలహించిమించి, వేలుపు గమి
తోఁ । దొడిబడి యమృతపుఁ గలశము । నొడిసికొనన్ వెల్లనైసు,రో
త్తములున్నన్ ॥ ౧౦౪ ॥ క ॥ సుధఁ ద్రావిరేని రక్కసు । లధికమదో
ద్రేకులగుదు, రాజిని వీరిన్ । వధియింపఁ దరమె యని మధు । మథ
నుండూహించి యాత్మ, మాయాప్రౌఢిన్ ॥ ౧౦౫ ॥ చ ॥ కడలిని మీ
రినన్ దొగరు, కాంతులమానికమక్కునందునేర్పడఁగయికొన్నమిన్న
బహు, భంగుల మోహమొనర్ప సుందరం । బడరఁగ నింతియయ్యె న
సు, రాదులచే నమృతంబు మెల్లగా । నొడిసికొనం దలంచి తన, యొ
ప్పులకుప్పతనంబు మెప్పనన్ ॥ ౧౦౬ ॥

—✻ మోహినీ వర్ణన. ✻—

సీ ॥ విమలేందు బింబమో, వికచారవిందమో తరుణినెమ్మోమ్మే
రు, పలుకరాదు। మగమీల ప్రాపులో, మదనుని తూపులో వెలఁదిచూ
పులెఱిఁగి, పలుకరాదు । మిసిమిపాన్ గిండులో, పసినిమ్మపండులో
యింతిచన్గవ ని, శ్చయింపరాదు । చంచరీకంబులో, శక్రనీలంబులో
శంపాంగికురులో భా, వింపరాదు ॥ ౧౦౭ ॥ కొను గగనంబు గననే
ల, గలవోలేదో । పిఱుఁదు పులినంబో వలరాజు, పెండ్లి యరుగో ।
యనఁగ నఖిలాంగ శృంగార, మునఁ జెలంగు । సత్తరుణినెన్న బ్రహ్మ
కు, నలవిగాదు ॥ ౧౦౮ ॥ చ ॥ జలరుహగంధి కోకకుచ, సామజయా
న మదాళినీలకుం । తల హరిమధ్య సైకత ని,తం, బ తటిన్నిభ గాత్రి
పూర్ణిమా । విలసితచంద్రబింబముఖి, విద్రుమరత్న సమాధరోష్ఠి
యః । జ్జ్వల నవపల్లవాంఘ్రి యయి, సంధిలె నాహరి చంద్రశేఖరా ॥
౧౦౯ ॥ సీ ॥ లలన పాదములు ప, ల్లవసంపదవహించుఁ బాఁటిజం
ఘికలు కా, హళుల నోఱయు। రమణియూరులు మేలి, రంభల నిరసించు

కొమనితంబముచక్రి, సమతనొందుఁ। గలకంఠినూగారు, కాలాహిఁగ
తిమీఱుఁ గలికి చన్నులు కంతు, కముల దొరయుఁ। చెలి యధరము బిం
బ, ఫలరీతిఁదగునన్ను మోము పున్నమ చంద్రుఁ, బోలుచుండు॥౧౧౦॥
గీ॥ జోటి కురులింద్ర నీలంపు,సొగసు గాంచు। మగువ కెందోయి మగ
మీల, పొగరుమిగులుఁ। జాన వీనులు శ్రీలతో, జగడ మాడుఁ। బడఁతినడ
లంచ కొదమల, బెడఁగుగేరు॥ మరియును॥౧౧౧॥ బటువైన పాలిండ్లు,
బంగారు జిగి గుండ్లు పసినిమ్మ పండ్లు నై, భాసిలంగ। సొలపైననూ
గారు, పొలుపు చీమల బారు శైవాల రుచితీరు, చక్రదిద్ద। ఘనమైన
నెరిగొప్ప, కప్పు మెఱుఁగుగుప్ప ఘనకాంతి తతివిప్ప,కరణినొప్ప। మో
హనంబగుచూపు,మురువైన సుమచాపు తూపువాఁడిమిరూపు, నేపుమా
ప॥ ౧౧౨॥ నసదుకౌనుమొగుల్ త్రోవ, నవలఁద్రోవఁ। దళుకుచె
క్కులు మెఱుఁగుట, ద్దముల సొగసు। దఱుమ నెమ్మోవి మరియమృ,తం
తంపుబావి। యై తనర్చుఁగ భువనమో, హనముగాఁగ॥ ౧౧౩॥సీ॥
శృంగారరసమెల్ల, జిగిగుల్క తొలకరి మెఱుఁగు ముద్దులగుమ్మ, కరణి
నొప్పు। నొప్పులకుప్పయై, యుప్పతిల్లఁగఁ గని యమరులందఱును దే,హ
ములుమఱచి। రసురులు నిదిమదీ, యాభివల్లభమరి నాయింతి నాబో
టి, నావధూటి। నావెలఁదుకమన్నె,నన్నునన్ మన్నించు ననిమొదు
కోర్కి మో, హాంధవృత్తిఁ॥ ౧౧౪॥ జేరఁ జెనకుచు వారల, చేత
నున్న। యమృత కలశంబు గొనియిచ్చె, నమరులకును। న వ్విలాసం
బు గనుఁగొన్న, యంతమాత్ర। నోరువఁదరంబె మీయట్టి,వారికైన॥
౧౧౫॥ క॥ మదనుని గెలిచితినని మీ। మదిలో స్థిరవృత్తిగలదు, మరి
మీరలునా। మదవతిని గనినచో మీ। హృదయము చలియింపకున్నె,
మేమెడలందున్॥ ౧౧౬॥ గీ॥ సర్వ భువనాధికులు మీరు, సన్నుతిం
ప। నేమిచెప్పుదుఁ దద్భామి,నీమహత్త్వ। మెంతవారలనైన నొ,క్కిం
తలోనె। వాలుఁజూపుల వలపించి, బేలుపఱచు॥ ౧౧౭॥ క॥ ఆకులు

కు గుబ్బలానడ । లాకలికి యొయ్యారమాంవ,యః పరిపాక। శ్రీకరవ
గన్నవారలఁ । జేకాకొనరించుమదన, శిఖిశిఖ లపుడే ॥ ౧౧౮ ॥ క
మారునిగెలిచితిరే మరి । దారు వనస్త్రీలనేలఁ, దగిలితిరిటుమీ । ధీర
దారక్రియలె । వ్వారికిఁ డెల్లంబు లెంచ, వలెనేవానిన్ ॥ ౧౧౯ ॥ క
మరిమీ సర్వజ్ఞత్వము । హరిమాయామోహినీమ, హానూతనసుం। ద
బంధురాకృతిస్థితి।పరమశుభ స్ఫూర్తిఁగొన్నఁ,బ్రౌఢివహించున్॥౧౨౦
క ॥ భ్రమగొనక చిత్తసంభవు । సుమశరముల మోటుపఱచు, సు
చిరదైత్యా । క్రమమైనయోగబలవం । తమునన్ జలనంబులేని,ధన్య
తపసుల్ ॥ ౧౨౧ ॥ సీ ॥ కన్నులుకల్వలు, గళముచిందము తేనె పలు
లు పాకిఁలి, కొలఁకునుదురు । చంద్రఖండముమోము, జలజాతము
ణాళములుచేతు లిసుముది, బ్బలుపిఱుందు । లారుచీమలబారు, మీ
సింగిణివిండ్లు కనుబొమలద్దము, ల్గండతలము । లనఁటులునునుదొడ,
లరుగుత్తులుగుబ్బ కవమరుతూపుల, గములుచూపు ॥ ౧౨౨ ॥ లధర
గు కెంపువెన్నెల, హాసకిసల । యములు పదములునువళిత్రి, యము
తరగ । లురదములు కుందములుమేను, మెఱుగునాస। సంపఁగినఖం
లుడులుశ్రీ, శ్రవణయుగము॥ ౧౨౩ ॥ సీ ॥ జ్ఞానదీపకులైన, గనలే
నిబిడాంధ కారమా నలివేణి, కచముఁజూచి । వైరాగ్యులనుదృఢ,
తులుగానేరరు గగనమా హరిమధ్య, కౌనుగాంచి । గుట్టుచేపట్టిలా
కులకుండయాకరి నంబుగుదానిచ,న్గవనునరసి । తరియైనమోహాబ్ధి,
రిగనగాననం తఁబగు నింతిసొం, దర్యజలధి ॥ ౧౨౪ ॥ మగ్నమానస
గఁమ,మతులనెప్రుడు । నఖిలలావణ్య శృంగారి యై, నటించు । న
జానన దృగ్గోచ,రంబుగలుగఁ । గూడెనేనియు భువనాధి,కులకునైన
౧౨౫ ॥ సీ ॥ చూపుతెంపెలగుమి, ప్రాపుగల్గుటఁజేసి కన్నులు పుం
రీ,కంబులయ్యెఁ । జిఱునవ్వు వెన్నెలల్,చెంగలించుటఁజేసి నెమ్మో
చంద్రుఁడై,నివ్వటిల్లె । హదిమధ్యసీమయం,దలరియొప్పుటఁజేసి చన్ను

కొండలై, చెన్నుమెఱసె । శైవాలరుచినారు, శ్రీవహించుటఁజేసి పొక్కి-
లికోలఁకుమై, పొల్పెసంగె ॥ ౧౨౬ ॥ పలుకుతేనియుఁలీనెడు, ప్రాభవము
న । నధరబింబంబు చక్కెర, మైతనర్చె । యౌవన వసంత రతిగల్గి,
యమరుకతనఁ । గరపదంబులఁ జిగురులా, కాంతకెనసె ॥ ౧౨౭ ॥

—✻మోహిని మాయచే దేవాసురులచే నమృతకలశంబుఁగొనుట.✻—

సీ ॥ అమృతంబుమీకు నే, నందరికిని సమం బుగఁబంచిపెట్టెదఁ, బో
రుమాన్పి । యొనరఁబఙ్క్తిగఁగూరు, చుండుఁడి దేవదా నవులార యని త
న, నవ్వుముద్దు । పలుకులఁ గులుకులఁ, గలశంబుచేకొని కలికివా ల్చూ
పుల, నలరువిలుతు । తూపులదనుజుల, రూపులు ద్రెవ్వంగ బ్రమయించి
సురలకుఁ, బ్రమదమెసఁగ ॥ ౧౨౮ ॥ నొసఁగ హరిమాయఁజూచియు,
నొకఁడు తెలియ । వశముగాకుండి రసురులు, వాసవాదు । లప్పు డలివే
ణిజిగినొప్పు, కప్పుగొప్పు । చొప్పుగొని భ్రమలఁగొనరె, మెప్పుగాదె ॥
౧౨౯ ॥ మ ॥ అమరన్ గమ్మని తావిగప్పుకొను మే, నందంపు దళ్కున్ మె
ఱుఁ । గులముంపన్ జిగిచూపులన్ మరునిము, ల్కుల్ నాట డెందంబు
లన్ । ఘులుఘల్లంచును గచ్చిగుబ్బకవగు, ల్కన్ వచ్చు నమ్మోహినీ । జల
జాక్షిన్ గనినన్ భ్రమల్గవియవే, సన్యాసికైనన్ మదిన్ ॥ ౧౩౦ ॥ సీ ॥
గొప్పలౌ పిఱుఁదుల, నొప్పుగన్గొనియొక్కఁ డిసుముదిబ్బలటంచు, నెక్కఁ
దలఁచు । తళుకుచెక్కులతళ, త్తళలుగాంచి యొకండు నద్దంబులనినీడ,
లరయఁజూచుఁ । గులుకుసిబ్బెపుగబ్బి, గుబ్బలుకనుఁగొని చేబంతులని ప
ట్టఁ, జేరునొకఁడు । వాలుకీల్జడనల్పు, వగగాంచి యొకఁడు తాఁచు
పామనిభీతిఁ, దలఁకునొకఁడు ॥ ౧౩౧ ॥ కెంపుకెమ్మోవి గనుఁగొని, సొం
పుమిగుల । దొండపండని కఱవంగఁ, దొడఁగులేచి । విష్ణుమాయాప్ర
మోషదుర్వృత్తికతన । నమృతరసపాన మఱచిరి, ట్లమరవరులు ॥ ౧౩౨ ॥

చ॥ అనిమరి నారదుండు త్రిపు,రాంతకనే నిటులంటినంచుమీ । మన
మునఁ గోపగించకుఁడు,మానుషులు మేమును సర్వమైనయా । వనజభవా
దిదేవతలు, వైష్ణవమాయనుజిక్కి యత్తఱిన్ । గనుఁగొన నేరనైతిమి
జ,గద్ధిత ధైర్యవివేకసారముల్ ॥ ౧౪౬ ॥ క ॥ అనునవుడు గౌరి చిఱు
న । వ్వునఁ దనుఁజూడంగ నాశివుఁడుసన్నముగాఁ । గినుకమదిఁ బొడ
మ నారద । మునికని మెన్ బ్రమథులకును,ముంగోపమునన్ ॥ ౧౪౭ ॥
క ॥ నన్నుండి నిపుణుఁడా తం । డెన్నికనేఁజక్రమీయ,నిలఁజక్రియనన్ ।
జెన్నిధిగఁ బేరుగాంచెను । నన్నాబ్రమయించు నతఁడు,నారీమణివై ॥
౧౪౮ ॥ క ॥ భువనంబుల మోహింపన్ । భువన జనయనావిలాస,
భూరిక్రియవాఁ । డవుఁగాక యేమి నన్నున్ । భువనాధికుబ్రమయఁ
జేయఁ,బూనంగలఁడే ॥ ౧౪౯ ॥ క ॥ ఎఱుఁగక చులుకగ నాడెద । వ
ఱిముఱినినుఁబట్టికోప, మాగితినభీ । కర కోపులగుచుఁ బ్రమథులు ।
కఱకఱిఁగనుఁ గవలకెంపు,గడలుకొనంగన్ ॥ ౧౫౦ ॥ చ ॥ గిటగిట పం
డ్లుగీటుచును,గ్రిక్కిరియన్ మును చుట్టుముట్టియున్ । బెటపెటలైన ప
ల్కులను,భీషణభంగులఁ బేలి యుగ్రునిన్ । దటవటలాడెనే యెదురు,
తన్నునెఱుంగకపోవనీకుఁడె । ప్పటివలె వేగమేగదిసి, పట్టుఁడు బా
సకటారిబాపనిన్ ॥ ౧౫౧ ॥ సు ॥ హరునిన్ నింద యొనర్పవచ్చితివె నీ,
యాఖ్యాతముల్లానకీ । శ్వరుమాహాత్మ్య మెఱుంగనేగవిటః,ల్వన్ వద్దు
లేలెమ్మ యి । త్తఱినీవట్టి ప్రతిష్ఠలన్ నిలుపుచా, లబ్బిబ్బలం చిట్టులం ।
దఱుగుంపుల్ గొనియాసురషిణబహుబా,ధల్పెట్టగాఁ దొట్టినన్ ॥ ౧౫౨ ॥
క ॥ వారలఁ గనుసన్నలచే । వారించుచుఁ జిత్తజారి,వల నెఱుఁగఁడు
దు । ర్వారమగు మ్రుళ్ళమాటల । కారణ కల్యాణుఁ డితఁడు,కల జగ
ములలోన్ ॥ ౧౫౩ ॥ క ॥ కలహాముని పల్కుమాకున్ । కలఁకయువి
స్మయముకౌతు,కంబొనరించెన్ । గలగొని దానికిఁ దగుక్రియ । కల
దొకటటి యనుచుఁ బ్రమథ,గణములతోడన్ ॥ ౧౫౪ ॥ క ॥ మీకేలయి

తనతోన । వైకుంఠుని మాయయనెడి, పలఁజికన్నినా । దౌకార్యము రయఁదలఁచుట । యే కేవలముత్తరమగు, నీతనికిపుడున్ ॥ ౧౫౫ ॥ చ॥ అనిగిరిరాజనందన ముఖాబ్జముఁజూచి సదాశివుండుతా। ననిమిషమా నిపల్కిన ప్రియంబు వహింపని పల్కులన్ జనిం । చిన క్రుధ యాతఁడున్ గనఁగ, శ్రీహరిమోహినిరూపు గాంచినా । యనుపమ భోగశీల భువ, నాధిక మేర్పడఁ జేయకుండెనన్ ॥ ౧౫౬ ॥ గీ ॥ శమముగానేర దిప్పుడు, చనఁగవలయు । నసిన మందహాసంబుతో, నగతనూజ। భయము భక్తియుఁదోపంగఁ, బ్రియము మృదువు । మధురమనుగుల్కఁ బలెన, మ్మానివినఁగ॥ ౧౫౭॥

—※పార్వతి శివునితో విష్ణుమాయ గెలుచుటనీకు నశక్యంబనుట.※—

చ ॥ ఇటువలెనేమి యూపయన, మిప్పుడుమీ రఖిలేశమాయలన్। బటువగు విష్ణువంచనెడి, పల్కులుసిద్ధము సుందరీక్రియా । కుటిలశిరోజినైనహరి, గొబ్బునఁ జూచితిరేని మీకునా । కటటఁ జపలత్వమైన తరి, గౌరవమెట్లగునో తలంపుఁడీ ॥ ౧౫౮ ॥ క ॥ నరులకు మునులధికులు మునిు । వరులకు సురలధికు లమర, వర్గమ్ములకున్ । బరమేష్ఠియధికుఁ డతనికి । హరియధికుం డతనికీవె, యధికుఁడవెందున్ ॥ ౧౫౯ ॥ క ॥ మాయాధిపుఁ డధికుండే । చాయల హరి యెట్టివారిఁ, జలముఘటింపన్ । వేయివిధంబుల భ్రమయన్ । జేయుటనిజ మరసిచూడ, సిద్ధముగాఁగన్ ॥ ౧౫౯ ॥ క ॥ హరి నరరూపున నధికుల । సురపతినిన్ బ్రహ్మనతని, సూనుండగునీ। సురమునిముఖ్యుల మాయా । పరతన్ గిడ్పుఁబెచెఁ దెలియుఁ, బలికెదవినుమా ॥ ౧౬౧ ॥ సీ ॥ గోవత్స గోపాల, కుల బాలకులఁడాప నెజెఁగిబ్రహ్మను భ్రమ, యింపలేదె । ఆలగా పరులపై, జాలవాన గురియ నింద్రునిమిగులభ్రమింపలేదె । బహువధూజనభోగ, భాగియై

ట్లాకోయను నీనారదుని బ్రమ,యింపలేదె । నీటలోపల బైట,నిలిచిన ట్లుగఁబోఁప నెనసియక్రూరుభ్రి,మింపలేదె ॥ ౧౬౨ ॥ మానవాకృతివ హించి,మానునప్పు । డెప్పుడు వైకుంఠవాసుఁడై,యెలమినుండు। హ రి మహామహుల మాయమీ, రరయుఁబోవ । నెంచ నేటికి బ్రమయించు, టెంతవింత ॥ ౧౬౩ ॥ చ ॥ ఘలుఘలు ఘల్లనన్ హరిజ,గత్పరిమోహన మోహినీసతీ । కలితపు రూపుదాల్ప నెదఁ,గాంచి భ్రమంగొన నవ్వఁ బాటుమీ । వలసినయట్లు చేయుఁడిక,వల్దన నేల ననంగ నవ్వుచున్ । ల లన మునీంద్రుఁడాడుగతి,నన్నిటులాడెదు నీవునుండగన్ ॥ ౧౬౪ ॥

పార్వతిమాటవినక శివుండు మోహినీమాయం గెలువ సపరివారుండై వెడలుట.

చ ॥ అనిశము మిమ్ముఁబోలుతర,లాత్ములఁగూడుట లేనదెల్లలో। క నటనకింతె మన్మథవి,కారపు పెన్ భ్రమనొంటగాదున । న్వినుముమదా త్మబ్రహ్మమయ,నిర్మలమేక మొకండు విశ్వమె । ల్లను బరిపూర్ణచిన్మ యవి,లాసగతిన్ జెలువొందుచుందుదున్ ॥ ౧౬౫ ॥ చ ॥ కులుకుమిటా రిగుబ్బి చను,గుబ్బల మోహన భామినీక్రమం । బలవడు విష్ణురూప మ ర,యిన్ జననెంచితివేడ్క నీమదిన్ । దలపగునేని కామిని ము,దంబున నీవును గూడరమ్ము ఖే । వలయునటంచుఁ బైనముద్భ్రి, వం బొనరించె ను సమ్మతంబుగన్ ॥ ౧౬౬ ॥ ॥ ఉ ॥ అప్పుడు కొల్వువారలుమ,హాశివు చిత్తమెఱింగి తారుచున్ । మెప్పుగఁ బైన సంగతులు,మేకొన సంభ్రమ చిత్తవృత్తులన్ । దప్పక సర్వసన్నహనత,త్వరతన్ గిరిధన్వు వెంబడిన్। నెప్పరులై వెసంజనిర,నేక విధంబుల గుంపులేర్పడన్ ॥ ౧౬౭ ॥ అంత ॥ ఉ ॥ మానిత తప్తకాంచనస,మానతను ద్యుతితోడఁగూడియున్।బూని వెలుంగు జిల్గుపనిఁ,బూన్చిన బంగరుపట్టు పల్లమున్ । జీనము సర్వశో

భవని, శేషముగాఁదగు కౌతుకానేకక్రియ। వ్యోమగుమోము దేవరత,
హీన జనుఁడెంచెను బొజ్జమిజ్జునన్ ॥ ౧౬౮ ॥ మ ॥ తలలాఁజింటపషడం
గ వేద నిచయా,ర్థప్రక్రియల్ గూడ ని । ర్మలగాథావిధ బోధన వ్యాల
యఁగా,మాయారికావాహనో । జ్జ్వలశక్తిన్ వలకేలశక్తిగొని దే,
వశ్రేణితో వచ్చెనా । బలభిత్సైన్య పతీశ్వరేశ్వరుల కా,ప్తప్రాప్తసం
భాషుఁడై ॥ ౧౬౯ ॥ గీ ॥ వీరభద్రుండు నిజభటు,ల్వేనవేల । విభుని
చనుదేర నెంతయు,వేడ్కమెఱసి । శివుఁడు వెడలెడు సమయసం,స్థితి
దలంచి । సర్వమంగళ తానుద,త్సమయమందు ॥ ౧౭౦ ॥ సీ ॥ పతకం
బుముకహార,బటువైన చుట్టుంగ రములు కంకణములు,రావిరేక । లప
రంజికమ్మలు,నలరు పాపటబొట్టు తీగెబుగడలు చం,ద్రికలుసంది । కడి
యంబు లురువైన,గంటల మొలనూలు గాడసరములు ముం,గామురము
లు । బవిరెలు పిల్లాండ్లు,బంగారు మెట్టియల్ వీరముద్రికలును, వి ద్రు
మంపుఁ ॥ ౧౭౧ ॥ జేకటులు రత్నచిత్రిత,శ్రీదనర్ప । గంధకస్తూరి వా
సన,ల్ఘుమ్మనంగఁ । బట్టు పీతాంబరము గట్టి,గట్టుపట్టి । సర్వమంగళ
రాఁగూడి,శంభుఁడపుడు॥ ౧౭౨ ॥ సీ ॥ భసితాంగరాగసం,పదదేహ
ధళధళ ద్యుతులతోఁ బెనఁగొని,దుముకులాడఁ । గంఠనీలిమమొలఁ,గట్టి
న గజచర్మ పరిధానకాంతిని,బలిసిమలయఁ । జిఱుతసారల వన్నె,చేల
భూషణ శేష ఫణిశిరోమణి ఘృణి,ప్రతతి నొరయఁ । గాలిపెండెము
బొమ్మ,మేలిమి డాలు లలాటలోచనదీ,ప్తి,నీటుఁజూప॥ ౧౭౩ ॥ మౌళిచం
ద్రాంశువులు జటా,మండలాగ్ర । దివ్య గంగా తరంగలఁ,దేలియాడఁ।
గరధృత పినాక డమరుక,పరశు శూల । ముద్గర ముఖాయుధంబులు,
మురువెలర్ప ॥ ౧౭౪ ॥ సీ ॥ తతసమున్నత తనూ,ధావళ్య ములతోడఁ
గమనీయ రుచిరశృం,గములతోడ । పంచాననవిహార,సంచితస్థితితోడ
నతులిత పదచిత్ర,గతులతోడ । వర గోపురాంబరా,వరణ వైఖరితో
డ సుమనోవితానవి,స్ఫూర్తితోడ । సంతాన పుష్పమం,జరుల సంప

దతోడ భూరివత్సుర్శ్నవ,స్ఫురణతోడ॥ ౧౭౫ ॥ మిగుల నడతెంచు కై
లాస,నగమనంగ । దనరి పదహతిఁ ద్రవ్వము,ధరణితలము। మొగము
వంచుచు భీకర,ముగను రంకె । వైచి గుప్పించు నందికే,శ్వరుని నెకి
౧౭౬ ॥ శా ॥ వెన్నుండీమెడఁజేయు మాయల మరుల్,విశ్వేశునిన్ జేర
కుం । డ న్నేర్పొప్పఁగఁ బ్రోవనాకరడ నిరూ,థప్రక్రియన్ నేనయో
రన్నాచాలుదు మీర లేలయనువీ,రాలాపము ల్మిఱంగా। సన్నాహంబున
గొల్చిరాఁగఁ బ్రమథుల్,సర్వజ్ఞుఁడానందుఁడై॥ ౧౭౭ ॥ మ ॥ విభవ
బొప్పఁగ నృత్తగీత కలనా,విస్ఫూర్తిఁ జే దేవతా । ప్రభుకన్యల్ సను
ర ముంగలనిజ,ప్రస్థాన భేరీ మహా । రభసంబై శివదుందుభు ల్మొఱయ
హా, రాళంబుగా దేవది । గ్విభు సంస్తవ్యత రాత్మ చర్య కథనా,
ర్భూత లీలారతిన్ ॥ ౧౭౮ ॥ గీ ॥ వెడలి కక్ష్యాంతరముల న,వ్వేళ
క్తి । మండపంబుల కడనుండి,మహితవిభవ। మెసఁగఁ జనుచుండి స
లోక్య,లెల్ల ఖచర । వాసులప్పుడు నేత్రోత్స,వముగఁజూడ॥ ౧౭౯॥ సీ
గొప్పలై మిన్నందు,చప్పరంబులుగల తన్మత్తిమంటప,స్థలులనుండి। శృ
గాగ్రసీమల,శృంగార విహరణ శ్రీసమాకృతినున్న,చేడెలెల్ల । కటక
తు గమనసం,గతులన్ని వీనుల విందుగావిని తమ, డెందములను ।
దిదేమిపని శివుం,డీవేళ దలకొన్న కార్యంబు మిగుల వెం,గలితనంబు
౧౮౦ ॥ గాక పదివేస ములమాయ,కానిమాయ । జోటిమేటితనవ
జూటి,పాటిరూఢి । గాదు పగవాఁడు వెడవిలు,కాడువాని । సూ
డును సూఁడు దీర్చుఁబో,సూడునేడు॥ ౧౮౧ ॥ మ ॥ అనవించున్ శివ
డంచిత ప్రకటమా,యాదూపశృంగారిణీ । ఘనలీలాకృతిఁ జూడఁగా
దికి వే,డ్కల్చాల రెట్టింపనా । కనకాగార విచిత్రగోపురసమ, గ్ర
గ్రిరథ్యాదులె । ల్లను దోడ్తో నయమందుడై గడచి హే, లా చి
పద్మంబునన్ ॥ ౧౮౨ ॥ మ ॥ అహీరా ద్భూషణుఁ డార్యకాత్మ
గశృం,గాభ్రంకషంబౌ నభో । లహరింగాంగ సరిజ్ఝరీక్రమ విల

లచ్ఛాఖి శాఖాశిఖా । విహగానేక వినోదము ల్వలుమరున్,వీక్షింపఁ
గాఁ బల్కుచున్ । బహుదంతి ద్యుతిగర్భ దుర్భరదరీ, భాగంబులన్
జూపుచున్ ॥ ౧౮౩ ॥ చ ॥ నయమొనరన్ బరాబరులొ,నర్పఁగ సిద్ధు
లు వేత్రహస్తులై । ప్రియముదలిర్ప యక్షసుర, బృందములున్ దగనా
డి గీఁడులున్ । రయమున వెంటరాఁగ ముని,రాజులు కిన్నర గుహ్యకా
దులున్ । జయజయశబ్ద గుంభనలఁ, జాలభజింపఁగ నిండువేడుకన్॥

—(*) శివుండు భద్రవటంబున విడియుట. (*)—

సీ ॥ మురజవాదిత్ర గో,ముఖముఖ నాదముల్ మలసిన గిరిగు
హ,ల్వాలుమొఱయ । వైడూర్యగోపుర,ద్వారము ల్వెలువడి బలువైన
ప్రాకార,పఙ్క్తి గడచి । మెల్లన మగరాల,మెట్లపై వడినెక్కి తిన్న
గా డిగ్గుచు,దివ్యమైన । నవరత్నమయ తోర,ణంబులు గలచక్కి దప్ప
క చక్కని,దారినడచి ॥ ౧౮౫ ॥ కమ్మ విరివాసనలయొమ్ము,గమ్మినెమ్మి।
తనువులకు హాయి యొనరింపఁ,దామసింప। కరిగి విడియఁగ మదిగోరి,
యప్పురారి । డంబు రహిమీరి భద్రవ,టంబుఁజేరె॥౧౮౬॥

—(*) సూర్యాస్తమాన వర్ణన. (*)—

క ॥ ఆప్రొద్దచ్చట నుచిత । వ్యాపారక్రియలవిడిసి,రందఱుతమ
కున్ । వైపైనలీలఁ బడమటఁ । జూపట్టెన్ మందరశ్మిఁ,జొప్పడి రవి
యున్ ॥ ౧౮౭ ॥ మ ॥ పరమేశుం డిటులద్రినందనయు ది,క్పాలుర్ము
నుల్సిద్ధులున్ । సురలున్ సాధ్యులు కిన్నరు ల్ప్రమథుల, స్తోకప్రభన్
గొల్చితో । నరుదేరన్ జనుచుండి భద్రవట ర,మ్యస్థానుఁడై వశకా ।
హరిదశ్వుండు పరాబ్ధిఁజేరె హరిరూ,పానంద సంధానుఁడై ॥ ౧౮౮ ॥
చ ॥ ఘనతరదీప్తితోఁ దనువి,కాసిని గా నొనరించు లోకలో । చనము
పరాగయోగమున,సాంద్రితరారుణ కాంతినొందినన్ । గనుఁగొని ప

ద్మినీలఃన, గ్రక్కున ఫూత్కరణంబు సేయుచుఁ । బిక్కని దన సెమ్మొగం
బు ముకుళించెఁ జలించె రథాంగ సంఘముల్ ॥ ౧౮౯ ॥ చ ॥ సముదు
భటుఁడు పూర్వనగ,సానుతటంబును గొత్తళంబునన్ । బ్రిమదము మీర
నిల్చి యల, పాపపుఁ జీకటి సోకు మూఁకపైఁ । నమరవశి న్నిగుడ్చిన
వి,యన్మయమైన పిరంగి గుండునన్ । గమలహితుం డఖండగతి, గ్ర
క్కునఁ బశ్చిమవార్ధిఁ గ్రుంకినన్ ॥ ౧౯౦ ॥ మ ॥ క్షితిసర్వజ్ఞుఁడనంగఁ
బేరయినయా,శ్రీకంఠుఁ డార్యాసమ । న్వితుఁడై నీడగు మోహినీత్వ
ముగనన్,వెంచేయుచున్నాఁడుచుఁ । ద్గతి మీరల్ పురుషోత్తమాఖ్య ల
సిప,లక్కన్ బోవు నల్లైక్రియాఁ హతభానుం డపరాబ్ధిశాయిగనఁజే,
రంబోయె సన్మిత్రుఁడై॥ ౧౯౧ ॥ గీ ॥ మిత్రతేజంబు తనుగూర్చి,మెచ్చి
యపర । దిగ్వధూటికి బడబాగ్ని,తెల్వినొసఁగు । తాపితాచిర య
నఁగ న,త్యంతశోణ। కాంతి పడమటసంధ్యరాగముమహించె॥ ౧౯౨ ॥
సీ ॥ పరధరాధరభృగు,ప్రాంతకాంతారైక దావపావక శిఖా,తతియ
నంగఁ । బశ్చిమాంశుమత్ప్రభా,హతిసము ద్ధూతాబ్ధి రత్నపుంజోజ్జ్వల,
శ్రీయనఁగ । సారతరంగిణీ,సలిలపానోజ్జృంభి తౌర్వానలజ్వాల,కొ
మనఁగ। బటు మహానటజటా,పటలవిస్ఫుటశేష ఫణిఫణామణిగణ,ప్ర
భలనంగ ॥ ౧౯౩ ॥ యామినీ కామినీహృద,యానురాగ । ముగను
మయాను చరుఁడాగి,గగనచత్వ । రమునఁ గుంకుమరేఖల,కొమరు
ర్చె । నమర ననఁదగె సంధ్యరాగముల గములు ॥ ౧౯౪ ॥ గీ ॥ ప
తమునఁ దన్ను గెల్వనే,ర్పరియటంచుఁ । బూనివచ్చెడు గట్టుని, లా
నికెదిరి । నిలిచె నోమరుఁడనఁగ ద,న్నీలదేహ । కఠిన కాంతుల వ
నుజీ, కటులు బలిసె ॥ ౧౯౫ ॥ గీ ॥ భువనములకంట నలుమగాఁ,బూ
నివేడ్క । విన్న కంచము గదియునా,వేళసాంధ్య । రాగదీపము నిల
పవి,చిత్రముగను । గాటుకయనంగ గటికచీ,కటులు పర్వె ॥ ౧౯౬
చ ॥ పరగ మరుంపు పెన్దొగ తు,పాకిని బుప్పొడి మందు తేఁటిగుం

దురువుగ మీఱఁగూరిచద,లోదవు గుంటగఁజేరి రుద్రుఁడన్ । హరిణము
నేయఁ గల్పవిరి,యందపు జానకి తాటఁగోపవ । హ్హారవులుచన్ మి
ణుంగురుల,నీతి నభస్థలినిండెఁ దారకల్॥ ౧౯౭ ॥ గీ ॥ వెలఁగుచును
ద్ధతిన్ సమయ,సింహకిశోరము వేడ్కమీఱఁగా। నలగఁగనాటవీ విలసి,
తాంధతమః పటలీభకుంభని । దళనమొనర్చి నల్లడల,రాజిలఁగా వె
దఁజల్లినట్టియు । జ్వలతర మౌక్తికావళుల, చందమునన్ బొడసూ
పెఁ దారకల్ ॥ ౧౯౮ ॥ మ ॥ ఆవటవృక్షసీమను స,మహాతలంబున
నిష్టగోష్ఠివి । ద్యావిభవప్రమోద మహి, తామిత వాక్పణితప్రసంగ
నా । నావిధరీతులన్ నిజను,నఃప్రియ సంగతు లుల్లసిల్లగాఁ । గేవల
మైత్రితో సుఖము, గీలొనఁగా శయనించె శర్వుఁడున్॥౧౯౯॥

—(*) చంద్రోదయవర్ణనము. (*)—

చ ॥ పరమ మునీంద్రులెల్లను ద,పక్రమ భూరి సమాధియోగ
ములొ । పరిగొని యోగగానిదుర,పట్టిక యాఁకటనున్న దేవతల్। నిరు
పమభోగసంస్థితుల నై,కొనఁ దూర్పునుభామ పంచునా । పరసపు
బోనపుట్టికన, చంద్రుఁడుదోచె సుధామరీచివై॥ ౨౦౦ ॥ సీ ॥ గగనా
టవీతార,కా మృగంబులనేలు కొనవచ్చు సింగంపుఁ,గొదమయనఁగ।ఘ
నతరయామినీ,కామినీ కర్ణైక విలసితరత్నకుం,డలమనంగ । సకల శ
కుంతసం,చయ భాసుర చకోర కులతపో యోగస,త్ఫలమనంగ। పూ
ర్వాచలప్రాంత,భూమితలోజ్జ్వల న్మంజుప్రవాళని,కుంజమనఁగ॥౨౦౧॥
నలఘుతరదీప్తి మండలం,బతిశయిల్లఁ । దనరఁగోకీ నికాయంబు,తల్లడి
ల్లఁ । గుముద వనసంతతులు చాలఁ,గొమరుమిగులఁ। జంద్రుఁడుద
యించెఁ గాంతిని,స్తంద్రుఁడగుచు ॥ ౨౦౨ ॥ క ॥ ఖరకర కిరణ స్ఫుర
ణన్ । బరితప్తం బైనజనము,పై వీవఁగనుం। దర రజనీకరమునఁదగు।
సురటియనన్ చంద్రుఁడలరె,చూపఱకెమ్మై॥ ౨౦౩ ॥ క ॥ ఇరులని మెడు

శైవాలో । త్కరములఁ బెనగొనిన ధవళ,కరసారనిసాం । కుర వి
భ్రమోజ్జ్వలామృత । సరసియనం గగనవీధి,చంద్రమండలరేఖ ॥ ౨౦౫॥
అట్టియెడ ॥

—(*) చంద్రాస్తమానవర్ణనము. (*)—

గీ ॥ అంధకవిరోధి చనఁ దమం,బడర బలిమిఁ । గలసితద్రాక్ష
యుగ్రత,గల్గనోడి । యోహటించెనో యల్లుడం,చూహతోడు । పడ
గఁబోయిన గతిఁనిశా,పతియు గ్రుంకె ॥ ౨౦౬ ॥

—(*) ప్రభాతకాలవర్ణనము. (*)—

గీ ॥ చంద్రుఁ డస్తమాన, సరణిని గైకొని। చక్కఁబోడిచివచ్చె,
దిక్కులందుఁ । బక్షి కలకలంబు,బలుపయియప్పుడు । భవుని పయన
మునకు,బటువుగాఁగ ॥ ౨౦౭ ॥ క ॥ రాతిరి గడచినయట్లు ప్ర । భా
తంబై మిగుల నమర,పతి దిశబ్రహ్మం । బై తెల్విబొదల సూర్యుఁడు ।
దోతేరఁగ నందరెలమి తో,మేల్కనుచున్ ॥ ౨౦౮ ॥ క ॥ కాలోచిత
కృత్యంబుల । హేలాగతి సల్పివచ్చి,యీశ్వరు మ్రోలన్ । లీలఁ జెలు
వొంద నిలిచిరి । శ్రీవెలయఁగ సురలు మునులు,సిద్ధులనంగన్॥ ౨౦౯॥
క ॥ తరువాతి కథా క్రమమది । నిరుపమవాగ్విమలవృత్తి,నేర్పొప్పఁ
గమా । కెఱిఁగింపుమనుచు నడిగినఁ । బరమోత్కర్షంబుగాఁగఁ,
బ్రౌఢిదలిర్పన్ ॥ ౨౧౦ ॥ శా ॥ దేవబ్రాహ్మణ భక్తియుక్తి ఘన బుద్ధి
ప్రాభవా కాంచన । గ్రావాధీశ్వర ధైర్యసార విలస,ద్గాంభీర్య పా
థోనిధీ । శైవేయ ప్రతిమానశౌర్యతర దే,శాధీశ కోటీర ర । త్నా
విర్భావ మహాప్రభాంఘ్రియుగ వి,ద్యాభోజ రాజేశ్వరా ॥ ౨౧౧ ॥
క ॥ విలసిత సద్గుణసాంద్రా। వెలుగోటి కుమారయాచ,విభుగర్భసు
ధా । జలరాశి పూర్ణచంద్రా । బలవద్రిపు గజమృగేంద్ర,భాగ్యసు
రేంద్రా ॥ ౨౧౨ ॥

మాలిని.

సవితృ సదృశతేజో,జాలనిత్యత్వశీలా । కవి వినుత చరిత్రా,
గాఢ సౌందర్యగాత్రా । భువన భరిత కీర్తీ,పుణ్యసా ద్గుణ్యమూర్తీ!
దివిజ తరుసమానా, దీన విద్వన్నిధానా ॥ ౨౧౩ ॥

గద్య.

ఇది శ్రీమ ద్దత్తాత్రేయ గురు చరణారవింద మకరందబిందు సం
దోహ నంది మాన సేందిందిర భద్రకాళీ వర ప్రసాదిత
కవితా చమత్కార కుమారయాచ నృప దత్త తిరు
జ్ఞ నామాంతర భాసుర రోసనూరి లింగనా మా
త్య పౌత్ర గంగన మంత్రి పుత్రీ కాశ్యప గోత్ర
పవిత్ర వజ్రకంకట విశంకటమతి వేంకటపతి
కవి ప్రణీతంబైన విష్ణుమాయా విలాసం
బను శృంగార ప్రబంధంబు నందుఁ
ప్ర థ మా శ్వా స ము
సంపూర్ణము.

శ్రీ ర స్తు.

శ్రీ విష్ణుమాయావిలాసము

ద్వితీయాశ్వాసము.

క॥ శ్రీగోసనూరి భూపతి। గౌరీశ దయానులబ్ధ,కామితఫలశృం
గార వెలుగోటికుల బం । గారేచ నృపాలచంద్ర,గమన మృగేంద్రా
౧॥ వ ॥ అవధరింపుము ॥ క ॥ దేవా జనమేజయ ధా । త్రీవల్లభ కర్ణ
ములకుఁ,డెందేపలుగా । శ్రీవాక్సుధారసము చూరఁ। గా వైశంప
ాయనుండు, ఘనముగఁ బలికెన్ ॥ ౩ ॥ ఇట్లు ॥ సీ ॥ ప్రాచీదిశాభామ
ఫాలభాగంబున దీపించు సిందూర,తిలకమనఁగఁ। దూరుపు కొండపై
గైరికస్థలమున నైరావతము పెట్టు,నడుగనంగఁ । బూర్వసముద్రంబు
పొంతసంభవమయ్యెఁ బొదలెడు పగడంపుఁ,బొదయనంగఁ । బరవే
శ్వరున కింద్రు,పంపున దేవతల్ గొనివచ్చు కెంపుల,గొడుగనంగ॥ ౪।
సూర్యుఁ డుదయింప నిబ్భంగి,సూలినిత్య । కర్మములుదీర్చి పైనంపు
టాతురమున । గౌరితోఁ గూడి ప్రమథసం,ఘములు సురలు । మా
నులును గూడి చనుదేర,మహిమమీర ॥ ౫ ॥ క ॥ అలబలముగాఁగ
దన్నున్ । గొలుచుచు వెనువెంట వేగఁ, గూడియు మునులున్ । గఁ
సురలు నడుమ మరివా । రల మన్నించుచును వేడ్క, రంజిల్లంగన్ ।
౬ ॥ క ॥ శ్రీ వైకుంఠ పురమునకుఁ । ద్రోవం జేకొనుచుఁ దగుని,రూఢి
ని గౌరి । దేవి యొడగూడ నిపుణము । గా వృషభా రూఢుఁడగుచు,
గమనోత్సుకతన్ ॥ ౭ ॥ గీ ॥ పొద్దుపొడుపున నవరత్న,భూరిరత్న
కాంతి కాంతంబుగాఁ బహు,కళలఁ దనరి । మిక్కుటంబుగ మెఱయంగ,
దిక్కులెల్ల । నాత్మ కత్యంత హర్షమై,యనువు మెరయ ॥ ౮ ॥ మ ।
అలకానాథు నిజాప్తణాదుల ననే, కాపూర్ణ వస్తుస్థితుల్ । కలితా

ట్టాలక వేశ్మ గోపుర సమ, గ్రశ్రీ సువర్ణోజ్జ్వలో । త్పల సౌగంధిక రత్నచిత్ర కమల, ప్రాచుర్య కాసారసీ । మలు శృంగారవను ల్విమాన ములు ధా, మ శ్రేణు లెల్లన్ వడిన్ ॥ ౯ ॥ క ॥ గిరినందనకవ్వాటతరు । వరసవిధ స్థలవిచిత్ర, వైఖరు లంతః । కరుణ తగఁజూపి చెప్పుచుఁ । గరమొప్పవహింప వేడ్క, కన్ బోవంగన్ ॥ ౧౦ ॥ శా ॥ యక్షాధీశ్వరుఁ డిష్టసౌష్ఠవసము, ద్యద్భక్తితోఁ గానుకల్ । నిక్షేపంబులు మున్నుగాఁగ నెదుటన్, నిండారఁగా నిల్పి ఫా । లాక్ష శ్రీపద పంకజంబులకు నెయ్యం బొప్పఁగా మ్రొక్కినన్ । బక్షంబైన కృపాకటాక్షమున సం, భావించి వీడ్కొల్పుచున్ ॥ ౧౧ ॥ గీ ॥ సరస కర్పూర కదళికా, ఖండ చైత్ర । రథ వనోద్యాన ములవిచి, త్రములు సర్వ । మంగళాస్పదముగ సర్వ, మంగళ కెఱిఁ । గించి పలుకుచు సకలేశుఁ, డంచితముగ ॥ ౧౨ ॥

—(*) శివుం డమరావతిం గనుట. (*)—

చ ॥ చనుచును ముందటన్ గనియె, సారసచక్ర సరోవరంబులన్ । ఘనఫల పుష్పపల్లవని, కాయ సురద్రు వనాళి వజ్ర కే । తన పరిఖాభిరామమణి, ధామములన్ గమనీయ రత్నశో । భనబహు సౌధ యూధముల, బంధుర సుందర మైతనర్పఁగన్ ॥ ౧౩ ॥ క ॥ గోపురమిట్టాల మందర । గోపుర నవరత్నఖచిత, కుట్టిమవిభవ । శ్రీపరమా నమరావతి । నాపరమేశ్వరుఁడు చూచి, యతి కుతుకమునన్ ॥ ౧౪ ॥

—* నందనవన వర్ణనము. *—

క ॥ నందనవన కల్పద్రుమ । బృందంబుల నీడఁ జనుచుఁ, బ్రియమెనయన్ బా । లేందుధరుఁడు హిమగిరిరా । ణ్ణందనకిట్లనియెఁ బ్రియము, నన్ హిత మొదవన్ ॥ ౧౫ ॥ ఉ ॥ చెంగలిచూపులన్ బ్రియము సె, ప్పఁగ మెప్పగుచున్న తమ్మితూం । డ్లంగొని ముకురాలం గొఱికి, డగ్గరియిచ్చు ప్రియాంగనావళిన్ । బొంగుచుఁ గౌఁగిలించుచు వి, నోదము మీ రమరాళ దంపతుల్ । గాంగ తరంగ డోలికలఁ, గామిని యూయ్యెల

లూఁగుఁగంటివే ॥ ౧౭ ॥ ఉ ॥ చన్నులు చక్రవాకములు, సైకత భూ
లము ల్పిఱుందులున్ । గన్నులు గండుమీనులు ము, ఖంబులు నీరజ బృం
ము లుర్కరుల్ । చెన్నగు తేఁటిగుంపులు వ, ళిత్రయ మూర్ములు గాఁ
జెజెరా । యన్నులొయారపున్ సరసు, లై తగి యొప్పట చూడు కో
మలీ ॥ ౧౮ ॥ వ ॥ అనియిట్లు ముక్కంటి గట్టురాపట్టి వాల్గంటిమిన్న
మిన్నగల దిట్టతనంబున తనముందటన్ బెట్టికొని పట్టు దప్పని పైనంబ
న కూర్కొని కొనియాడందగు క్రేవలఁ గేవలంబయిన తావులుఁగల త్రో
వలఁ గంపింపఁ బెంపైనకొమ్మల జొంపమ్ములందగు వనమ్ములమీరిన కీ
శారికా మయూరకుల సమాకుల రావమ్ముల కిమ్మైన ఫలదళ కుసుమ
విసర ఫలిత నానా లతావితాన నితాంత మాలతీ మాకంద బృంద కు
రువింద పిచుమంద జంబూ జంబీర నింబాశ్వత్థ కర్పూర కదళీ రసా
సాల తక్కోల తాల హింతాల వకుళ వంజుళ కురువక మరువక
న్మథ మధూక మంజుళ పుంజ రంజిత మరుసంతాన గురు తరాంతర
నర్గళ మార్గంబుల హేరాళ ధారాళ హేలావిలాస బంధురమదసింధుర
బులమాడ్కిన్ జనుచునను చుఁ ప్రియంబుననయంబున డెందంబున కాన
దంబు సందడింప నిందుమౌళితోడ వేడుక గులుకన్ బలుకు పలుకుల
ప్రింపు పలుకులం దొలుకు తీపు దళుకొత్తు తేనియల్ గులుకరించు భా
షించు కలభాషిణి మధురంబగు నరుణాధరం బారం దీరం బండి ని
ఉు దొండపండనుకొని యొండొంటిన్ గూడుక తండతండంబులై చు
చుఱుక్కునన్ గరువతనంబునన్ రాఁగని రాగనిమగ్నంబగు నల్క
లకన నక్కన్నె రాచిలుకల పిలుకలఁజే విదిర్చి పేర్చిన చేర్చిన మూదం
మదంబున నత్తరుణి, తరుణ కర పంకజంబు లరుణ కిసలయంబులని మె
వ నుల్లంబులు పల్లవింప వడి గడలుకొనఁ దొడిబడ నాహారంబుల గ
హారవాంఛలు పెనంగొన బెగ్గడిల్లకఁ బెల్లుగావచ్చు పిక నికరమ్ముల
కలభావమ్ములు ప్రియంబునఁ దెలియఁబల్కు ప్రియుని కులుకు పలుకు

కుఁ గలకలనగు చంద్రముఖి ముఖ మండలంబు చాంద్రోదయంబుగాఁ ద
లంచి కలంచిన మనంబుల ఘనంబుగ ముందుముందుగ విందు లారగిం
తుమను చందంబుల తెందేపలై ముప్పొంపు నప్పులన్ మూఁగి పండువె
న్నెల బువ్వ కడుపులనిండ మెక్కం గలిగెనని దవ్వులనున్నవారి దవ్వలం
బెట్టి క్రొవ్వారం దిట్టి వేగంబు నివ్వటిల్ల రండని కోరిక లీరికలెత్తం బిల్చి
డగ్గఱన్ మేనిమీఱం జేరి వెంట నంటివచ్చు చకోరికల సాకెకుంజూచు న
మ్మృగీదృశచూపుల దాపుల కోపుల యోపికల్ గల్గి చెవులురిక్కించి ని
క్కిచూచుచు భయభ్రాంతిచే నాటుదాటు లేడిగుంపులం గను వేడుక
కూడిన జాడలం దలయెత్తు నయ్యలివేణి కప్పుగుప్పు పెన్నెరిగొప్పు కొ
ప్పున నెప్పమరి మెప్పు చొప్పుప్పతిల్ల దిట్టపట్టంబుగాఁజుట్టిన కమ్మవాసన
ల విరుల సరులఁ గమ్మకొని దళమ్మగు తావులన్ దావలంబయిన గుణం
బుల గమకంబులుగాఁ దెలుపం బొలుపై గమ్మన నేతెంచు తెమ్మెర పి
న్నవాని మన్నెతనమ్ము బురుణించి ఘనమ్మగు నెమ్మలన్ గరుణించి యు
రువడించి ముదమ్ము బెరయ మదమ్ము నెరయ ఝుమ్ముఝుమ్మనన్ గ్రమ్మి
గ్రమ్మన నడతెంచు నెల తేటికులమ్ముల మొత్తమ్ము లమించు మించుల
మించు సురుములతోడి మేఘమ్ములను చాపలమ్ముల యొమ్మనఁ బురులువి
ప్పినటించు నెమ్మి గములం గాముకమ్ములం గాంచుచుఁ దత్త త్సరోవ
రంబుల వారిమీఱి బిసకాండంబులం బారి సమరి ఖండించి చంచుపుటమ్ము
ల దిటంబుగా కబళించ గళవళించు జాలపదంబులు వీకం గూకలిడు త
త్కలకలం బాలోకింపుచు॥ ౩౦ ॥ ఉ ॥ తమ్ముల యిమ్ములం దనుగ, త
మ్ముల నామ్ములనున్న తేఁటిమొ। త్తమ్ముల ఝంఝుమన్ మొరలు, దా
ర్కొని యుక్కలహంసనాదముల్ । గమ్మగఁ గమ్మ వాసనలు, గమ్మనఁ
దూటుచు వచ్చు వాతపో। తమ్ముల సోకులందు గుము, దమ్ముల హాయని
సేద దేరఁగన్ ॥ ౩౧ ॥ చ ॥ అటనట విశ్రమించుచు మహాతపమా త
తమైననోర్చుచ । కటిగల నూగఱమందు జన, కన్గొనిపలుకు [illegible]

రేఁడుమి। కుక్కుటముగ దొడ్డతెల్లగల,కూరిమి రెక్కల పక్కినెక్కియొ।
క్కట గలయంగ సుగ్రుడధి,కత్వరతఁ గమియింపుచుఁ జరపెఁ॥ ౩౨ ॥

— * శివుండు పాలసముద్రముం గనుట. * —

సీ॥ అటువలె వలిదిబ్బ, యల్లుండు వైకుంఠపురము చేరువగాఁ
గఁ,బోవుచుండి। యెలమితోఁ దనకును,దలపుష్ప ములవంగఁ జేసి ఘ
నజ్ఞుఁడై,చెన్నుమెఱసి। మినువాక మొదలగు, మేలైన యేఱుల గముల
కు మొదలను,క్రమముగాంచి। పదినూరు కన్నుల,బాబెక్కియాడెడు చ
క్కని గనిసము,త్సాహమెనసి ॥ ౩౩ ॥ దబ్బి పూనిబ్బరపుడబ్బు,బొబ్బి
మెకము। నుబ్బ సిబ్బెంపు వెలిమబ్బు, నబ్బురంబు। పసిడి బొజ్జయ్యన
డకైన,పక్కి నిక్క। గడలుద్రోయంగ గలుగుపా,లకడలిజూచి॥ ౩౪॥

— (*) శివుండు పార్వతితో క్షీరసముద్రాదిగత విశేషంబులు చూపి చెప్పుట. (*) —

సీ॥ గౌరితో నిట్లను,కాంత యల్లదె కంటె యనతి దూరమున
దు,గ్ధాంబురాశి। హరి యిల్లటపుటల్లుఁ,డమ్యోచు దనకను కరణి నుబ్బె
నోనాగ,ఘనతరంగ। గణములు మిన్నందఁ,గనుపట్టె నాదండ వెలిదీవి
గనుగొంటె,వేల్పులెల్లఁ। దన్ను మథించంగ,వెన్న దేలిననది పెనుదిబ్బ
వైచినట్లొనరె చూడు ॥ ౩౫ ॥ కాంత కనుగొనుమట్టె చెం,గటను మె
ట్ట। తమ్మివలెను వైకుంఠపు,రమ్ము వెలసెఁ। గోటకొమ్మల తమ్మిరేఁ,
కులుగనమరి। యున్నదనిచూపి మఱియున,య్యుగ్రుఁడనియె ॥ ౩౬ ॥
సీ॥ ఇందిందిరాలక,యిమ్మహా నగరంబు విభవంబు కలదెల్ల,వినుతి సే
య। నస్మదాదులకును,నాదిమ ఫణికిని కమల గర్భునకైన,క్రమము చి
క్క। దిందిరా రమణుని,మందిర ద్వార సీ మకురాజవీధియా, మాగఁ
మతివ। నారాయణుని పెద్ద,నగరి చేరువనదె మకరకేతనకాంతి,మలసి
మిగిలి ॥ ౩౭ ॥ గెంటకున్నది రసదాడి,వింటివాని। ఇల్లుచూచితె ముం
దర,నిందువదన। శారికాకీర కలకంఠ,చంచరీక। మోహన బలంబు

లెక్కసు, మోహరించి ॥ ౩౮ ॥ క ॥ ఉన్నట్టి చందమిప్పుడు । వెన్నుని పె
ను బ్రాపువలన, వెడవిలుతుండు బల్ । సన్నాహంబున నాపై । మున్ని
టితన సూడుదీర్ప, మొనయుట దోచెన్ ॥ ౩౯ ॥ వ ॥ అని యిట్లు పలు
కుచు ॥ మ ॥ రవిచంద్రాగ్ని విలోచన క్రమతశ్రీ, రంజిల్లగా నమ్మహా । శి
వుడయ్యార్యకు నేత్రపర్వముగ లక్ష్మీవల్లభో ద్యత్పురో । త్సవ శృం
గార కళావిలాసములు త, త్తద్వైఖరుల్ నందునం । దు వినోదంబు
లం జూచి చెప్పుచును సం, తోషాతిరేకంబునన్ ॥ ౪౦ ॥

...* శివుండు విరజానదిం గాంచుట. *...

సీ ॥ మందార మాకంద, సుందర వనబృంద సీమ సుగంధముల్,
ప్రేమించుబాలను । శీతలచ్ఛాయల, శివుండును శివయును సర్వసుపర్వులు,
సకల సిద్ధ । సాధ్యాదులును మును, స్సపరివారముగాగ జనిచని ముం
దట, గనిరి వేడ్క । నమృతంపుం దరగల, నలరుచుం గెందమ్మి తళుకుల కెం
పు చెంగలువ గములు ॥ ౪౧ ॥ దనరు నీలంపుం జేటిమొ, త్తముల బెర
సి । కలిత కలహంస జలవిహం, గముల కలక । లార్భటుల్ గల్గి ర
త్నము, యుప్రభాభి । రామ సోపానమై నవి, రజయనునది ॥ ౪౨ ॥ అల
ర మరియును నచ్చోన, వంతచామ । శ్రీవిలాసంబులైన స, రోవరము
లు । తమమలై సర్వ గరుడగం, ధర్వ దివిజ । యక్షముని సేవ్య భవ్యమై,
యతిశయిల్లి ॥ ౪౩ ॥ సీ ॥ అవిరళస్నాన సం, ధ్యాది క్రియాచార నిష్ఠా
వనీసురా, న్వితతటము । లతులిత భాగవ, తార్థ ప్రసంగవి స్ఫుట సు
ధీజనవచ, స్స్పందనములు । జలచర చక్రాంగ, సారంగ బకవిహం గమ
సంగతతరంగ, సముదయములు । ఫుల్లహల్లకసితాం, భోజకైరవచర
చ్చంచరీకారవ, సంకులములు ॥ ౪౪ ॥ కలితవిద్రుమ సోపాన, విలసిత
ములు । గరుడ గంధర్వ కిన్నర, ఖచర నికర । వినుతమానస కాసార,
ఘనవిలాస । రుచిర విభవంబులగు తత్స, రోవరములు ॥ ౪౫ ॥ మ ॥
కమలాబ్జ స్ఫుటచక్ర ధారణమునన్, గాంభీర్య శోభాయుతిన్ సుమన

స్తుత్య శివముఖోన్నతజన, స్తోమాహిరాద్వైభవ । క్రమరీయార్థిన్ ధ రణీసురాభినుత సౌ,కర్యాను భావంబునన్ । గమనీయంబగు శార్ఙ్గ పాణి కరణిన్, గాసారము హెచ్చుగాన్ ॥ ౪౬ ॥ గీ ॥ అట్టికాసార తీ రమై, యలరు విరజ । మహిమ మాద్యంతమును సర్వ,మంగళయగు । గౌరికేర్పడఁ బలుకుచుఁ, గాలకంఠుఁ । డా సమీపాంతరము జేరు, నవ సరమున ॥ ౪౭ ॥

—(*) నారదుండు శివునికంటె మున్న వైకుంఠంబునకరిగి హరిఁగనుట. (*)—

సీ ॥ అందనంతంబైన, హరిభక్తి పరులును బరమయోగీంద్రులు, భాగవతులు । నతులితవినయవిశ్రుతలీల చిత్తులై వేడ్కతో దినమున, విరజ స్రుంకి । సంధ్యజపంబులు, సలుపుచుఁ దమమనో భీష్టంబు లీడేరఁ, దుష్టిపొదల । ననుపమమణిభూష, ణాంబరాడంబరులై విష్ణు సేవింప, నలరుచుందు ॥ ౪౮ ॥ రటుల గావున నారదుం,డపుడు వేగ । నవ్వనము దాటి మును మున్న యవ్విరజను । నిత్యకర్మంబు లాగి దీర్చి, నిష్ఠ మెఱసి । హరిని సేవింప వైకుంఠ,పురముఁ జొచ్చి ॥ ౪౯ ॥ క ॥ కుడికేల మహతి కుడిమెడఁ । గడుసిడుకొని యెడమచేత, ఘనకుంచికనున్ దొడిబడ విసరుచు వలయము । గడలఁ గొనఁ దిరిగి కుప్పి,గంతులు గొనుచున్ ॥ ౫౦ ॥ క ॥ హరికడకు నరిగె మున్నగ । హరుఁడాత్మఫలము లపొంత,కరిగియు విరజన్ । సరసుల నన్నిటఁ గలయన్ । దిరిగి వలయు విధులు తాను, దీర్చి యంతన్ ॥ ౫౧ ॥

—(*) శివుండు వైకుంఠనగరంబు సొచ్చుట. (*)—

శా ॥ శ్రీవిశ్వేశుఁ డనంతభూషణుఁడు గౌ,రీదేవితోఁగూడి తా నావేళ న్విరజానదీ మహిమము,వ్యాపోట్ల సంధిల్లు త । చ్ఛ్రీవిస్ఫూర్తిన్ విశేషసంగతుల న,ర్థిన్ గౌరికిన్ జెప్పుచున్ । దేవోత్తంసుఁడు విష్ణుదే వపురమున్, ధీయుక్తితోఁ జొచ్చియున్ ॥ ౫౨ ॥ క ॥ నవరత్న ఖచిత

కాంచన । భవనంబులు సేయు గరుడ, పావన కుముదా । తు విజయ జ
య కుముదాది । ప్రవరుల కిరవైన మందిరములవి గనుచున్ ॥ ౫౩ ॥
క ॥ తోరణ బహులము లగుచును । దోరణములు వెలసి సర్వ, తోముఖ
భద్రా । గారముల నెరయు హరిపురి । గారవమునఁజొచ్చి చనుచు,
గారుడ రుచులన్ ॥ ౫౪ ॥ చ ॥ పరగు మణిప్రతానముల, బల్వగు కోట
లపెంపు రత్నసుం । దరతర గోపురంపుజిగి, దాల్చిన సౌధములున్న సొం
పు త । త్పరమతి నాకటన్ దెలియఁ, బద్మదళాక్షు పురంబదెల్లఁదా ।
నరయుచు హేమచిత్రభవ, నాంగణ సీమ లతిక్రమించుచున్ ॥ ౫౫ ॥
క ॥ హరిపెద్ద హజారముకడ । కరిగియువా హనముడిగ్గు, నభవునికట
మున్ । త్వరితగతి నారదుఁడు శుభ । కరమతి నటమున్నె వేగ, గమ
నస్ఫూర్తిన్ ॥ ౫౬ ॥ చ ॥ పరిఖలు కోటలున్ గడచి, బంకుల కావలివా
రి మీరి సుం । దర నవరత్న మందిరవి, తానములెల్ల నతిక్రమించిము ।
ప్పిరిగొను భక్తిఁ జక్రధరు, పెద్దహజారము చెంతఁజేరి శ్రీ । హరి కమ
లా సమేతుఁడయి, హాటకహర్మ్యముమీఁద వేడుకన్ ॥ ౫౭ ॥ గీ ॥ నృత్త
గీతవినోదము, ల్నెరయఁగనుచు । వినుచు నాకవంక నిందిర, వెలఁదిపిం
డు । రవ్వతనముల నూరిపెము, ల్నివ్వటిల్ల । మీరి దుగదచ్చి యిత్తిక, బా
రయనుచు ॥ ౫౮ ॥ శా ॥ జూదంబాడఁగ నాకవంక కొలువై, సుజ్ఞా
నలోకక్రమ । ప్రాదుర్భావవిదుండు నుండఁగని తా, త్పర్యంబు సంధి
ల్లఁద । త్పాదాంభోజయుగాభివందనమొన, ర్పన్ నారదున్ జూచి
ల । క్ష్మీదేవీ ప్రియవల్లభుండు కరుణా, శ్రీదోపఁగా నిట్లనున్ ॥ ౫౯ ॥

—※నారదుండు విష్ణుతో శివుండాడిన హెచ్చుమాటలనుడువుట.※—

సీ ॥ కూర్చుండుము నారద, గుణగణ్య త్రిభువన సంచార మాయాం
దుఁ, జాలభక్తి । గలవాఁడ వౌదుగా, గరళకంధరు సమ్ము ఖమున కెన్నం
డైనఁ, గడగినీవు । పోయినయడిగల, దాయేమి మాప్రసంగములందుఁ
గలవేని, కలిగినట్టి । గతులెల్ల దెలుపుమా, గౌరి మ్మాయక నా యంద

లి దనుచు యెట్లు,లనిన నపుడు ॥ ౬౦ ॥ దేవమాని తదాజ్ఞను,స్థితిగఁగ
రు । చుండి బహుసన్నుతులుచేసి,పుండరీక । నయన కైలాస మునను
డి,నయముమీర । వచ్చితిని నేను మీపద,ద్వయము గొలువ ॥ ౬౧ ॥ క
శంకరుఁడు సకలలోక శి । వంకరుఁ డఖిలంబు గొలువ,వైభవలీలన్
బొంకముగ నిండు గొలువై। సంకీర్ణంబుగను నుండు,సమయమున
దున్ ॥ ౬౨ ॥ సీ ॥ చని యయ్యుమామహే,శ్వరుల సందర్శించి య
న్నశ్రీకంఠుఁడు,నన్నుఁజూచి । బిసరుహాక్షుఁడు సుధా,రస మనిమిష
కుఁ బెట్టిన విధమెట్లు,బట్టుగిట్టి । దనుజులు కలహింపఁ,జనకనివ్వారప
బలహీనులైయున్న,భంగియేమి । కతమున నయ్యెఁద,త్క్రమ మెఱిం
నఁజెప్పు మనిననప్పరమేశ్వ,రునకు నేను॥ ౬౩ ॥ విన్నవింపంగఁ దలఁ
స,విస్తరముగఁ । దోయజాక్షుఁడు హరిముకుం,దుఁడు సమస్త । ల
క మోహనుఁ డాసురా,నీకములకు । నమృతమీయంగ శ్రీరూప,మధి
రించె ॥ ౬౪ ॥ మ ॥ తన శృంగారముఁజూచి దానవులుచి,త్తభ్రాంతి
జెందంగనూ । తనసౌందర్య వయోవిలాస రతికాం,తారత్న మాటః
సుధా । శనులై రెల్ల సురల్ తదాకృతిగనన్,సర్వేశమీరైననున్ ।
నవిలాకని యుపద్రవంబులను నా,నాచిక్కులన్ బొందరే ॥ ౬౫ ॥ క
మీరెంతవారు హరిశ్వం । గారశ్రీవిధముకన్న,గవ కడ్డపడన్ । మారు
విరిగువియలప । ల్గాగున్ మొత్తబడకుండు,మహిమ దనర్పన్ ॥ ౬౬
క ॥ అనవిని కోపము గదురఁగ। ననుగినిసిసభన్ననుంద్ర,ణప్రాయత
జు । లరనవాడె వింటిరేమని । వనితను హరిఁజూచివిరతి,వదలుదు
నుచున్ ॥ ౬౭ ॥ అని ॥ క ॥ ననవిల్తు గొంగపలుకన్ । మొనసిన చిం
నవ్వ గౌరి,ముఖపద్మమునన్ । గని శివుఁడును బ్రమథులతో। ననుఁజ
ఫుచుఁ దనమహాగు,ణ ప్రకటముగాన్ ॥ ౬౮ ॥ మ ॥ అవిచారుండయిన
విపాశనుని మా, యాభేద్య నత్యంతదు । ర్భవదూరున్ మరి మృత
సంహారుసిబ,ల్పాపహున్ సర్వమా। భువనాతీతు నమేయు నీశ్వ

జగత్పూర్ణున్ మహాదేవుని | శివుని జుల్కగనిట్లు పలికిన సురశ్రేష్ఠ శిక్ష సేయందగున్ ॥ ౮౯ ॥ మ ॥ అనినన్ భృంగి రిటాదులాపత్రిమధులు, ద్యత్క్రోధులై వేగమే | ననుబట్టంగ గడంగునప్పుడ ననున్ నంబైన కన్ సన్న వా | రినివారించి హిమాచలంబునను గా, రీయుక్తసన్ జాలంబ్రా | థనగావించిన జక్రమిచ్చి జగదధ్యక్షత్వముం జేసియున్ ॥ ౭౦ ॥ ఉ ॥ మాయలు మంత్రము ల్పకల, మంత్రము లందుల తంత్రముల్ మహా | మాయల నస్త్రశస్త్రములు, పాటవము చూటియు నేర్పరించి దై | తేయుల సంహరింప దగు, ధీయుతుఁ జేసితి నేని నాతఁడున్ | శ్రీయయినన్ భ్రమింతునని, చెప్పెదవీవు వివేకసారమే॥ ౭౧ ॥ క ॥ నిను నెఱుఁగ వెదిరి నెఱుఁగవు | వినుమీ నీవగణమెల్ల, విధములఁ జెఱతున్। జను లెఱుఁగ విష్ణుమాయా | వని తాత్వముఁజూచి విరతి, వలఁతిగనగుచున్ ॥ ౭౨ ॥ చ॥ పరువడి నప్డు నావిరతి, భావము నీవు సు సర్వమైనయీ | సురలు మునీంద్రులున్ దెలియఁ, జూచెద రెంతయు వింతగాఁగను | త్తరమిది నీవు పల్కనకుఁ, దక్కమికన్ వెడమాట లీవు ము | స్నైరుగక నాడుటన్ మరిస, హించితి మించగ నాడకీవిఁకన్॥

— ✻హరిహరులకుఁ గలహంబుగల్గు మాటలు నారదుం డాడుట.✻ —

ఉ ॥ మంచిది మోహినీ యువతి, మాధవుఁగన్మను చూడవచ్చెదన్ | బంచశరుండు నన్ గెలుచు, భంగి యొనర్పుము వేగ పొమ్మనీ | వంచితలీలతో హరిమ, హత్త్వ మెఱింగినవాఁడ వాటచేఁ। గాంచెదనమ్మ మత్తరిజ, గద్విదితంబగుఁ దారతమ్యమున్ ॥ ౭౪ ॥ చ ॥ అరయక నీవ్రన న్నుభువ, నాధికుఁ జుల్కగ నాడితాగదా | మరవక పొమ్ము నీమది, రమాపతి వేగమె మోహనాకృతి | స్థిర తరుణిన్ స్థితిన్ దగివి, శేషత నన్ బ్రమయించినన్ గదా | నిరుపమ సత్యశీలుఁడవు; నీవు మునీశ్వర వేయునేటికిన్ ॥ ౭౫ ॥

—* శివుండు వచ్చుచున్నాఁడని విష్ణుతో నారదుండు నుడువుట. *—

క ॥ అనినన్నుఁ గినిసి శివుఁడొ । య్యన నా శ్రీగౌరి వలవ, దనినన్ వినకా । వనితామణితో నిటకుం । జనుదెంచె సమస్తమౌని, జనపరివృతుఁడై ॥ ౨౬ ॥ క ॥ తనయులు ప్రమథులు దిక్పతు । లనిమిషు లర దేరవచ్చె, నాగడ పరుషన్ । నినునినునంగనగమ్మని । తనదైన విర లోక, తత్తిఁ కెఱిఁగింపన్ ॥ ౨౭ ॥ క ॥ అనునంత ద్వారపాలకు । లనఘ పరా కబ్జనాభ, హరుఁడిదె చనుదెం । చినవాఁడు హజారముకడ । క తెల్పఁగ నెదురుకొనుట, కై శ్రీహరియున్ ॥ ౨౮ ॥

—(*) విష్ణువు శివు నెదుర్కొనుట. (*)—

సీ ॥ మోదంబుతో లేచి, మేదినీ రమణియు మఱువులందీయర మాధవధూటి । వలకేలు భుజముపై, నలవడ గ్రహియించి దాస దాసీ జనుల్, తరుచుగొల్వ । కుముద విష్వక్సేన, కుముదాక్షులొకట హో చ్చరికలు సలుపంగ, చక్రగదలి । యందందఁ దగువార, లలబల మొదుకు చు నుపచారములఁ జేయు, నుచితలీల ॥ ౨౯ ॥ బంగరరిగెల నీడ సం, భ్రమముతోడ । వచ్చునటమున్నె శివుఁడుత, ద్వారసీమ । ప్రమథపరివృతుఁడగుచుఁబా, ర్వతిని గూడి । యచటి మొగసాల గడచి నె, య్యముఁ లిర్పు ॥ ౩౦ ॥ క ॥ అరుదెంచు నంతలోన । ట్లరుదెంచుచు నెదురుఁడ సి, హరి కరమర్థిన్ । గిరిసుతఁ బూజింపఁగనిం । డిర పొఁదొనరం సమ్మతిని బుచ్చితెగన్ ॥ ౩౧ ॥ చ ॥ పరమమునీంద్రులున్ బరమ, భా వతు ల్నిజభక్తకోటుల । గ్గరుడుఁ డనంతుఁడున్ మొదలు, గాఁగలవా తోడనప్పుడ । ట్లరిగి యెదుర్కొనెన్ శివు, మహాముదమొప్పఁగఁ గాఁ లించెనా । హరు పరిరంభణ ప్రకట, మహిమముగా మునుదాను గా చియున్ ॥ ౩౨ ॥ క ॥ నీలాచలరాజము స । త్కైలాస నగంబు గ యు, గావచ్చె నెడన్ । శ్రీలలనేశుఁడు హరియున్ । శూలాయుధుఁ

వృషు గదిసి, శుభకరమతులై ॥ ౮౩ ॥ గీ ॥ పరమ సంప్రీతిఁ బొదలిర, ప్ప ట్టునందు । కలిమి గుబ్బెతగుబ్బల, నలరుకమ్మ। కస్తురి విలాసవాసనల్, గలిగి వెలయు । వెడఁదయురమున శ్రీహరి, వేడ్కనిట్లు ॥ ౮౪ ॥ మ॥ హసునిండారఁగ గౌఁగిలించి కడును, దృఢభక్తితో మ్రొక్కినన్। సురనాథాంబుజ సంభవాదులముని, స్తోమంబులన్ సత్కృపా । కరదృష్టిన్ వెలయంగ జూచె రమచే, గౌరీమహాదేవిక । హారతిన్ బూజలుచాలస ల్పరమణీ, సుప్రక్రియన్ గూర్చియున్ ॥ ౮౫ ॥ చ ॥ ఇటుల పురాణదంపతుల, నింపలరన్ సమయోచితక్రియా । ఘటన లమించు పూజనల, గౌరవమున్ మెఱయంగఁజేసియు । తకటబహు వాద్యరావవిత, త స్తుతిపాఠక వందిమాగధా । ర్భటము గ్రంజెసంగబహు, భంగిగ వేడుకలుప్పతిల్లఁగన్ ॥ ౮౬ ॥ సీ ॥ బంగారుచాలుకం, బములను మణిహేమ శిఖరకుంభములఁ, జెన్ను మెఱసి । గరుడకేతనమహో, త్కటమయి జిగిమించు తళుకుటద్దంపుగో, డల దనరిన । పెనుపొందు నవరత్న, పీఠంబులవహించి గచ్చుటరుగుల ముద్దు, కల్మిఁబెరసి । ఘనతరంబగు మేలు, కట్ల రంగుచెలంగి కుసుమతల్పంబుల, కొమరు మిగిలి॥ ౮౭ ॥

—(*) శివుండు హరి సభాస్థానంబుఁజేరుట. (*)—

కలితమగు ధూపవాసన, గ్గలసికమ్మ । విరుల ఘుమఘుమంబగు పట్టి, విశతఁజని । వాసమునకా భవునిగొని, వాసవాబ్జ । భవముఖాదులు వెంటవెంట, బలసి నడువ ॥ ౮౮ ॥ సీ ॥ సముచిత గతిఁదదా, స్థానమంటపముప్ర వేశించి యుండఱ, వేరువేర । నహాసనముల సు, ఖాసీనులైయుండ నియమించి తాను, నిజసమంచి । తాసనంబున నుండి, యప్సర స్త్రీసతతి యాటలుపాటలు, నభినయములు । భాగవతప్రముఖుల, ఫణితులబ్జాసన శతమఖ కిన్నర, సాధ్య సిద్ధ ॥ ౮౯ ॥ గరుడ గంధర్వ గణములు, కానకలొసఁగి । విన్నపము సేయు మనువులు, వినుచుమనుసు । మన్ననలుగల్గి శ్రీహరి, యున్నతరిని ॥ ౯౦ ॥

— * హరి హర సంభాషణ. * —

ఉ ॥ తద్దయుఁ దానవచ్చిన విధంబది మున్నె యెఱుంగు జాణ
తోఁ । బ్రొద్దు మెఱుంగునుఁ గడకు,బొమ్మనుపుట్టము గల్గువానితో
నొద్దిక మాటలాడుటకు, నూహదలిర్ప సభాస్థలంబు పెన్ । గద్దుడు
గంగచేసయిఁగ,సల్పి సమున్నతి నప్పుడెంతయున్ ॥ ౯౧ ॥ క ॥ శంకరుఁ
డభిముఖుఁడైయా । పంకజనేత్రునకు మృదుల,పద్ధతినను ని । శ్శంకుఁ
డయి నారదుఁడునను । గొంకక నిందించె నిండు,గొలువున నిన్నన్ ॥
౯౨ ॥ క ॥ దానవకోట్ల భ్రమింపఁగ । మానినివై వట్టిసీధు,మతకరిమా
యల్ । నేను గనినంత మరులను । బూనుచుఁ బ్రాకృతునిలీల,బుద్ధి చ
లింపన్ ॥ ౯౩ ॥ క ॥ జ్ఞానముచెడి భువనాధిక । మానంబుడివోవమ
రుసు,మక్రమ శరసం । తానములఁ బీడితుఁడనై । నేనిను బతిమాలు
దునట,నీరజనాభా ॥ ౯౪ ॥

— * మోహినీరూపంబు శివుండు చూడఁగోరి విష్ణునడుగుట. * —

గ ॥ నావైరాగ్యం బతనికి । నీవిశ్వంబునకుఁ దెలుప, నెంచిన
మతితో । నేవచ్చితి నిటకున్ని । స్త్రీవిధమరయఁగనిప్పుడు,సిద్ధము గాఁ
గన్ ॥ ౯౫ ॥ చ ॥ మొనయుము నాఁటినీభువన, మోహన భామిని రూ
పమిప్పుడే । కనుఁగొనవేడ్క యయ్యెడిని,గంజభవాదుల కద్భుతంబు
గా । నినుఁగని నేవిరక్తమతి,నిల్చెద నారదమౌని చిన్నవో । యున మ
దితోడ సిగ్గుపడ,నీయెడనో దశరూప ధారణా ॥ ౯౬ ॥ చ ॥ మరుని జ
యించి మృత్యువుప్రప,మత్తవిధం బుడిగించి లోకభీ । కర గరళంబుమ్రింఁ
గి మురఘస్మర నీవెసుగన్ జగత్ప్రసిద్ధినేఁ । బరగిన నన్నొకం డనుట,
పాడియె కామినిగన్ను వేగమే । గురుకొని తళ్కు నీకులుకు, గుబ్బలు
నిక్కఁగఁ జూచి మెచ్చెదన్ ॥ ౯౭ ॥ గీ ॥ అనిన మందస్మితాననుఁ,డగు
చుమదిని । బుండరీకాక్షుఁ డనుమాట,పొలుపుదక్క । యరుణ కమ
లాక్షుఁ డనునట్టి,పేరపుగఁగ । నెలమిఁ దనలో వితర్కించె,నిట్టులన

చు ॥ గా ॥ క ॥ నారదుఁడు లోకసామి తె । గారూఢిఁ బలికినంత, గనలొందంగాఁ । గారణము తనకు నేమిటి । నేరంబిది మది విచార, ణీయము వలదే ॥ గా ॥ తే ॥ ఆవిలాసిని రూపుమీ, రమరఁగనిన । బ్రమయుదురటన్న మాటమా, త్రమునకలిగి । కోపగించిన నది తన, కొదవగాదె । తలఁప సర్వజ్ఞుఁడను పేరు, గలుగుచోట ॥ ౧౦౦ ॥ అనియిట్లు ॥ శ్రీ నిత్యాత్మకుఁ డంతరంగమునన్, జింతించి రౌద్రాకృతిన్ । గానందేమియుఁ దాకుతప్పితఁడహం, కారాత్ముఁ డెల్లప్పుడున్ । గానీయిప్పుడు మంచిమాటలవిప, ల్కన్ ధిక్కరించెన్ వగల్ । బూనన్ వెన్కను జూతమీతనిఘనం, బున్ బెంపు సొంపారగన్ ॥ ౧౦౧ ॥

—(*) శివునితో విష్ణుండు మోహినీరూపంబు తమరు చూడవలదనుట. (*)—

చ ॥ అనిమది చింతచేసి త్రిపు, రాంతకుఁ జూచి మురారిపల్కె నె । మ్మనమున వేడ్కఁగూడ జను, మానముతో నను జూడవచ్చిద । ర్శనమొగిఁ బల్చనాక్రియల, చక్కటి గల్గినయట్టి పట్టియా । పకిటు సొచ్చినంత నగు, బాటుబు మాటలు వేయునేటికిన్ ॥ ౧౦౨ ॥ క ॥ నాదగు వనితారూపము । మోదముతో నీకుఁజూడ, ముచ్చటగలుగన్ । వాదింప వలవదిఁక మ । ర్యాదం జను మిప్పుడు చూడ, నగుఁదశైలైనాన్ ॥ ౧౦౩ ॥ క ॥ ఇంకొకవేళను నస్మ । త్పంకజనయ నావిలాస, పరిమాకృతిని । శ్శంకుఁడవై కనిమెదుశివ । శంకర శైలేంద్ర చాప, సర్వజ్ఞహరా ॥ ౧౦౪ ॥ క ॥ నాయింటికి విచ్చేయుట । శ్రేయస్కరమయ్యె నిన్ను, సేవించితిల । క్ష్మీయుతుఁడ నగుచు నీవున్ । హాయిగనీ యింటికరుగు, మని హరి పల్కెన్ ॥ ౧౦౫ ॥ ఉ ॥ ఇందుధరుండు విష్ణునకు, నిట్లను నూరక మాయమాటలన్ । బొదిలిఁబెట్టగాఁ దగదు, పంకజనాభ యొయారి యాడురూ । పందముగాఁగ నాయెదుట, నైయిపు డేమొగి నిల్పు చూచెదన్ । బొందుగ నీడుచిన్నెలగు, పొలక చాలక పెక్కుమా

టలన్ ॥ ౧౦౬ ॥ క ॥ అనికినరుఁ గాఁడమి శివుఁడనఁ । గను ప్రమథులు భృంగిరిటులు,కడుఁ గ్రూరముగా । వినవింతలగు దురుక్తులు । గొనకొని పలుకన్ సహించు,కొని శ్రీహరియున్ ॥ ౧౦౭ ॥ మ ॥ ప్రమదాకారముఁబూని తేఁపితని గర్వక్రౌర్యముల్ వాయఁగా। భ్రమఁబొందింపక యుంటినేని ప్రమథుల్పాపాత్ములై రేగి దే । వమునిన్ సంకట పెట్టకుందురె మనో, వాక్కాయ కర్మంబులన్ । విమతుల్ శ్రీపతి మత్సరస్థులనియు,విష్ణుండు పల్కెన్ శివున్ ॥ ౧౦౮ ॥ ఉ ॥ మాన్యుఁడ వంచు నిన్నుఁ బలు,మారు నుతింపుచు నుండలేల నా । మాన్యముగా వచింతు నను,మానమొకింతయు లేక నీకునున్ । దైన్యము దెచ్చుపద్దు వినఁ,దల్పవా మంచిది భాగ్యమాయె నిం । కన్యవిచారమేల తను,మాయయుద్ధపు కార్యమె చక్కనయ్యెడున్ ॥ ౧౦౯ ॥ క ॥ అనిబయలు మెరయఁ బలికిన । వనజాక్షుని పలుకులకును,వనజభవాదుల్ । మనమున నట్లని తలఁచిరి । ఘనులీ హరిహరులు మతుల,గతులెట్లగునో ॥ ౧౧౦ ॥ క ॥ హరిమాయదగిలి భ్రాంతిన్ । హరుఁడా సర్వజ్ఞు మహిమ,లారఁడి బోవన్ । మరుబాములను దలంకునొ । పరమవిరక్తిన్ బ్రతిష్ఠ,పరుఁడౌనొకదా॥ ౧౧౧ ॥ క ॥ అనికొందరనిరి వీరల । ఘనతరబహుమాయలెట్లు,గనఁగా వశమా । మనకిపుడు తనకు దానే । కనఁబడునిటమీఁదఁ జూడ,గలమది యెల్లన్ ॥ ౧౧౨ ॥

— * విష్ణుండు మోహినియై శివునికి గన్పట్టుట. * —

చ ॥ తమకఁగనేల యుంచునుము,దంబెద నిండఁగ నుండు నయ్యెడన్ । గమలదళాయతాక్షునిమొ,గంబునఁ దిన్నని నవ్వొలర్చిన। న్గమకముకల్గి పేరెములు,గైకొని పారఁగ వేళయుంచునా । సుమశరుఁడు గుఱ్ఱఁడై యడరి,శూరతఁ జూపఁగఁ బ్రాభవంబునన్ ॥ ౧౧౩ ॥ సీ ॥ ఆసభనున్నవా,రతిచంచలాత్ములై యందరు మిగులమో,హముల బ్రమయఁ । జనువఁబోయినతొల్పి,చదువుల కటమున్నె దాటకుమదనశా,స్త్రంబుదో

ప। నఖిలజ్ఞు లగువారి,కైన నెరుకచెడి ముక్తి కాంతామణి, మోము
వంప। మందహాసాననా,నందుఁడై హరియోగ మాయనాకర్షింపఁ,
జేయనపుడె ॥ ౧౧౪ ॥ గుబ్బ తిలవాసనలతోడి,గుబ్బలాడి। తనముద
గుదారి గలనెర,తనముమీరి। తర్పితానంగ మోహనా,స్త్రంబనంగ।
నిగుడి శివు బ్రోల నెలఁతయై,నిల్చి పొలిచి ॥ ౧౧౫ ॥ సీ ॥ శ్రీవత్స లక్ష్మం
బు,చెలఁగి కొప్పున నుప్పతిల్లంగఁ గౌస్తుభ,దీప్తిమోవి। కడనిల్వ శా
ర్ఙ్గాంబు,కడిఁదిక న్బొమలందు చెలువందఁ గాంచన,చేలమెరుగు। తను
వునఁ బ్రకటింపఁ,దగు పాంచజన్యంబు సొగసు కంఠమునందుఁ, జొప్ప
డంగఁ। జక్రమహత్త్వంబు,జఘనసీమ నటింప మీనావతారమై,మెరయు
కన్ను ॥ ౧౧౬ ॥ గవయు మీగాళ్ళు తామేటి,గతులు గుల్క। వెన్నుఁ
డను తెల్వి గనఁడాయె,విష్ణుమాయ। బ్రకటమయిడాయ తనమహా,ప్రతి
భ వాయ। నజ్ఞుఁడైయిట్లు శివుఁడుస,ర్వజ్ఞుఁడయ్యు॥ ౧౧౭ ॥ సీ ॥ ఘం
టల మొలనూలి,ఘణఘణల్ పాదనూ పురముల రవళితోఁ,బూనికలయు।
పైఠాణి చెరఁగులో,పలితోడల్వలి పెంపుఁ జెంగావి పావడ,రంగుగాగ।
మొగమున కెగయుచ,న్నోనలపై నరుణోష్ఠ సుద్యుతి కుంకుమ,సుంకుజే
య। పదియారు వన్నెయుఁ,బసిడి మట్టెలడాలు చలువకుచ్చుల కంచు,
జరతజూప ॥ ౧౧౮ ॥ నడబెడంగైన కంచలు,కడుముదమున। విడువకె
ప్పుడు కాళ్ళను,కెళ్ళఁబెనఁగ। మరునికైనను దనసొంపు,మరులముంప।
కొమ్మయైయొప్పి యొప్పుల,కుప్పయగుచు ॥ ౧౧౯ ॥ సీ ॥ నెరిగొప్ప వి
రుల పై,బరిమళంబులు దేఁటి గుంపుల విందుకై,కోరిపిలువ। ముంగు
రుల్ గ్రమ్మిన,మురిపెంపు నదురల్లి కటిమబ్బులోఁ జంద్ర,కళను నవ్వ।
మకరికా పత్రముల్,మదనాంక మగుచున్న మకర కేతన కాంతి,మరుపొన
ర్ప। మొగము రాజున,కొగి నేత్ర లలితకై రవముల జిగిచామ, రము
లుగాఁగ॥ ౧౨౦ ॥ గలికి నిడువాలు గన్నుల,కైపుకొలువు। వారలకువి
రి తూపుల,వానగాఁగఁ। గళకు వజ్రంపు కమ్మల,తళుకుచెకుట। ఉద్దముల

మెఱుంగు బెళుకయి, ముద్దుమిగుల ॥ ౧౨౧ ॥ సీ ॥ నెరినీటు గంద క్రొ,
న్నెల నామము బెడంగు మొగమున కెగయుచ, న్మొనలరంగు । సొంపైన
కెంపుచే, ర్చుకఱ నిక్కు మెఱుంగు పంజులకమ్మల, ప్రభ వెలుంగు । గండ
స్థలంబులఁ, గాంతులీనఁగ బొంగు కలిగిన ముక్కుముం, గరతెరంగు । నా
ణెము త్రైపు కుత, కంటుచెల్వు చెలఁగు పెడకడమృగనాభి, పేలిభంగు ॥
౧౨౨ ॥ అమర శృంగార మోహిని, యైనమంజు । వాణి పూఁబోణి నలి
వేణి, వనజపాణి । సైకతశ్రోణి గజభ్రమ, ల్సందుకొనఁగ । నెరుకలెల్లను
నుడివోవ, నెల్లవారు ॥ ౧౨౩ ॥ చ ॥ కులుకు నొయారమూ రజము, కూ
రిమిమాటల నీటుపాయముల్ । గలకల నవ్వుచెల్వమును, గర్వపు మేని
మెరుంగు రంగుచి । న్నెలువల పంద చందముల, నిగ్గునొకాటపు సిగ్గు జ
గ్గుతోఁ । గలికితనంబునన్ సభకుఁ, గానఁబడన్ దమకంబు పెంపునన్ ॥
౧౨౪ ॥ సీ ॥ కొమ్మ గాదిది పైడి, బొమ్మని యొకకొంద రనబొమ్మ గాది
ది, యల్లమెరుగు । ప్రోవన్న కొందరు, బారిమెరుంగుల ప్రోవు గాదిది చం
ద్రునిని, కళయటంచు । కనికొందరన చంద్ర, కళయుఁగాదిది రతి చేసున్న
మల్లెపూ, చెండు తెలియు । నౌనని మరికొంద, రన మల్లెపూచెండు గా
దిది మరునిచూ, కట్టుపు మోహ ॥ ౧౨౫ ॥ నాస్త్రమని కొందరననిట్టు,
లనువు సెఱసి । సమధికంబైన తేజమ్వా, నమున సెరసి । వెలయు నామో
హనాంగిచె, ల్వఁ గఁజూచి । కోర్కుఁ లెదనిండ సభగనుం, గొనుచునుండ ॥
౧౨౬ ॥ మదకుంభి కుంభదేశము । వదలక దిగజారు మదము, వైఖరిద
గియూ । సుదతి కుచకుంభ యుగళా । స్పదమైయారొదవె రుచిర, సంప
త్కరమై ॥ ౧౨౭ ॥

— (*) ప్రమథులు మోహినిఁజూచి వలచుట. (*) —

క ॥ తగనిటుల భువనమోహన । మగు రూపున విభ్రమింప,
నందరు నానా । వగలన్ మరుబాములచేఁ । బొగలఁగన వ్వేళఁ బ్రమథ,
పుంజంబెల్లన్ ॥ ౧౨౮ ॥ చ ॥ తమతమ ప్రజ్ఞలన్నియును, దప్పఁగ ధైర్య

ము క్రౌర్యముల్చేడక । గమకమడంగఁ దెల్పి దోలఁ, గన్పహూ మోహా
ము సంఘటిల్లఁగా। భ్రమతరుచైతమింగోలుపఁ, బల్మరు వెఱ్ఱితనంబు తే
ప్పడక । సుమశర తాడనంబులను, స్రుక్కి సభాసదులెల్ల నవ్వగ ॥
౧౨౯॥సీ ॥ ప్రమథుఁ డొక్కండొక్క, ప్రమథుఁ దద్భామగా భావించి
గడ్డంబు, పట్టితివియు । భ్రమగొని యొకరుద్ర, భటుఁడొక్క శివదూతఁ
గాంతగాఁగనుఁగొని, కౌఁగిలించు। మరియొక్క శైవుండు, మామహేశ్వ
రుసేవ కుని బడంతిగనెంచి, వెనగఁబోవు । భవు భృత్యుఁడొక్కండు,
పసిడి కంబపు బొమ్మఁ గొమ్మని ముద్దాడుఁ, గోర్కెమెరయఁ॥ ౧౩౦ ॥
బట్టి యిటువంటి భంగుల, బెట్టివిష్ణు । యోగ మాయ విలాసము, య్యవి
వస్థమైన । కారణంబున నప్పుడ, క్కజముగాగ । విరహి సివమెత్తి తెలి
యుక, వెనుకముందు ॥ ౧౩౧ ॥

—❊ శివుండు మోహినింజూచి మరులొన్నుట. ❊—

క ॥ మరుచిలుక పఠాణియనా । నారవుక శృంగారతయును,
నొప్పగు సొగసుక । గఱదల పొంకము మురిపెపు । నెరతనము న్బింక
మపుడు, నేత్రగతంబై ॥ ౧౩౨ ॥ చ ॥ చురచుర గాడగా నతివ, చూపుల
నన్దగు మోహనాస్త్రముల్ । కరకరి కోటిమన్మథు, లఖండ పరాక్రమ
శీలఁజేసిన । ఝ్లురువగు గుండె ఝల్లనగ, నొక్కట బాయగ ధైర్యమెల్ల
ద । త్తరమునఁ దానువచ్చినవి, ధంబెద గానని చిత్తవంతతోఁ॥ ౧౩౩॥
చ ॥ అనుపమశీలి శూలితన, కైన వివేకము జ్ఞానముఁ ఘనం । బును బ
హు శౌర్యసారము ప్ర, భుత్వము తత్త్వము తెల్వి గోల్పడన్। మనసిజ
బాణభిన్నతర, మానసుఁడై తనలోన వాను న । వ్వఁత విలాస వైఖరు
లు, వర్ణనజేసెను బెక్కుభంగులన్ ॥ ౧౩౪ ॥ శా ॥ నారీరత్నముఁ లె
జగమ్ములను నెన్నక జక్కగా వింటిఁ గ । న్నారఁ గన్గొని యున్న
వాఁడఁగదయో, యబ్జాక్షి యొయ్యారమ।య్యారే యేజవరాండ్రకు న్గలు
గగా, దారార యీయింతియ । య్యారే లక్షవరాలు సేయు నిపుడా,
హాయోహా లింకేటికిన్ ॥ ౧౩౫ ॥ గీ ॥ చాఁగురె విలాస మజ్జరే, చక్క

దనము । మాయురే యారజంబుని, మానవతికి । నెవ్వఁడోపతి చెప్పెదే
మొ, యెచటనుండి । యిటకువచ్చెనో ప్రేమన, న్నేలుకొనదో॥ ౧౩౬ ॥
సీ ॥ చిమ్మ చీఁకటియొప్పుఁ, జిలుకు తుమ్మెదకప్పు గప్పునీజవరాలి, గొప్ప
కొప్పు । మంచిదామరగోము, మించువె న్నెలగము నాముకోనౌనునీ,
లేమమోము । కమ్మ బంగరునిక్క, చిమ్మనద్దపుటెక్క హౌక్కగాని
క్కనీ, యతివచెక్క । లగును చక్కరదీవి, చిగురులై యెలమావి తీవి
నైమె యాతన్వి, కావిమోవి ॥ ౧౩౭ ॥ గట్టుపోడిమిగను గను, పట్టుదీని ।
చన్నుకట్టునఁ దమిబుట్టు, నెన్నవన్నె । గన్న నీచిన్నె లాడిచ, క్కనగు మే
ని । మించు తొలకరి మించాక్రి, మించిమించు ॥ ౧౩౮ ॥ అనితనలోదా
నూహించి ॥ క ॥ మరులు మదినించు మోహము । కరకరిఁ దమకించు
లేవ, గా గమకించున్ । ఇరుగడలం గురిగాంచున్ । తరిగాదంచు న్దలం
చుఁ, దమిమరలించున్ ॥ ౧౩౯ ॥ ఉ ॥ జారు పయింటలో గులుకు చన్న
వపైఁ గొనగోరులుంచగా । గోరు నొయారిచూపులల, కోర్కెలు డెంద
మునందుఁ గుప్పగా । గూరగ జెగ్గడిల్లితమి, గొల్పుచుఁ దేనియలూరు
మోపిపై । తీరగుపల్లు కెంపులుగ, దింపగ సొంపుగలోన నెంచుచున్॥
౧౪౦ ॥ చ ॥ కనుగొనఁ గొంకు వేడుకలు, గన్పడఁజూచిన మోము ద్రి
ప్పునో । యనుభయ ముప్పతిల్ల మొన, యున్నిటు పిల్చిన బల్కకెక్క
డన్ । జననాయటంచు బిల్చునకు, జంకును దత్తను సుందరంబుగ । న్గని
తనుగన్న మెచ్చదను, కైవడిఁ గాయము మాటు సేయుచున్ ॥ ౧౪౧ ॥
వన్నెవితడిఁ నీడ సభ, వారు గనంగను ముచ్చటాడగా । గన్నను చా
టొకింత నిట, గన్నను సన్నకుసన్న గాగని । కన్నుల కల్కి నల్కకొ
ని, కౌగిటఁజొప్పు ప్రియం బెలర్పనే । నున్నతి మోహముప్పతిల, నోకట
నుక్ రతికేళిఁ దేలనే ॥ ౧౪౨ ॥ క ॥ ననువంటి రసజ్ఞునికీ । వనితామణి
దొరికెనేని, వలపునిగుడరో । మ్మనగ్రుచ్చి కౌగిలింపుచుఁ । గొనకొని
రతికేళి నేలు, కొననేబాళిన్॥ ౧౪౩ ॥ గీ ॥ చులుకగానన్ను గొలువెల్లఁ,
జూచుచున్న । నలిగి నాతోడఁ బార్వతి, పలుకకున్న । విన్నవైయున్న

బ్రిమథులు, వెన్నుఁడింతె । యుగ్రుని గురుత్వ మనియన్న, నుండనిమ్ము ॥ ౧౪౪ ॥ క ॥ చిన్నెలు వన్నెలు గలయా । చిన్నారి మెఱుంగుబోఁడిఁ, జిక్కించుకనే । మన్నన నేలకయుండిన । మన్నా నాజన్మ మేల, మరిబ్రతు కేలా ॥ ౧౪౫ ॥ వ ॥ అనియిట్లు శంకరుండు మోహినీదేవింగాంచి మన్మథబాణ పీడితుండయి యువ్విళ్ళూరుచున్నంత ॥ ౧౪౬ ॥ క ॥ ఆవలికథ నెఱిఁగింపుము । నీవాక్సుధ గ్రోలు తలఁపు, నెక్కొను మదిమెంతో వేచుచున్నదనిరా । జావైశంపాయన ముని, నడిగినయంతన్ ॥ ౧౪౭ ॥ శా ॥ శ్రీసర్వజ్ఞ కుమారయాచ పృథివీ, భృత్పుత్ర దీనావనా । ధీసంపజ్జిత దేవతా గురువరా, ధీరాగ్రగణ్యామహా । రాసక్రీడ పరాయణాచ్యుత సదృ, గ్రాజత్సుఖా స్వాదనా । నాసత్యప్రతిమాన సుందరతనూ, నారీ మనోవల్లభా ॥ ౧౪౮ ॥ క ॥ శ్రీవీరమాత పౌత్రా । భూవర సంస్తూయమాన, భూరిచరిత్రా । భావాళీ పుంజాన్విత । భావజరిపు దైవరుచిర, పద శతపత్రా ॥ మాలిని ॥ విమల గుణనిధానా, విక్రమారోకపమానా । నముచిదమనభోగీ, నవ్య సంగీతరాగీ । శమిత రిపు సమూహా, శాంతవిద్యా విమోహా । సముచితపద వేదీ, సంచితా గామి భేదీ ॥

గద్య ॥ ఇది శ్రీమ ద్దత్తాత్రేయ గురు చరణారవింద మకరందబిందు
సందోహానంది మాన సేందిందిర భద్రకాళీ వర ప్రసాదిత
కవితా చమత్కార కుమారయాచ నృప దత్తతికరాయు
జ్వ నామాంతర భాసుర రోసనూరి లింగనా మా
త్య పౌత్ర గంగన మంత్రి పుత్రి కాశ్యప గోత్ర
పవిత్ర వజ్రకంకట విశంకటమతి వేంకటపతి
కవి ప్రణీతంబైన విష్ణుమాయా విలాసం
బను శృంగార ప్రబంధంబు నందు
ద్వి తీ యా శ్వా స ము
సంపూర్ణము.

శ్రీ ర స్తు.

శ్రీ విష్ణుమాయావిలాసము

తృతీయాశ్వాసము.

క ॥ శ్రీవెల్గోటి కులేశ్వర । భావజ రూపావతార, భద్ర యశ
స్కం । భావిత కుమారయాచమ । హీవరుసుత రత్నబంగ, రేచ నృపా
లా ॥ ౨ ॥ అవధరింపుము ॥ క ॥ దేవా జనమేజయ ధా । శ్రీవల్లభుక
ణ్ణాములకు, తెందేపలుగా । శ్రీవాక్సుధారసము చూర । గా వైశంపా
యనుండు, ఘనముగ బల్కెన్ ॥ ౩ ॥

—✻ సభవారు మోహినింజూచి మోహితులగుట. ✻—

గీ ॥ సభయు శృంగారవనముగాఁ, జంద్రవదన । యొకర్తియ
యుండు చందంబు, నొందె శివుఁడు । ఒంటిపాటయ్యె చెలిగూడ, నారప
టంచు । వేడ్కఁ జెలువొందనున్నట్టి, విధము వినుము ॥ ౪ ॥ సీ ॥ బహు
పాదపటమహీ, రుహముల భంగిని తపసిగుంపులు మహో, త్కటముగా
గ । కనకసాలంబుల, కైవడి లలిమించి కనకసాలంబులు, ఘనముగా గ ।
గాలవ కౌశిక, ఖ్యాజంబు లట్టుల గాలవ కౌశికుల్, క్రమముగా గ । సుమ
నోవితానవి, శ్రుతలీలలు వహించి సుమనోవితానము, ల్సొంపుగాఁగ ॥
౫ ॥ చిత్రకుడ్యపు బహుచిత్ర, పత్రతతులు । విహగ మృగపరి విభ్రమ,
మహిమవెలయ । నప్పుడు శృంగార వనమయి, యభవుదృష్టి । కిని సభా
మండపంబు రా, గిల్లెమరియు ॥ ౬ ॥ పొలుపుగ తెంపుటోవరులఁ, బూచి
న మోదుగలై తనర్చియు । జ్వాల నవధూప ధూమపరి, జాలము నీట
గు తేంట్లు గుంపులై । చెలువమరంగఁ జూచి తన, చెంత లతాంగియు

సైగఁ జేయుఁగా । గలిగినయట్టులైనమది, గౌతుక ముప్పతిలంగ నుం
డగన్ ॥ ౭ ॥

— ❋ వసంతఋతువర్ణనము. ❋ —

ఉ ॥ ఆసమయంబునన్ జిగురు, టాకు కటారున కాపుఁ డౌటచేఁ
బాసటమై వసంతుఁడుక, పర్ధిపయిన్ దళమెత్తినట్లుగా । భాసుర కో
కిలాలపన, బంధుర కీరవిరావ భూరుహ । శ్రీసముదీర్ణ పల్లవవి, చిత్ర
సుమోద్గమ ముల్లసిల్లగన్ ॥ ౮ ॥ సీ ॥ కుజవర్గమునకునా, కులపాటు
గలిగించి పైకంబు గైకొన, బనుచుజాణ । సుమనోభిరామవి, స్ఫూర్తిన్
మధువ్రత ప్రముఖుల మన్నించు, భాగ్యశాలి । వినుత ఫలాహార, వృత్తు
లౌ శుకముఖ ద్విజులు సంతోషింప, వెలయుధాత । కులవిజాతులఁ దన,
కడనిల్వగానీని సకలాగమాధిక, చతురమూర్తి ॥ ౯ ॥ మధుఁడు సాక్షా
త్కరించె మన్మథుఁడు తనకు । నైత్యమాటను బలిమిరా, జింపనింపు ।
మోహనాకృతి సర్వజ్ఞ, సాహసత్వ । మనువు పడగను వేడ్కన, వ్వనిత
లమున ॥ ౧౦ ॥ గీ ॥ కామమతి ధర్మశాస్త్రంబు, కలిమి మెరయు । పం
చముల మాధవార్చనఁ, బాలుపడగ । ద్విజుల పక్షము సేవించె, విధువు
మధుఁడు । నఘటనా ఘటన సమర్థుఁడగుటవలన ॥ ౧౧ ॥ సీ ॥ నీలా
ల నిశ్రేణి, నెఱి వేణి సవరించి పద్మాననస్ఫూర్తి, పరిఢవించి । కుందకు
ట్మలదంత, సుందరంబు వహించి కువలయనేత్రవై, భవము గాంచి । సు
రుచిరపల్లవా, ధరర క్తిను ఘటించి సుమగుచ్ఛ కుచయుగ, స్ఫురణమించి ।
జరఠ పలాశకాం, చనచేలము సడల్చి వికసిత కింశుకాం, శుకముదాల్చి ॥
౧౨ ॥ లలిత శృంగార భావక, లానిరూఢి । దిశలనెల్లను వనలక్ష్మి, తేజ
రిల్ల । నలరె వలవంత లైనయకాం, తులు నితాంత । రాగ సంభ్రాంతు
లుగవసం, తాగమంబు ॥ ౧౩ ॥ సీ ॥ వనదేవతా ఘన, స్తనకుంభ సం
భృత ప్రచురకుంకుమ పంక, రుచియనంగ । సాంద్రమహీరుహ, జ్వ
లకోటరోన్నట ద్భుజగ జిహ్వాంచల, స్ఫూర్తి యనగ । సంతతానంద

వ, సంత కరన్యస్త లాలిత శోణాక్షు, తాలిమ్యనఁగ । మదనశిరస్స్ఫుర, న్మణిమయకోటీర కమనీయకాంతిసం, ఘుంబనంగ ॥ ౧౪ ॥ నలరె శుకపిక కలరవ, కులరవాలి । శారికా నిస్వనా కీర్ణ, సారవివిధ । తరునికర ములదీప్తిసుం, దరవుఁగెంపు । సవురు నిరసింపు సరసంపుఁ, జివురుగుంపు॥ ౧౫॥ చ ॥ వనయువతీ వసంతుల వి, వాహ మహోత్సవ వేళ నెమ్మదిం। దనరు కుతూహలంబునఁ, దా లలనల్ కరపల్లవంబులన్ । ఘనముగ సేసబెట్టుటకు, గాథరియించిన మౌక్తికంబులో। యన విలసిల్లె నెల్లెడమ, హాసుకుమారక కోరకావళుల్॥ ౧౬ ॥ గీ ॥ వనము గాఁగ వసంతమా, ధవుని కొలువు । కూటముననలరు మేల్కట్లఁ, గుమియనఁగ । మహిత వైభవ వనమహీ, రుహములందు । కొమరుమీరిన పువ్వుఁ, గుత్తులమరె॥ ౧౭॥క॥ సురుచిర వైరించ సరో । వర వికచాంభోజకైర; వవ్రాతలస। త్పరిమళ కుతుకిత మదబం। భరనిస్వనమెసఁగ విసరెఁ, బవనాంకురముల్॥ ౧౮ ॥ చ ॥ అత్తరి నిండుచాయ చిగు, రాకులవిండుబు గండుకోయిలల్। మొత్తముగాఁగ బారులయి, ముందట నిల్వఁగఁ జిల్కతాళియుఁ । దత్తరమందగా జిలుక, తత్తడిరౌతు జరాన తమ్మిపై । గత్తినిదూసి పోకుమని, గ్రక్కున డాయుచు ఢాకసేయఁగ ॥ ౧౯ ॥

—✻ భద్రాసనంబు డిగ్గి శివుండు మోహినివెన్నడుట. ✻—

సీ ॥ భద్రాసనము డిగ్గి, పైనున్న బెబ్బులి వస్త్రము సప్పటజార, వలపుమీర । తడబడ నడుగులు, వడక నడుము మీన కలయంగ జెమ్మట, గ్రమ్ముదేర । మోహవార్ధిఁ మునింగి, ముందు వెనుకయు గాన కయుగ్రమదాశ్రుల, కణము లురుల। చేరినిల్చినమాయ, దారియా త్రిపురవిదారిగనుంగొని, వేరెయొక్క ॥ ౨౦ ॥ మొల్లపువ్వుల గుమి పొద, రిల్లుదూరి। దూరి కడువేగ దారిన, తోననరిగి । వెలది నచ్చటగానక, వెతలనొరిగి ॥

—✻ మాయమైపోయిన మోహినిని శివుండు వెదకుట. ✻—

చ ॥ పగడపు మోవియుఁ గోమరు, పాయపు నిబ్బరపు గబ్బిగు

బ్బలున్ । జిగితొడ లందపు న్దళుకు,చెక్కులటొక్కు నొయారి పిక్క
లున్ । నగుమొగముం జెలంగనగు,నాతిఁ దలంచుచు వంతగుందవే! నిజ
గురు కటారిచేఁబొడిచి,చిత్తజుఁ డిట్టులు సేయు డెందముల్ ॥ ౨౨ ॥ ఉ॥
గుత్తపు గుబ్బలాడి కడ,గూర్చిన మోహవశంబు పెల్లునన్ । జిత్తజుబా
ణి కగ్గమయి,చిక్కిన మిక్కిలి యుత్తలంబుపెన్ । దత్తర ముప్పతిల్లుట
ను,దల్లడవల్లడ నోర్వలేకవె । హ్హత్తినవాని కైవడిగ,నిందు ధరుండతఁడీ
నవత్రుళ్ళిఁడై ॥ ౨౩ ॥ ఉ ॥ చక్కని ముద్దుగుమ్మ యల,జవ్వని కుల్కుల
గుబ్బలాడిమ । న్నిక్కడ నిల్చియుండెనను,నిక్కడ మెల్లనె సైగ చేసె నే।
దిక్కున కేగెనో యెరుగ,ధీరత నెక్కడ జూచి కందునో । యక్కట ప
చ్చవిల్తునిశ,రాహతి నొచ్చితి నేమిసేయుదున్ ॥ ౨౪ ॥ చ ॥ పొలతిరో
నీవు పొన్నవిరి,పువ్వొడి నెప్పగు తిన్నెమీదటన్ । జెలువొగి గుల్కనిల్చి
నను,జేరగజీరితి కన్నుసన్నలన్ । బలుమరు ముచ్చటల్ బెరసి,భావజు
కేళినిగూడ నింతలో । నళిన దళాయతాక్షి మరు,నవ్వులకై ననుడాగు
రించితో ॥ ౨౫ ॥ క ॥ అనిప్రేమ నివ్వటిలగా । ననవిల్తుని చేతిరంతు,
నకు గాక శివుం । డనవరత వెదకుచుంగను । గోనె మరుని కటారి చూ
పు,గుమ్మ మిటారిన్ ॥ ౨౬ ॥

(*) రతనంపు తిన్నెపై బంతి యాడు
మోహిని న్మఱల శివుండుగనుట. (*)

ఉ ॥ నిక్కెడు గుబ్బచన్నవను నిల్వనిపైటచెరంగు రంగునన్ । బొ
క్కిలి చెంతవీడి కడ,బోయిన కుచ్చెల వామపాణిచే । జిక్కగబట్టి హా
రములు,చిక్కుపడన్ రతనంపు దిన్నెపై । నొక్కెడ గూరుచుండిమది,
నోడక వీడక బంతియాడగన్ ॥ ౨౭ ॥ ఉ ॥ కాంచిన పెన్నిధాన మెడ,
గాంచిన పేదవిధాన గోరికల్ । మించగ నింతిఁ గంటినిదె,మేలమరన్
మఱలింగనంచున । ప్పంచశరారి మోహమునఁ,బల్మరు నావగలాడిచె
ల్వారా । నెంచగ నాడుకందుక మ,ణిప్రభ మించ నుదంచితాత్ముడై ॥

౨౮ ॥ క ॥ తరుణాబ్జపాణి వరసుం । దర హస్తతలంబుఁ జెందీ,తరు
ణార్కరుచిన్ । గరమరుదై చూడఁగఖర । కరుమాడ్కిన్ గందుకము
ప్ర,కాశితమయ్యెన్॥ ౨౯ ॥ గీ ॥ ముద్దు రాకేందుముఖి నగు,మొగము
చెంత । కెనయునప్పుడ చూడఫ్రా,జేఁదుమండ । లంబు వలెనున్నవీ
కందు,కంబులింత । గణుతిసేయంగ మదికిన,కర్కజము గాగ ॥ ౩౦॥ క॥
ఈపొలతి చూపుగమిపెను । బ్రాపుగ వహియించినపుడు,పాకారి మ
ణి । శ్రీపజ్జుర్కలీనుచున్నది । బాపురె యీకందుకంబు,ప్రతిభదలిర్పన్ ॥
౩౧ ॥ చ ॥ ఎగసిన బంతిఁజేనొడయు,నీ వగలాడి చెలంగు పొంగుమే ।
నొగియల బైరి డేగవలె,నుండెడి గుత్తపు గుబ్బలప్పుడా । మొగమున
కొంకర్కమై నెగయు,ముచ్చట చన్గవ జకుర్కవల్వడిన్। నెగిరి చనంగఁబో
వుగతి,నింపలరె న్సఖి దృగ్విలాసమై ॥ ౩౨ ॥

—*శివుడు హించిపట్టుకొనగా మోహినిచిక్క యదృశ్యయగుట.*—

సీ ॥ అనుచును జింతించి,యతను బాధసహించి మెళుకువ సవ
రించి,మెల్లపొంచి। పట్టంగ నుంకించి,పదరాట ముడిగించి యడుగుచప్ప
డగించి,యాసమించి । గుజ్జు లేమావిడి,గుబురుల కగుదెంచి యనువు
గాఁ దగినట్టు,అబ్జగాంచి । యొడలొకించుక వంచి,యొకనేరుపువహిం
చి యింతివెనర్కఁ జరించి,యేమరించి ॥ ౩౩ ॥ కదిసిపట్టెను నెట్టనఁ,గాఁ
గిలించి । చంచలాక్షిని నప్పుడు,సంతసించి । పట్టిననునొట్టి బయలయి,
పడతిలేక । రిత్తయగుటకు వలవంతఁ,దత్తరించి ॥ ౩౪ ॥ క ॥ చేతగల
ధనముపోయిన । యాతని చందానఁ జింత,నటమట పడుచున్ । నాతిన్
గానఁగానక । భీతిల్లగ మరుఁడుగదిసి,భీకరపరుఁడై ॥ ౩౫ ॥ ఉ ॥ గ
ర్వమెలర్పగా నతఁడు, కన్నుల వింట సుమాస్త్రముల్ వడిన్ । బర్వగ
గండుతుమ్మెదల,బల్పగునారినిగూర్చి యేయగాఁ । బూర్వపు వైరమున్దల
చి,బోరన నెమ్మది బెగ్గడిల్లనా । శర్వుఁడు చింతవంతలను,సారెకు ని
ట్టని పల్కె నయ్యెడన్ ॥ ౩౬ ॥ చ ॥ కమలదళాక్షి నిచ్చటను,గాఁగిటఁ

ర్చుట కల్లయయ్యెమ । భ్రమయొ సుమాస్త్రిమాయయొ,తరంబెఱుఁ
గలయో నిజంబొ చి । త్తమునకుఁ గాంత గాక,మరి దబ్బరమైనను
గనిపించునే । రమణి నిజంబమైననుది,రంబుగఁ గన్పడకిట్లు పోవునే ॥
౭ ॥ చ ॥ ఎటువలె వేగువాఁడ నిఁక, నెకరూడ జొత్తును నెందు గం
సెనా । దట వగలాఁడి కందుకము,తప్పక నాడెడుపొందుఁజూచి చె ।
ఃటు దిగజారుమోము,పలుమారును ముద్దొనరింపఁ జేరుచో। నటమట
యెగా మెఱుఁగు,టద్దములోపలి చంద్రు కైవడిన్ ॥ ౩౮ ॥ చ ॥ అ
వలరారగాఁ బటికి,నార్చిన గుబ్బల పైడిబొమ్మలా । గున నడయా
నాసగొని,గొబ్బున డాసిన లేకపోయెనే । మనివిధి నెంతు?ంక,నరు
గారఁగఁ దియ్యని మోవియానియా। వనితను బువ్వువిల్తు రతి,వైపునఁ
గాడని జాడలేనిచోన్॥ ౩౯ ॥ చ ॥ విరుల లకోరికాఁడు తన, విద్యను
ొందుగఁ బద్దువట్టియి । వ్వరి పొదలందు వేగ నలి, వేణిని డాచెనొజొ
చూచెదన్। నెఱిగురి గాఁగనంచు మరి,నిల్చినచోటను నిల్వకేగియా ।
రుఁడు చరించె భూరిరుహ,నా గహనాంతరసీమ నెల్లెడన్ ॥ ౪౦ ॥
ప్పుడు ॥ గీ ॥ మెట్టకెందొవ గరిడిలో, మెఱయునట్టి । యెఱ్ఱపుప్పొడి
ంటిలో,నెపుడుబారలు । తుమ్మెదల జెట్టి తండముల్,గమ్ముకొనియెఁ ।
ఱచు ఝుంకార హుంకృతుల్, దలఁకొనంగ ॥ ౪౧ ॥ చ ॥ చిలుకలు
ందుకోయిలలు,చేరికఁజేసిన కాకలిధ్వనిన్ । గలకలమంచు డెందము
,కావకలైనటుజేయఁ గేకలన్ । బిలపిలమూఁగి కేకులుగ,భీరపుఁగో
కలూర శారికల్ । పలురొదలన్ ఘటింపఁ జల, పట్టి మరుండు బెట్టె
ొయునన్ ॥ ౪౨ ॥ క ॥ నిర్వాహము చిక్కకయా । సర్వజ్ఞుఁడు దీన
వృత్తిఁ,జపలాక్షినినా । పర్వేందుముఖిని దలఁచియు ఖర్వక్రమ మో
హజనిని,కారుండయ్యెన్ ॥ ౪౩ ॥

—* శివుండు మోహినిం దలఁచి దలఁచి విరహవ్యథంబడుట. *—

క ॥ ఆపావల దేమి చెప్పుదు। నాపొలఁతిన్ దలఁచితలఁచి,యుర

విరిమరువిల్ । తూపుల గ్రుక్కుచు మతిచెడి । తూపొడువక నేరఁడత
ను,తోఁ బగఁగొనుటన్ ॥ ౪౪ ॥ క ॥ తలమనిన చంద్రుఁడెంతయు । దల
మని తనుద్రోచి పెట్టి,దనమున జలమున । దలమిగులునట్లు గలసిన। దల
మై చలివెలుఁగు సెకలఁ,దలఁకింపంగన్ ॥ ౪౫ ॥ క ॥ మగవారు లేరటంచు
ను । తగుతన మొలకోక విడిచి,తగుటుల జిగిమే। లగుచేల గట్టినట్లై ।
మగువ రహస్యాంగదృష్టి,మానఁబగుటన్ ॥ ౪౬ ॥ నిజ గేహము వెలు
వడెనీ । రజబాణుఁడు గదిసి సుమశరప్రహతులచే । గజిబిజిచేసిన ధై
ర్యము । పిజపిజనై తన్నుఁగొనవి,వేకము చెదరన్ ॥ ౪౭ ॥ సీ ॥ మరుఁ
డు చంపకమున్నె,కరుణనన్ బ్రోవుమీ కాళ్ళకెఱ్ఱ మొక్కెదు,గమలపాణి।
కోపించు మరుబారి,గోటియిగాకుండనన్ గావు దండమునీకుఁ, గంబు
కంఠి । కుసుమాయుధుని బాధ,కును దాళ దిక్కెగు నాకునీ జోహారు,
నాగయాన । రతిరాజును దలంచి,బ్రతికించుకొనుము నన్ శరణు నీ
న్వేఁడెదఁ,జంచలాక్షి॥ ౪౮ ॥ ఇట్టిసమయాన నన్నుఁజే,పట్టియాగి। బం
టుగా నేలుకొనినని,పనిచినట్టు । లూడిగములెల్లఁ జేయుచు,నుందునెం
దు । భక్తిలోనూన నీమ్రొదు,పదములాన ॥ ౪౯ ॥ చ ॥ చెలు వలరన్
బ్రసన్నమయి,చేరఁగరాఁగదె తళ్కులీను బల్ । జిలిబిలి చెక్కుగోరఁ
గొని,చీరఁగ నీగదె రంతుఁజేయుచున్। బలువిడిఁ గంతు మూఁకలివె,
బారులుదీరెను దాళలేనెనా । పలువగలెంచి మించుతమిఁ,బ్రాణములె
త్తవె ముద్దుకోమలీ ॥ ౫౦ ॥ క ॥ అనియిటుల నూహమిగులన్ । దన
లోన దలంచికొనుచుఁ,దమి రెట్టింపం । గనుబల్కు చిల్కపల్కులు ।
విని వనిత యెలుంగులనుచు,వేడుకఁ జనుచున్ ॥ ౫౧ ॥ క ॥ శారికలరొ
దలు వినియె । య్యారియె చవివెడి నటంచు,నచ్చటికరుగున్ । మీరునవ
లతికఁగని శృం । గారిణిఁగా నెంచి గ్రుచ్చి,కౌఁగిటఁజేర్చున్ ॥ ౫౨ ॥
గీ ॥ ఇత్తెఱంగున వనమునం,దెల్లభ్రమసి । తిరుగఁగల చోటులెల్లను,ది
రిగి తిరిగి । యరసి కలకంఠిఁ గానక,యలసిసొలసి । చూడ్కినిగుడిం

చి దిక్కులు, చూచుచుండ ॥ ౫౩ ॥

—(※) శివుండు లేమావిగుబురులందు తూఁగు టుయ్యేల నూగు మోహినిం గనుట. (※)—

క ॥ అత్తఱి వీనులవిందై । యుత్తమ మధురతర నాద, మొకటరుదెంచెన్ । జిత్తజ విరోధికిని నిజ । చిత్తం బమృతోపమాన, చిత్రగఁ జెందన్ ॥ ౫౪ ॥ ఉ ॥ చల్లని వాసనల్ మిగులఁ, జల్లెడు తెమ్మెర తేరు డెక్కి పెన్ । నల్లని చెరుకు విల్లుగొని, నాయమె పువ్వుల కోలవేసినీ । వెల్లువనజ్ఞులన్ దరిమి, వేఁచఁగ నైఁచక పంచబాణమే । యుల్లసిలంగ నిల్వ బెంక, నొక్కట పుణ్యము నీకు గల్గెడిన్ ॥ ౫౫ ॥ ఉ ॥ బల్లిద పంచబాణ విను, బ్రాహ్మణుఁ జేసెద నాటివైరమున్ । గొల్లపడంగఁ గూయుగతి, గొబ్బున ఝాంకరణ న్మిళిందముల్ । నల్లని మ్రాఁక గాఁగ్గదిసినన్, మది జగ్గిలి భీతుఁడయ్యెనా । తెల్లని వేల్పు గావు మతి, దీనుఁడు నిన్ శరణంబు వేఁడెడిన్ ॥ ౫౬ ॥ మ ॥ అనునమ్మంజుని నాదము న్మదికిన, త్యంతంబు సంతోషసం । జననంబొటను వంతకొంతనిలువన్, సర్వజ్ఞుఁడవ్వేళని । ట్లనుచున్ జింతనజేసెనీ మధురవా, క్యాంజెన్నగా మీఁదటన్ । నెనరుప్పొంగఁగ మించి పల్కెనవివ, ర్ణింపంగ నెబ్బంగులన్ ॥ ౫౭ ॥ క ॥ కాదేని యిట్టి పరిపూ । ర్ణాదరము వెలయఁ బలుకున, తఁడెవ్వఁడొను । ర్వ్యాద గలవాఁడు కాని । నాదము తెలుఁగరయకుండ, నాకుందగునే ॥ ౫౮ ॥ క ॥ అనియా నాదమువచ్చిన । యనువగు పథమరసి నడిచి, యటఁగనెఁ దరుణిన్ । ఘనపగు గపురపుటనఁటులు । గొనబౌ లేమావిగున్న, గుబురుల నడుమన్ ॥ ౫౯ ॥ మ ॥ మగఱారంగు మెఱుఁగుకోళ్ళు జిగిస, న్మర్దంబు గావించుబల్ । పగడంపున్ లతలానఁగా మృదులమా, పర్యంకమున్నల్గిమె । చ్చుగ బంగారపుఁ దూఁగుటుయ్యేల కడన్, సమ్మోదినై యూఁగుచున్ । దిగువన్నెట్టిన కాళ్ళమెట్టియలు నం, దెల్ దింధిమన్ బ్రామోయఁగన్ ॥ ౬౦ ॥ సీ ॥ నిగిడెడు మెయిచాయ, గగనభాగము దాయఁ

బొగరుతేఁటులు కొప్పు,పూలఁబ్రోయ । కులుకు గుబ్బలజాడ,కులుకు
కొనసియాడ బంగారుపైఁటచె,ఱంగుజార । నొయ్యారియాతాగ,యు
య్యాలలోనూఁగఁ దమిలేచి బాలేందు,ధరుఁడుచూచి । పోయినప్రాణ
ము,ప్పుడుమళ్లి చనుదెంచి యొడలునగాంచిన,ట్లుత్సహించి ॥ ౬౧ ॥ కం
టి నారొర మజ్జయీ,కలువకంటి । పలుకు ముందర నేగంటిఁ, బచ్చ
వింటి । బోయు కడగండ్లు విడనొంటి,పూవుపొదల । నొంటిగా నేలు
కొననిలఁ,గంటిమంటి ॥ ౬౨ ॥ ఉ ॥ పొన్నలనీడ నన్ను మరి,పొందికతో
డను గూడవేగచే । సన్నలుగూడ పిల్చునొకొ,చానటుబిల్వక పోయెనే
ని యే । న్నెన్నివిధాలనైనఁ దమి,నీవలనన్ నవలం జనంగనీ। కున్నతి
గబ్బిగుబ్బలెద,నూనగ బిగ్గనఁ గౌఁగిలింపుదున్ ॥ ౬౩ ॥ క ॥ అనితనలో
పల మఱియున్ । బెనఁగొనగాఁ గోర్కులపుడు,పేర్చినమమతన్।నొ
నకొని యిట్లని పలుకన్ । గనుఁజొచ్చెన్ శివుఁడు మోహ,కౌతుక మ
తియై ॥ ౬౪ ॥ గీ ॥ విరుల సరమైన యెడలన,వ్వాలఁదినన్ను । హెచ్చి
మెలపున శిరసావ,హించుగాదె । అల్ల పైఁట చెఱంగునే,నైతినేని। క
లికి తనకుల్కు గుబ్బల,గప్పుకొనదె ॥ ౬౫ ॥ చ ॥ నెలకొను పచ్చకప్పు
రము,నేనయినన్ ననుజూచి ముద్దయ । చ్చిలుకలకొల్కి సమ్ముఖము,
చేసిటురమ్మని చేరఁజీరితా । మలయుచు నోరునిండగల,మాటలతేటల
గారవించుని। చ్చలు నిటువంటి పుట్టుకల,చందము నొందని బేలనైతిగా॥
౬౬ ॥ ఉ ॥ ఐనను నిప్పుడేమి కొద,వామె నడెల్ల గణించ కెంతయున్।
మాని మదీయమైనబలు,మాయతనంబునఁ బోయిచెంతకు। మ్మానిసికొం
గెటన్ దగులు,మాడిక్రి నుపాయముఁబూని తుంటవి। లాకని జయింతు
నింతకడ,గాంచిన యూడిగముల్ ఘటింపుచున్ ॥ ౬౭ ॥

— * తూఁగుటుయ్యెలనుండి మోహిని తొలఁగి చనుట. * —

మ ॥ అనుచున్ జప్పుడు జేయ కొయ్యనను నె,య్యంబొప్పగాఁ

౦ంచి మె । ల్లనగా డాసిన చిల్వతాళి వగలె,ల్లన్ గల్కి క్రీఁగంటఁజూ।
)నవై యుండెలు ఘల్లనంగ నపుడా,శృంగారి యుయ్యాలడి । గ్గనగాఁ
ూకి భయప్రకంపిత కుచం,గప్రక్రియన్ బాఱుచున్ ॥ ౬౮ ॥ చ ॥ ఘు
ఘుగ మేనివాసన గు,బులాకొన దృష్టికి గోచరంబుగా । మగువ దా
ంగి పూపొదల,మాటున డాగిన శంభుఁ డత్తఱిన్। జిగిదగు తూఁగు
టుయ్యేలలను,జెట్టుగ దానికి జేరువైనయ । ప్పగడపుఁదీఁగెచెన్ గని వి,
స్నత నిట్లను మాటిమాటికిన్ ॥ ౬౯ ॥ క ॥ నీపైని గూరుచుండెను ।
వైపుల నట్టాలభాగ్య,వైఖరిచాలా । నీపాలం గలదిపుడో । హా పై
యుయ్యాలవేయు,యుక్తులిఁకేలా॥ ౭౦ ॥ గీ ॥ పడఁతి కరపల్లవంబులఁ,
)ట్టెమిమ్ము । నేమి తపమాచరించి మీ,రెదిగినారొ । సుకృతమెల్లను
టపాలి,సొమ్మె కాఁగ । తీరె నారార పగడంపుఁ,దీఁగెలార॥ ౭౧॥ సీ॥
వెలఁది నిన్నిట మూర్కొనె,విరులసరమ । సుమనసులకైనఁ దరమెనే,
స్తుతియొనర్పఁ । బుణ్యతర వాసనలు మీకుఁ,బుట్టినిల్లు । గాఁగవిధివిధి
యించుట,గలదు మొదల ॥ ౭౨ ॥ క ॥ అని చెలిమును గుప్పునదూఁగి కిన
ఛాలుగ రాలి దిగువ,గీల్కొను సరులం । గన చన్నుల నలఁదినచం ।
దనపుం బొడమలెత్తికొనియుఁ,దద్దయు ప్రేమన్ ॥ ౭౩ ॥ క ॥ విరహజ
తాపము మిక్కిలి । భరమాటను విరులసరులు,పలుమఱునత్యా । దర
మున మూర్కొనుఁ గనుఁగవ । నిరవందఁగఁ జేర్చువంత,నెంతయు వ
గచున్ ॥ ౭౪ ॥ క ॥ చెలువగు గంధపుపొడి కర । తలమునగొని యొ
డలఁబూయు,తరుణి పదములన్। నెలసిన లత్తుక నెత్తుక । తలనిడి కొ
ను మమతగదుర,తాలిమి చెదరన్ ॥ ౭౫ ॥ సరసత పూలచేత కొను,
శంకరు పొంకముఁ జూడనొప్పెఁ బ । ల్కురుమరుతోడి చివ్వకయి,మా
మఁటలయంగఁ గడంగునట్లుగాఁ । గరకరినైయెలతోఁగి మయి,గంధము
మేన నలందు చందమా । స్మరశర కోటికిన్ మిగుల,మాటుగ వాల్చిన
జోడుగాఁదగెన్॥ ౭౬ ॥ క ॥ అట్టిమెడఁ దనకు నిట్టుగ । నెట్టుకొనన్

బుట్టినట్టి, నిరుపమ తమకం। బుట్టుపడఁ బడఁతి యడుగులు। మెట్టినయెడ జాడఁబట్టి, మెల్లన జనుచుఁ॥ ౭౭ ॥ చనిమనంబున నిట్లువితర్కించె॥ ఉ॥ ఎన్నఁడు దాని చేరుదునొ, యిం పుదలిర్చు పదంబులొత్తఁగా। నెన్నఁడు దాని తళ్కుగమ్ము, లీనెడుచెక్కుల ముద్దొనర్తునో। యెన్నఁడు దాని గుబ్బగవ, నిగ్గక బిగ్గన గౌఁగిలింతునో। యెన్నఁడు దానిఁ గూడి యెల, యించి రతి న్మరు గెల్వ నేర్తునో॥ ౭౮ ॥ గీ ॥ అని వితర్కించి యిట్టులా, హరుఁడు మోహి। నీవిలాసంబు మదినెంచి, నెనరుమించి। యల చరాచరములగాంచి, యడుగఁ దొడఁగె। ముద్దులవధూటి తమి మనం, బునను నాఁట॥ ౭౯ ॥

— * శివుండు చరాచరంబుల మోహినిజాడ నడుగుట. * —

సీ ॥ తిలకంబులార స్త్రీ, తిలకంబు మదసింధు రములార మత్తేభ, రాజయాన । రాచిల్కగములార, రాచిల్క భాషిణి పద్మసంఘము లార, పద్మపాణి। లికుచ సంతతులార, లికుచస తుక్కుచయుగ కుందబృం దములార, కుందరదన । భ్రమర నికరములార, భ్రమర మేచకకచ హరి ణ సంహతులార, హరిణనయన ॥ ౮౦ ॥ సరసిజములార లావణ్య, సర సి సరసి । దీఁగె పొదలార మరువంపు, దీఁగెఁబోఁడి। కనకలతులార త్వ నై త్రి, కనకగాత్రి । గనరే మీర లిందైనఁ, గానలోన॥ ౮౧ ॥ క ॥ విడఁబడె కనరేయనికను। గడకడ్డ బైనహరిగ, చు పలువగలఁ। నడుగుచు నడుగుబు తెడఁబడు। జడముషిగల వేల్పుమిగుల, సడిసన్నతగఁ॥ ౮౨॥ క ॥ దశదోహదంబు గాఁగను। దశగల్గిన భూరుహముల, దారిగని మహా । దశగల్గినట్టు లగునా । శశిధరుఁడి ట్లనుమఁ బలికె, సత్ప్రియ మెసఁగఁ॥ ౮౩ ॥ సీ ॥ సకియ నిన్నంటెనా, సహకార భూరుహ చంద్రాస్య నగెనకే, సరమునిన్ను । కనియెనా తిలకసిఁ, గాంతాశిరోమణి గానంబు చేసెనా, కల్కియిచట । ప్రియకవృక్షంబ యూ, ప్రియురాలి మొగసిరి గాంచనీ కొదవెనా, కాంచనంబ । అతివ యధరసుధ, నానితే వకుళంబ

యీవిధ మెడదనున్న, నొప్పమిగిలి ॥ ౮౪ ॥ తేకురంటక యాబోటి, యా
స్థలమున । తన్నెనాసిన్న శోకంబు, తలిరుబోడి । వనితయూర్పులవా
విలీ, వన్నెగంటె । కన్నెపలికిన ప్రూచితే, కణికాకార ॥ ౮౫ ॥

—※మోహిని వనదేవతాస్త్రీలతో వనవిహారంబు సేయుట.※—

క ॥ అనిపలుకుచు నవ్వనిన । వ్వని వెదకుచుఁ జనుచునున్న, వల
పులు గులుకఁగ । వనివేలుపు టింతులతో । వనగుహాముఖ మెదుటఁగల
ర, వధ్వని చెలఁగఁగ ॥ ౮౬ ॥ ఉ ॥ అమ్మః వీడుగానయిన యట్టివి యీ
వనమమ్మలారయా । మామిడి తియ్యమామిడిది, మాది ఫలంబన మాది
గాదుపో । మ్మా మరియాదయుంచుఁ బలు, మాఱును నాగ్రహమేల నీ
కు గో। మ్మా మరులౌ ఫలంబులక్రమంబు లెఱుంగని తెల్వి బుద్ధితోఁ॥
౮౭ ॥ ఉ ॥ కెంజిగురాకు గిల్లకువె, క్రిందటనల్లదె మంచివాసనల్ । రం
జిలు మల్లెపూలగుమి, రాజనిభానన చూచితే మరీ। మంజులమైన తేనియ
క్రమంబది రా మదిరాక్షితీయుమీ । కుంజముజొచ్చి వేడుకలు, గూడఁగ
గోరెదమేను నీవిటఁ ॥ ౮౮ ॥ సీ ॥ గొప్పలౌ ముత్యాల, కుప్పలట్లున్న
వీ యిప్పపువ్వులు మీర, తేరరేమె । బంగారు ముద్దుల, భంగినీ నిమ్మపం
డ్లున్నవి చూడరే, కన్నెలార । గోరంట విరులుమీ, గోరఁటబోకుఁడీ పో
రంటుకునుచాల, పొలఁతులార । అదిమికొంటిరి పువ్వు, లన్నియు వడినెం
త హంతలే మీరలో, యతివలార ॥ ౮౯ ॥ యానెడు ముచ్చటెచ్చన, వ్వ
నములోన । నెలఁత మెలపోఁట వేల్పుగ, న్నెలనుగూడి। క్రొన్ననల గ్రో
సి యిప్పుడు, వన్నెలాఁడి। మెలఁగి శివుప్రేమాల కొన్నిచి, న్నెలనటించి॥

—※ పుష్పాలందికోయు మోహినిని శివుండు కనుట. ※—

ఉ ॥ అందని ప్రూనికొమ్మ కొన, నగ్గలికన్ సెలగోలనొంచిచే ।
నందుకొనం గడంగునెడ, నాదట పైఁటచెఱంగు జారఁగాఁ । గ్రొందళు
కు న్మెఱుంగు జిగి, గుబ్బల సిబ్బెపు గబ్బిగుబ్బలన్ । బొందగు నారు
తీరునను, పొక్కిలిజూపు పురారి కేర్పడన్ ॥ ౯౦ ॥ చ ॥ అటువలెఁ బె

కుఱు రీతు,లలరారఁగ నవ్వని జారుపైటతోఁ। జిటిపొటి చెమ్మటల్ దొలఁకు,చెకుఱులతో నెలతేటి రంతుచే। నటునిటు మోరమోమిడ వ,యారముతో నొకపొన్న గున్నచెం। గటమయి నేదదేర్చుకొను,కాంతఁ గనుంగొని శంభుఁ డుబ్బుచున్ ॥ ౯౨ ॥ ఉ ॥ వీఁకఁ దృషాతురుండు చలి,విడఁదరఁ జేఁదినభంగి వొడ్డుగా। నాఁకటఁగొన్న యాతఁ డమృ,తాన్నము గాంచిన యట్లు గాఁగఁ దా। నా కలకంఠి ముందరికి,గ్రక్కునఁబోయి కరాబ్జయుగ్మముల్। చేకొని మోడ్చి యిట్లనియెఁ,జిత్తజబాణనితాంత వేదనన్ ॥ ౯౩ ॥

—※ శివుండు మోహినితో దన మనోవ్యథఁ జెప్పుకొనుట. ※—

సీ ॥ సన్నిధిఁజేరిన,సతి జగన్మోహిని రమణీయ లలితాంగ, రాగకలిత। మైనసీ కుచముల,నలరు వక్షఃస్థలి దయఁజొచ్చి యధరామృ,తం బొసంగి। నన్ను వేడుకతోడ,మన్నింపు నీచిత్త మిప్పుడు పలుక నే,సింక వేఱుతు। నీకటాక్షంబింతె,నేపలుమాఱును దెలుపఁగా వెలసిన,తెఱఁగు లేదు॥ ౯౪ ॥ నీకుఁ బ్రొక్కెద నీవేళ,నీవు నాదు। నేరముల నెంచఁబోకుమో,నీరజాక్షి। నీరజాస్త్రుఁడు పగవాఁడు,నిన్నె నమ్మి। నాఁడ నను చనఁ గట్టువి,లాకుఁడు మరియు ॥ ౯౫ ॥ శా ॥ హేరాళంబగు బాళిఁ దాళుకొనలే,కేనింత చింతింపగాఁ। జేరంజీరవు గారవింపవు దయన్; జేపట్టవింతేనలే। నేరంబెంచి మరుండునన్ బొదువగా,నీకింత సంతోషమా। యీరారాపులు మాని యేలుకొనవే,యేమే జగన్మోహినీ ॥ ౯౬ ॥ చ ॥ అని మరియున్ శివుండు,ప్రియమారఁగ నిట్లను ముద్దుమీరున। కనకసుగాత్రితోడఁ,గలకంఠిరొ నీ నుదురన్న భంగినై। దనరుట బాలచంద్రుని,ముదంబున గన్గొని ప్రేమమించ నే। ననవరతంబు మెచ్చాదవు,నట్లుగ నిన్ శిరసావహించితిన్ ॥ ౯౭ ॥ క ॥ కులుకులుగల నీనడతో। గలహించునొ యనుచుగాదె,గంధగజేంద్రున్। బలుగర్వ మడఁచి వైచితి। చెలువా దయనేయరాదె,చిత్తంబలరన్॥ ౯౮ ॥

క ॥ అలనా నీచూపుల బెళు । కులు గలవని ప్రమదమెసఁగఁ,గోరిక మి గులన్ । గలవాఁడనగుచు వేడన్ । బలుమరుఁ జేపట్టియున్న,భావము గనవే॥ ౯౯ ॥ క ॥ నీవాఁడ నీదు దాసుఁడ । భావజ విరహాగ్ని పాల,బడకుండఁగనన్ । గావుము తమి నిలుపఁగ లేఁ । గావున నీకౌఁగిలిచ్చి,గావుమనన్నన్ ॥ ౧౦౦ ॥ క ॥ తలయెత్తుము మాటాడుము । చెలియిక్కడ చాటుమరుగు,చేరిక పొదలో । పలఁగూడి మాడి వేడుక । సలుపగ నెళవిందురావె,జాగేమిటికే ॥ ౧౦౧ ॥ శా ॥ మానంబున్ దొలఁగించి ముద్దుగులుకన్,మాటాడవే కోమలీ । నేనీలాగున నాసపడ్డ నను మన్నించంగ రావేమె యుం। పునను గౌఁగిటఁ జేర్చుకోగదవెయం, భోజాస్య యెచ్చోటనే । గానన్ జూచియు నిన్నువంటికఠినా,కారిన్ జగన్మండలిన్ ॥ ౧౦౨ ॥

—✻ శివునికి మోహిని కనంబడి మాట్లాడి మఱల మొఱంగుట. ✻—

మ ॥ అనియీలాగున మోహమగ్నునిపుణో,ద్యద్దీన భాషాప్రవర్ధనుఁడై భంగపడంగ శంకరునితో, రాజాస్య వల్కెన్ మనో । జుని సాధించిన నీకు మోహమెటులై,సాకెన్ మదిన్ లోకమం । దునన న్నీవొక భామగాఁదలఁచి యెం,తోవంత చింతించినన్॥ ౧౦౩ ॥ క ॥ వద్దికయాదునె నీదగు । గద్దరియా హృదయశుద్ధి,గట్టిగనేసున్ । బద్దున శోధింపకనని । ముద్దియ యంతటనె మాయ,మగబోవునచోన్ ॥ ౧౦౪ ॥ క ॥ కళకళ మందుచు దిక్కులు । కలయగ నలుగడలు జూచి, కానక మదిలో । పలఁ జింత సేయునంతన్ । గోల నొక్కటిగానఁబడియె,గొబ్బున నపుడున్ ॥ ౧౦౫ ॥

—✻శివుండు జలక్రీడలాడు మోహిని నొక్కచో మఱలజూచుట.✻—

వ ॥ ఇట్లమ్మోహినీ సందర్శనోత్కంఠుండగు నీలకంఠు [illegible] వళ దేహకాంతిచ్ఛట లుభయపార్శ్వంబుల వైచు చామరం [illegible] న్మకుట చంద్రమండలంబు మండిత పుండరీకచ్ఛాయా సముదం [illegible]

ష్పఁ గాండ వేదండ ప్రకాండంబులు గజాంతర్లక్ష్మిగాఁ దరంగ మాలికలు తురంగావళీక్రమంబుగా తటీనికట ఫేనవితానంబులు శోభమానదుకూలంబులుగా నీరమానుష కుమారులు సేనా పరివృతంబుగా కల్హారాంతర పరాగ పటలంబు వాసనావాసిత చందన చర్చగా కాంచనకంజ పుంజ మధ్యరంజిత కింజల్క దీప్తి నీరాజన దీపికా శిఖా విభాసమానంబుగా మకరంద రసాస్వాదన ప్రమోద భృంగ సంఘ ఝంకారంబు వందిమాగధ బృందగాయక సందోహ పఠిత గద్య పద్య మంగళ సంగీత భృంగీకృతంబుగా సముచిత నిజజీవనాసక్త దిగంతరాగత ద్విజ నినాదంబు లాశీర్వాదంబుగా నొక్క సరోవర సార్వభౌమంబు తత్ప్రాభాగంబునఁ గనుపట్టి తత్తటంబునందొక్క చిత్రపటంబుండుట దోఁచిన నిక్కటంబైన దిటంబు వ్యాత్పటంబునఁ బాటమరిల చెంగటికిం బోవు నిటలాంబకుదృష్టిపథంబున నక్కుటిలాలక జలక్రీడా సంరంభయై ॥

లయ ॥ సోలుచు సరోజములు దాలుచు పరాగముల రాలుచు రథాంగివలె వ్రాలుచును గేళిఁ । దేలుచు మృణాలములఁ జీలుచు మరాళములఁ దోలుచుదరిఁ లతల వ్రేలుచును బాళిఁ । వ్రేలుచు ఖగార్భటులఁ దాళుచు మిళిందములఁ దోలుచు మరందములఁ గ్రోలుచును హేళిఁ । గ్రాలుచుఁ గొలంకుఁ బొరిమాలుచు జలేభమనఁ జాలుచు సుధారుచుల నేలుచుఁ జెలంగెఁ ॥ వ ॥ ఇట్లు జలక్రీడలాడుచు సుమరీచియుంబోలెఁ దేజరిల్లు నమ్మాయలాఁడి నవ్వీటచూడామణి హాసిఁఘంపుచు॥ ౧౧౦ ॥ గీ ॥ జలములోనున్న దింతివ,స్త్రంబులేక । చిక్కి తెక్కలిక త్తెనా,చేతనిష్ఫ। డెక్కడికిఁబోవ నీనింకని,కలికిని । బట్టుకొనియెదఁ గాకని, పటుజవమున ॥ ౧౧౧ ॥

—(*) జలకంబాడుతటి నీవు రావలదని మోహిని శివుని వారించి కన్నుఁ గొంగుట. (*)—

క ॥ కొలను వడిఁజొచ్చి విరహ । జ్వలనం బినుమడిగ వేగ, వ

చ్చెదు శివునా । కులుకుల గుబ్బెతకనుచుఁ । బలికెఁ భ రాకు రాకు, భర్గాయిటకుఁ ॥ ౧౧౨ ॥ గీ ॥ కోకలేకున్న తఱివచ్చి, కాకుసేయు । నీకు ధర్మమె నిలుఁనిలు, రాకటన్న । దానివినినిచ్చ దీనిచి, త్రంబునాదు । పైనహత్తిన యదిమనో, భావమునను ॥ ౧౧౩ ॥ గీ ॥ కాన తమకింపనే లని, కలుగువంత । చింతయంతయుఁ బాయంగ, శివుఁడు వేడ్క । సరసి వెలువడి యరసియూ, సరసిఁ బెరసి । కలుగు పాదదండఁగనుచాటు, గాఁగ నుండ ॥ ౧౧౪ ॥ గీ ॥ కోకగట్టంగ నిప్పుడే, కొలనువెడలి । వచ్చు వచ్చిన మచ్చిక, మెచ్చునన్ను । రతులగలయును మాయుత్త, రంబులిచ్చి । నన్ను తలయెత్తి చూచెన, వ్వన్నెలాఁడి ॥ ౧౧౫ ॥ క ॥ మటుమాయలాఁడి యపుడం । తటిలో నెటుబోయెనో, సుధాకర ధరుఁడు । తఱటపాటము వ్రాత్తటమున । దిటముగ నెలకొల్పియుండి, తిన్నఁగ మఱియుఁ ॥ ౧౧౬ ॥ గీ ॥ తిరుగ కొలనివంకఁ, దెలియంగఁ గనుగొని । కలికి లేకయున్నఁ, గలకఁగదిరి । దిగులు చొరఁగ మదికి, దీనతవాటిల్లఁ । బలువరింపఁజొచ్చె, బహువిధముల ॥ ౧౧౭ ॥ ఉ ॥ అయ్యయొ మాయలాఁడి వగ, లారసియుఁ దెలియంగలేకనే । చయ్యన మోసపోతి నెటు, జారెనో కానన కానలందునే । నెయ్యెడఁ గందు ముందువలె, నెంతటిభాగ్యవిహీనుఁడఁ సుమీ । తొయ్యలి యింకఁ జిక్కునె మ, తుల్ సెడువారికి నేర్పుదక్కునె ॥ ౧౧౮ ॥ సీ ॥ ఆకన్నులవిలాస, మాచన్నుల బెడంగు లాతళుక్కుచెక్కుల, చందచంద । మాటక్కులానిక్కు, లయ్యారజపుమాట లాపాట లాయాట, లాయొయార । మాయొడలాతొడ, లామిటారంబును కన్నులగట్టిన, ట్లున్నదిప్పు । డెక్కడ నేగాన, నీ విరహాంబుధి నేతెప్ప కడతేర, నీదగలను ॥ ౧౧౯ ॥ నీవియోగాగ్ని నేమిట, నింక నాతుఁ । నింక నెక్కడ గనుగొందు, నింతి ననుచు । కడఁగి దిగజారుచున్నయ, కన్నునీరు । గోటఁ కడమీటుచును వచ్చి, కుధరధన్వి ॥ ౧౨౦ ॥ క ॥ కాసారతీర సైకత । భాసురసు స్థలమునందు, బహులంబగుచుఁ

భాసిల్లుచున్న పుష్పాడి। రాసులకడ వ్రాలి నేల, రాగంబడరన్ ॥౧౨౧॥

— ❋ విరహాగ్నిచే శివుండు పవనాదుల దూషించుట. ❋ —

క ॥ మరులున బొరలుచుఁ దెరలుచుఁ। బరిపరివిధములను దైన్య, భాషణలీలా । పరుఁడై విరహానలమున । విరవిర పుష్పాడుల కడను, వెతఁబడునపుడున్ ॥ ౧౨౨ ॥ క ॥ తావుల కమలాకరముల। తావుల తావలముగల్గి, తావలసుగుచున్ । బ్రోవుల చెలువల వలువల। ప్రోవులలిన్ జెలఁగి మలయు, పున్ గాడ్పమరున్ ॥ ౧౨౩ ॥ గీ ॥ చిఱుతమారుతమునఁ జెదరిపు, ప్పొడిపైని। బడఁగ మిడుఁగుఱుట్లు, బగ్గుమనఁగ । మెట్టకెందొవజిగి, చుట్టిన దావాగ్ని । కరణిమిగులభయము, గడలు కొనఁగ ॥ ౧౨౪ ॥ క ॥ కలహంస నినాదములున్ । బలుతుమ్మెద రొదలువివిధ, భంగులవేడిన్ । దలకొనినవాఁడి శూలము । లలరన్ జెవులందు నాటి, నన్నై మఱియున్ ॥ ౧౨౫ ॥ గీ ॥ తల్లడిల్లుచుండి తామరమొగ్గలు। తరుణి గుబ్బలనుచుఁ, దత్తరించి । చూచి కాకయున్న చోనుస్సురనుచును । జాలనుమ్మలించి, జలదరించు ॥ ౧౨౬ ॥ క ॥ కలువలగనుకొని కన్నియ । కలికి విలోచనములంచుఁ, గడుహర్షించున్ । బలుమారు నవి గాకున్నను । వలవలఁ గన్నీరునించు, భ్రమఁబలవించున్ ॥ ౧౨౭ ॥ క ॥ ఈలాగు వగలఁ గుందుచుఁ । జాలింబడి మలయపవనుఁ, జందురు మదనున్ । గైలాసపతి దలంచియు । హేలాగతి నిట్టులనుచు, నెంతయుఁ బలికెన్ ॥ ౧౨౮ ॥ గీ ॥ నిన్ను మేఁతగొనిన, పన్నగమ్ములవల । యాముగఁ జేసి పెట్టి, నట్టిమేలు । మదిని దలఁపకీవు మందా, నిలుఁడనన్ను । సుడిసి వేడిఁగాఁగ, సోకఁదగునె ॥ ౧౨౯ ॥ క ॥ మలయ నగంబున ఫణధర । కులములతోఁ గవిసిమనిన, కుత్సితమతినీ । వెలమి నుపకార మెఱుఁగుదె। మిలమిల నిను పాముగఱచి, మ్రింగదె పవనా ॥ ౧౩౦ ॥ గీ ॥ అనుచుఁ జంద్రునిజూచి యిట్లనియె హరుఁడు । తెలుపు నలుపున నావలెఁ, దేజరిల్లి । సోముఁడనిమించ దిశలసం, స్తుతివహించ । భూరికరముగ మ

చ్ఛిరో,భూషణముగ॥ ౧౩౧ ॥ మ ॥ వలనొప్పన్ ధరనోషధీ పతిగసిన్,
వాక్రువ్వంగాఁ జంద్రకే। వలముస్నే శిరసా వహింప కుటిల, త్వప్రక్రి
యన్ నీవుమన్ । దలయేర్మాన్పవ కానినీ యుప్పృతహా, స్తంజెల్ల బోకా
రము। క్రీలి గావింతురె మన్మథ జ్వరము దు,ష్క్రీడన్ గురుద్రోహి
వై ॥ ౧౩౨ ॥ మ ॥ జనకుండప్పుల భంగపాటుఁబడఁ బ,ట్టుంబోక్రీటన్
లేకమి । త్రుని వృద్ధ్యాశనుడాగి కన్పడకత,ద్రూపావసానంబునం। దు
న వేవేగను డెల్విఁచూప్పడఁగనున్,దో తెంచి మిన్నందు నిన్। గనితమ్ము
ల్ తలవంపనుందువు మృగాం,కా యుగ్ర చూడామణీ॥ ౧౩౩ ॥ క ॥
ఇల దోషాకరుఁడనఁగా । కలగన్ సారంగధరుఁడు,ఘనుఁడననాప్టే ।
రెలమినిడి శేఖరంబుగ । నిలిపితినవి తలఁచకెంచ,నీకౌనె శశీ ॥ ౧౩౪ ॥
క ॥ అనిమఱియు మదను మదిలో। ననఘుఁడు గుఱిజేసి పలికె,నో రామా
రా । మును నన్ను నీవెఱుంగుదు। విను మధికులతోడి పగవి,పకుల క
గునే॥ ౧౩౫ ॥ సీ ॥ కూటువగుంపుల,పోటునమ్ముకమునీ వెదుటరూపయి
నిల్వ,వెపుడు మదన । ద్విజుఁడనుమాత్రమే,విధుఁడు సంధ్యలయందు ని
యమంబు గనఁడువ,ర్ణింపుమదన। పల్లవాస్పదవృత్తిఁ,బరఁగు వసంతుం
డు సతముగానుండడె,చ్చరిక మదన । మూలకునోడుగు పా,ములనో
రఁబడిసుద్రికుల్ మలయానిలుండు చం,చలుఁడుమదన ॥ ౧౩౬ ॥ వీరలు
నుమఱి చండాల,వృత్తినిగురుఁ । బొడిచి తినువారు కలుఁద్రావఁ, బో
వుసల్ల । మూఁకలునుగూడ పలుమారు, మోహరించి । వచ్చెదవు చే
టుపాటగు,వలదుమదన॥ ౧౩౭ ॥ గీ ॥ శివ్వుఁడు కాముకుఁ డనుమాట,
చెల్లకుండ । సగము దేహంబొసంగితి,నగజకేను । నదిగణింపక నీ
వున,న్నలచుటవియు। చలమొదా మారహాస్యాంగ,సవన మదన॥ ౧౩౮ ॥
చ ॥ వినుమిదె మోహినిన్ గదిసి, వేడుకతోఁ గుచదుర్గ యుగ్మము ।
య్యంగొని కైవసంబయిన,యంతనె చిక్కిన మధ్యదేశమున్ । గనిక
టిసీమకున్ మిగిలి, కామితమౌ రతిరాజ్య మేలుచో । ఘనముగు మో

హావున్ బలిమి,కల్మిని నేనును నిగ్రహించెదన్॥ ౧౩౯ ॥ గీ ॥ అనుచు లేచుచుఁ బొరలుచు,హాయటంచు। నట్టె బయలాలకించుచు,నదుగో కాంత । యనుచు భ్రమఁగొని కౌఁగిట,నదిమికొనుచు । నువిద లేదన్న నడలుచు,నున్నయప్పుడు ॥ ౧౪౦ ॥

—* మోహిని శుకరూపంబునవచ్చి శివునితో మాట్లాడుట. *—

క ॥ ఆమాయలాఁడి చిలుకై । యామన్మథు రిపునికడకు, నతిశీఘ్రమునన్ । దామెరసివచ్చి పలికెడి । నీమాటికి వగలబొగల,నేటికిరుద్రా ॥ ౧౪౧ ॥ ఉ ॥ బాలికఁ జేరివేగ మరుఁ,బాళి విరాళినిగూడి మాడియే । లీలనునైన నీవు తర,ళీకృతలోచన నాత్మ కింపుగా । నేలెదు నట్లుగాఁగ నగు, నేమిటికీవగఁ దల్లడిల్లగాఁ । జాలిఁ బడంగనిట్లు దివి,జప్రచయంబు వినంగ నవ్వదే॥ ౧౪౨ ॥ గీ ॥ అనిన నమ్మాయ చిలుకతో, నభవుఁడెలమిఁ । బలికె సన్నలయించి పెన్,భ్రమలమించి । పోయినటువంటి బంగరు,బొమ్మ కొమ్మఁ । గూర్చవే ముద్దు పలుకులు,గులుకుచిలుక ॥ ౧౪౩ ॥ క ॥ నాపాలి భాగ్యదేవత । నై పొలుపుగ వచ్చినావు, హంసగమనతో । నై పలర గూర్పనీవే । ప్రాపుసుమీ తనకుఁదీపు,పలుకుల చిలుకా ॥ ౧౪౪ ॥ క ॥ చిలుకలకొలికిని గూడక । చిలుకా యెడదైన మరుఁడు,చిలుకల ములుకుల్ । చిలుకంగఁ జిలువ తాళికి । జిలుకన్ ప్రాణములువెడల,జూమన్నేనన్ ॥ ౧౪౫ ॥ క ॥ అని ప్రియము గులుకఁ దనుబ । లికెనముద్దుల పలుకుచిలుక, క్రియగులుకునగ్ర । కుకునఁ దళుకు కలికిగల చ । కున యొనపుగఁ జిలుకసూప,గిరిగొను తమితోన్ ॥ ౧౪౬ ॥

—(*) పూఁబోదలో సురతోద్యుక్తరూపిణియై మోహిని శివునికిం గానవచ్చుట. (*)—

గీ ॥ ఆకురంగధారి యలిగి,కఁటంగటఁ । బువ్వుపొదల నవ్వ, నివ్వటిల్ల । రవ్వలాడియైన జవ్వని,రతికిను । న్ముఖము గల్గినట్లు,ముద్దు మె

అని ॥ ౧౪౭ ॥ సీ ॥ పైటదొలంగిబట్టి,బయలైన బటువుగు బ్బలమీదఁజూ క్కాల,వలెనుహార । వల్లరుల్ చెలువొంద,వలనొప్ప గవురంపుఁ దావి పీడెపుఁ గావి,మోవిదీవి। నెరయ నీవి సడల్చి,గరిమ నొయ్యన శయ్య పైని ముద్దుమిటారి,బాగుమీఱి । యుండఁగాc గనుగొని,ఖండేందు శేఖ రుం డల్లంత రాఁజూచి,యతివ లేచి ॥ ౧౪౮ ॥ కులుకు పాలిండ్లపై పైట,కొంగుగప్పి । సిగ్గు జగ్గున బొలిచియు,చ్చెలువ నిలిచి । యున్న యవ్వాయ మతకరి,యున్నమిన్న । గూర్చి యిట్లను మన్నగా,కుధరధన్వి॥ ౧౪౯ ॥ గీ॥ మెచ్చవచ్చును వంచన,మేలుమేలు । చాలుఁ గూర్చుండు లేవఁగా,నేలయిపుడు। వినయపరురాల వౌదువు,వెలఁదినీవు । చూడఁగ వివేకమెల్లనీ,సొమ్మెసుమ్ము ॥ ౧౫౦ ॥ చ ॥ అనుటయు మందహాసమున,నయ్యమృతాధర ముద్దుమీరుసాం । త్వనముగఁ బల్కె దేవరవు,వచ్చిన లేవక యుండవచ్చునే । యనినను దేవరంచును బ్రియంబున నీమది గల్గియున్న నన్ । బెనువెత నిట్లు బెట్టుదువె,పెద్దయు పద్దున ముద్దుకోమలీ ॥ ౧౫౧ ॥ క ॥ నావినియా వనితమహా । దేవునకిట్లనియె దేవ,దేవుఁడవగునిన్ । నేవెతలఁ బెట్టలేదును । మీ వేఁదుఱు లగుచునన్ను,మీర ననగునే ॥ ౧౫౨ ॥ క ॥ అనినన్ శివుఁడను వనితా । వనమునన్ విటులడాగ,వచ్చునె నన్నున్ । గనుటకయి తిరిగి నొరిగితి। ననఁగా నక్కలికిపలికె,నాతనితోడన్ ॥ ౧౫౩ ॥ క ॥ ఎప్పటిచోటనె నాదగు । చొప్పన నేనుండ నన్ను,నరిగితివని । ని ప్పాటం బలుకుటయది నీ । తప్పగుటన్ మదినెఱుంగ,దలఁపవు రుద్రా ॥ ౧౫౪ ॥ సీ ॥ అనిన నిట్లనురుద్రుఁ,డతివ తో విరహాగ్ని తనికియుండఁగ నెట్లు,దాళియుంటి । వననింతి యిట్లను,వినుము కాఁగలకార్య మునకుఁ దాళకయెంత,మూఢుఁడైన । కడువేగఁ బడఁబోనె,కనవలదా బుద్ధి కుశలత ననిన న,కుధరధన్వి । ధరణిలో నీవంటి,తాలిమికత్తెనె కడ గానను నన్ను,పడఁతియనియె॥ ౧౫౫ ॥ తిని జెలువలలో జత,జేసినన్ను । కూడఁదలఁచిన నీకుఁజీ,కుటదునె రు

ద్ర । యనిన జిక్కితి వింకనైన,నలరువిలుతు । వెతలఁబెట్టక నను నేల, వే
యొయ్యారి॥౧౫౬॥ మ ॥ అనినన్ దావిరి శయ్యలేదనిన న,బ్జాతాక్షితో
నాతఁడి । ట్లనునో ముద్దులగుమ్మ లేచి యిటులా,య్యారంబుతో వచ్చి
గ్ర । కిన నాదౌవడిమీఁదటన్ దమి సెలం,గన్ గూరుచుండంగ దా। యు
వఁగకూరితి వాఁడవీవనుచు రా,కబ్బోటి యిట్లున్నచోన్ ॥ ౧౫౭ ॥
సీ ॥ ఆలించి నాపలు,కకుఁనజేస్చవే కడఁగినీ గుబ్బచ,న్గవమదీయ । వ
క్షమొయ్యననాన, పత్తుముంచవెనిన్ను వలచిన వాఁడనే,తలిరుబోఁడి। ఆ
లస్య మేలనే,త్రైలోక్యసుందరి చేరరావే మరు,చేతిరంతు । నోర్వఁజా
లనెయని,యుగ్మలిడాయంగఁ జేరి కౌఁగిటఁజేర్పఁ, జేతులప్ప ॥ ౧౫౮ ॥
ళించ నబ్బోటి వడదట్టి,లీలనల్ల । నల్లనను బోవఁ బోవంగ, మెల్లమెల్ల ।
శివుఁడుగదిసియు నమ్మనో,భవునిబాణ । తతుల వెతఁబడె మిగుల ద,
త్తరముగాఁగ॥౧౫౯॥

—(※) { శివుండు మోహినింబట్టి కౌఁగిలించి స్ఖలితరేత స్కుండు కాగా నమ్మోహిని విష్ణురూపంబుదాల్చుట. } (※)—

చ ॥ అనువగు మోహ ముప్పతిల,నందముగా నొలఁగట్టిగాఁగఁ
గ । ట్టినపులివన్నె పట్టుజిగి,కెకుల దుప్పటిజార నాత్మలో । నెన
సిన గుట్టుమట్టుగల, దెల్లబయల్పడ వీడఁగా జడల్ । వనితనుఁ బట్టఁగాన
దియు,వాల్చలు కీల్జడ గొట్టెఁ గొట్టినన్ ॥ ౧౬౦ ॥ ఉ ॥ కొట్టునకోర్చి
చిట్టఁడయి,గొబ్బునఁ బయ్యెదఁ గులుకు గుబ్బలున్ । బట్టినఁ బట్టనీకచ
ల,పట్టి కరంబును దిట్టనెట్టినన్ । బట్టి బయల్గగుట్టుకను,పట్టఁగఁ గట్టిగఁ
గౌఁగిలించి పెన్ । గొట్టును రట్టునౌ తమిని,గోర్కె ఫలింపఁ జెలఁగు
చుండఁగన్ ॥౧౬౧॥ చ ॥ కడుపడి సంగనన్ బిగువు,కౌఁగిట బిగ్గఁగఁ
జేర్చుకొన్నయి। ప్పుడె తనువెల్ల ఝుమ్మురన,ఘోరనజారిన శుక్ల మేఘు
లై । మడుగులు కాల్వలై ధరణి,మండలిసోకిన చోటులెల్లఁ బు । త్త
డియును వెండియైతగ్గి,నతండును గాంచెను బారవశ్యమున్ ॥ ౧౬౨ ॥

గీ ॥ పారవశ్యమంది పదపడి, కన్నులు। విచ్చి చూచినపుడు, విచ్చలముగ। నెలువు గులుకుచున్న శృంగార, వనమెల్ల । నప్పుడున్న సభగ, నొప్పమి గిలి ॥ ౧౬౩ ॥

—(*){ శివుఁడు విష్ణుంగాంచి బ్రహ్మజ్ఞానమొంది తన తెలియమికి సిగ్గువడుట. }(*)—

సీ ॥ కటకాంగుళీయక, కనకహారంబులు తళుకుల కన్నులు, బెళుకుకొప్పు । బింబాధరము చంద్ర, బింబ ముఖంబును మందయానము సింహ, మధ్యమహిమ । బటువుగుబ్బల గుల్కు, మటుమాయలాడు తనంబైన యట్టిరూ, పంబుమాని । శ్రీకాంతతోహరి, చెంతనె ప్పటియట్లుచి రునవ్వు మొగమునఁ, జెంగలింప ॥ ౧౬౪ ॥ లలితలీలలఁ దత్సభా, స్థలివహించి । యున్నఁ గన్నులఁ గనిశివుఁ, డున్నతముగఁ । దనహృదయము మనుపర్వత, మునఘనముగఁ। బ్రకటమైన బ్రహ్మజ్ఞాన, భానుఁడొదవ ॥ ౧౬౫ ॥ చ ॥ తెలివిఁదనర్చి హ్రీయగుమ, దిఁ గని యియ్యది విష్ణుమాయనేఁ । దలపఁగనేరనైతిఁ దొలు, తన్ వలదంచునె గౌరిపల్కినీ । నళినదళాక్షుఁడున్ వలద, నంగను మానక నాడుసేయఁగాఁ । గలుగుటగాదె యీసభన, గన్ మఱితప్పలమందుటీవగన్ ॥ ౧౬౬ ॥ గీ ॥ అనుచుపీడిన జడలు మేలనువుగాఁగ । వ్యాఘ్రగజచర్మములు తగు, వైపుమేన । నుంచికొని పొందుగాసవ, రించుకొనుచు । శివుఁడు నిందాస్తుతులు తన, చిత్తమందు ॥ ౧౬౭ ॥ గీ ॥ సరిగనెంచుచు శాంతని, ష్ఠాగరిష్ఠ । చింత యలవడఁగానుండె, నంతనలువ। తామరసనేత్రు మాయచై, దములఁబొగడె। తామసించక తచ్చరి, తములతోడ ॥ ౧౬౮ ॥

—(*) లక్ష్మీప్రభృతులు విష్ణుమాయ న్నుతించుట. (*)—

క ॥ మీమాయఁ దెలియవశమే । స్వామీయని రమనుతించె. శంకరుమరుబల్ । బాముల బ్రమ యించితిరని । శ్రీమంతున్ విష్ణుదేవు, శివ కీర్తించెన్ ॥ ౧౬౯ ॥ ఉ ॥ వేలుపు పెద్దరాణియును, విష్ణుని మాయ

ల లీలలెల్లనా । నాలలితాను రాగ నట, నక్రియతాళ లయాదు లేర్ప డన్ । జాలఁగ మంగళ ప్రదమె, సంగఁగఁ బాటలు పాడెవేగమే । వే లుపు భేరులున్ మొరసె, విస్ఫుట బంధుర సుందరంబుగన్ ॥ ౧౭౦ ॥

—(*) నారదుండు సంతోషంబున గంతులు వైచుట. (*)—

గీ ॥ కూర్మి సంతోష పడిరెల్ల, సురలు మునులు । బహువిధం బుల శ్రీహరి, మహిమఁ గాంచి । యట్టి యెడలేచి సంతోష, మట్టిప డఁగ । కన్నులాగివిచ్చి సభయెల్లఁ, దన్నుఁజూడ ॥ ౧౭౧॥ గీ ॥ బంటు పంతంబు మాని సం,భ్రమున లేచి । శివునిఁ జిక్కించి సన్నుఁగా, చితిర టంచు । నారదుఁడుకుంచె విసరుచుఁ, బాటిబాటి । గంతులాగివై చె బిట్టుగా, అంతు లెసఁగ ॥ ౧౭౨ ॥

—(*) { శంకరుండు విష్ణుతో నీమాయ నెఱుగని నన్ను మన్నింపుమని వేడుట. } (*)—

ఉ ॥ అప్పుడు శంకరుండు కమ, లాసనముఖ్య సుపర్వ వంద్యు నిన్ । దప్పక విష్ణుఁ జేరి ప్రమ, దం బెసఁగన్ వినుతించె లోక మం । దెప్పుడు నిన్నెఱుంగుదు న, హీన మహాబహు శక్తి యోన్నతుల్ । నీ ప్పుడ నెంత వారలను, జులకనఁ జేయుదు వాత్మ శక్తిచేన్ ॥ ౧౭౩ ॥ క ॥ ఏనెఱిఁగి యెఱిఁగి నిన్నున్ । మానని వాగ్వాదవృత్తి, మారొడ్డించి టిఁగదా । పూనినదుఁ జిన్న బుచ్చితి। మానిని రూపానఁ దాల్చి,మధు దమన హరీ ॥ ౧౭౪ ॥ క ॥ నిన్నెన్న నెఱుఁగ నన్నున్ । మన్నింపుము గౌరవముగ, మాధవ యంచున్ । విన్నప మొనర్ప విని సం । పన్నుఁడు హరి నెనరుదోఁపఁ,బలికెఁ బ్రియమునన్ ॥ ౧౭౫ ॥

—*విష్ణుండు శివునితో నీకునాకు భేదంబులేదని సంతస పలుచుట.*—

క ॥ నేననఁగా నీవనఁగా । మానుగ మన కిద్దఱకుఁ గ్ర,మంబు గ భేదం । బేనాటి కేని గలదే । మానుం డుప చారమేల, మన లోమనకున్॥ ॥ ౧౭౬ ॥ దేవతల లోపల మహా । దేవుఁడ వీవెన్నన

కల, దిగ్ధరణి ముఖ । స్థావర జంగమ ములు మరి । నీవే యెల్లెందుఁ దెలియ, నీవే నేనుఁ ॥ ౧౭౭ ॥

—(*) శివుండు విష్ణునివీడ్కొని నిజనివాసంబున కరుగుట. (*)—

చ ॥ అనితగఁబలికి ప్రేమమున, నంపఁగఁ బెంపు దలిర్పఁ గామ దిక్ । ఘనుఁడగుశంకరుండు త్రిజ,గత్పరి పూర్ణుఁడు వచ్చినట్టి వా । ర నుపుగ వెంటనంటి విన,యంబునఁగొల్చి భజింపఁగాఁ జనెన్ । దననిజ వాసనీమకు ము, దంబున నెప్పటి యట్ల వేడ్కతోన్ ॥ ౧౭౮ ॥ క ॥ అ ని వైశంపాయన ముని । జన మేజయునకును విమల, చారిత్రునకున్ । విన విన వేడుక పరిగొన । వినిపించినపుణ్యకథ వి, వేకస్ఫూర్తిన్॥౧౭౯॥

—(*) ఫలశ్రుతి. (*)—

గీ ॥ రేయుఁ బగలు విష్ణు, మాయ విలాసమీ । కథపఠించి వ్రా యఁ, గన్న విన్న । జనులకెల్లఁ బుత్త్రి,సంపద లాయు రా । రోగ్య భాగ్యములు ని, రూఢమగును ॥ ౧౮౦ ॥ శా ॥ నానారత్న విచిత్ర భూ షణకళా, నైపుణ్య మూర్ధన్యగా । రీనారీ రమణాంఘ్రి పద్మ విలస, ద్భృంగాంతరంగాజను । శ్రీనిత్యోత్సవ మందిరాంతర బహు, శ్రేయస్కరాబంధుసం । తానా వెల్గొంటి బంగరేచ నృపతీ,ధర్మజ్ఞ విద్వన్నిధీ॥

గద్య॥ ఇది శ్రీమద్దత్తాత్రేయ గురు చరణారవింద మకరందబిందు
సందోహా నంద మాన సేందిందిర భద్రకాళీ వరప్రసాదిత
కవితా చమత్కార కుమారయాచ నృపదత్త తిక్కయ
జ్వ నామాంతర భాసుర రోసనూరి లింగ నామా
త్య పౌత్ర గంగన మంత్రి పుత్త్ర కాశ్యప గోత్ర
పవిత్ర వజ్రకంకట విశంకటమతి వేంకటపతి
కవిప్రణీతంబైన విష్ణుమాయా విలాసం
బను శృంగార ప్రబంధంబు నందు
సర్వంబును తృతీయాశ్వాసము
సంపూర్ణము.